# శ్రీమద్భగవద్గీతా

## (700 శ్లోకములు తాత్పర్య సహితము)



1. అర్జున విషాదయోగః 3

2. సాంఖ్యయోగః 22

3. కర్మయోగః 56

4. జ్ఞాన యోగః 76

5. కర్మసన్న్యాస యోగః 94

6. ఆత్మసంయమయోగః 108

7. జ్ఞానవిజ్ఞానయోగః 130

8. అక్షర పరబ్రహ్మయోగః 144

9. రాజవిద్యారాజగుహ్యయోగః 159

10. విభూతియోగః 177

11. విశ్వరూపసందర్శనయోగః 197

12. భక్తియోగః 229

13. క్షేత్రక్షేత్రజ్ఞ విభాగయోగః 240

14. గుణత్రయ విభాగయోగః 257

15. పురుషోత్తమప్రాప్తియోగః 270

16. దైవాసురసంపద్విభాగయోగః 282

17. శ్రద్ధాత్రయవిభాగయోగః 293

18. మోక్షసన్న్యాసయోగః 306

# శ్రీమద్భగవద్గీతా

## అథ ప్రథమోఽధ్యాయః

## అర్జున విషాదయోగః

*ధృతరాష్ట్ర ఉవాచ-*

**ధర్మ క్షేత్రే కురుక్షేత్రే సమవేతా యుయుత్సవః।**
**మామకాః పాండవాశ్చైవ కి మకుర్వత సంజయ।।1**

**ధృతరాష్ట్రుడు పలికాడు:**

ఓ సంజయా! ధర్మ క్షేత్రమైన కురుక్షేత్రంలో యుద్ధానికి సన్నద్ధులైన, నావాళ్ళైన కౌరవులు, పాండవులు, ఏమి చేశారు?- అని.

*సంజయ ఉవాచ-*

**దృష్ట్వాతు పాండవానీకం వ్యూఢం దుర్యోధన స్తదా।**
**ఆచార్య ముపసంగమ్య రాజా వచన మబ్రవీత్।। 2**

**సంజయుడు చెబుతున్నాడు:**

అప్పుడు రాజైన దుర్యోధనుడు వ్యూహాకారముగా రచించబడిన పాండవ సైన్యాన్ని చూసి, గురువైన ద్రోణాచార్యుని వద్దకు వెళ్ళి ఇలా అన్నాడు.

**దుర్యోధన ఉవాచ-**

**పశ్యైతాం పాండుపుత్రాణా మాచార్య మహతీం చమూమ్।**
**వ్యూఢాం ద్రుపదపుత్రేణ తవ శిష్యేణ ధీమతా।। 3**

**దుర్యోధనుడు అన్నాడు:**

గురుదేవా! గొప్పగా వున్న పాండవ సేనను చూడండి. మీ శిష్యుడు, బుద్ధిమంతుడు, ద్రుపదుని కుమారుడు అయిన ధృష్టద్యుమ్నుడే ఆ సేనను వ్యూహాకారముగా తీర్చిదిద్దాడు.

**అత్రశూరా మహేష్వాసా భీమార్జునసమా యుధి।**
**యుయుధానో విరాటశ్చ ద్రుపదశ్చ మహారథః।। 4**

పాండవ సైన్యంలో భీమార్జునులతో సమానులైన అనేకమంది మహావీరులు, సాత్యకి, విరాటుడు, మహారథుడైన ద్రుపదుడు ఉన్నారు.

**ధృష్ట కేతుశ్చేకితానః కాశిరాజశ్చ వీర్యవాన్।**
**పురుజిత్ కుంతిభోజశ్చ శైబ్యశ్చ నరపుంగవః।। 5**

ధృష్టకేతువు, చేకితానుడు, పరాక్రమవంతుడైన కాశీరాజు, పురుజిత్, కుంతిభోజుడు, పురుషశ్రేష్ఠుడైన శైబ్యుడు-

**యుధామన్యుశ్చ విక్రాంత ఉత్తమౌజాశ్చ వీర్యవాన్।**
**సౌభద్రో ద్రౌపదేయాశ్చ సర్వ ఏవ మహారథాః।। 6**

యుధామన్యుడు, ఉత్తమౌజుడు, అభిమన్యుడు, ద్రౌపది కుమారులైన ఉపపాండవులు ( వీరంతా పాండవసైన్యంలోని మహారథులు)

**అస్మాకం తు విశిష్టాయే తాన్ని బోధ ద్విజోత్తమ।**
**నాయకా మమ సైన్యస్య సంజ్ఞార్థం తాన్ బ్రవీమి తే।।7**

విప్రోత్తమా! ద్రోణాచార్యా! ఇక మన సేనలో వున్న ముఖ్యులను, నాయకులను, మహావీరులను గుర్తు కొరకు మీకు తెలియచేస్తున్నాను.

**భవాన్ భీష్మశ్చ కర్ణశ్చ కృపశ్చ సమితింజయః।**
**అశ్వత్థామా వికర్ణశ్చ సౌమదత్తిస్తథైవ చ।। 8**

మీరు, భీష్మాచార్యులు, కర్ణుడు, కృపాచార్యులు, అశ్వత్థామ, వికర్ణుడు, భూరిశ్రవుడు-

**అన్యే చ బహవః శూరా మదర్థే త్యక్తజీవితాః।**
**నానాశస్త్ర ప్రహరణాః సర్వే యుద్ధవిశారదాః।। 9**

పైన తెలిపినవారే కాక శస్త్రాస్త్రసంపన్నులు, యుద్ధవిద్యా నిపుణులు, నా కొరకు ప్రాణాలు అర్పించటానికి సిద్ధంగా వున్న అనేక మంది వీరులున్నారు.

**అపర్యాప్తం తదస్మాకం బలం భీష్మాభిరక్షితమ్।**
**పర్యాప్తం త్విదమేతేషాం బలం భీమాభిరక్షితమ్।।10**

భీష్ముడి రక్షణలో వున్న మన సైన్యం అపరిమితమైనది. భీముడి సంరక్షణలో వున్న పాండవసైన్యం పరిమితమైనది.

**అయనేషు చ సర్వేషు యథాభాగమవస్థితాః।**
**భీష్మమేవాభిరక్షంతు భవంతః సర్వ ఏవ హి।। 11**

మీరందరూ మీ మీ స్థానములలో వుండి భీష్ముని అన్నివిధాలా జాగ్రత్తగా కాపాడవలెను.

**తస్య సంజయనన్ హర్షం కురువృద్ధః పితామహః।**
**సింహనాదం వినద్యోచ్చైః శంఖం దధ్మౌ ప్రతాపవాన్।।12**

దుర్యోధనుని మాటలు విని కురువృద్ధుడు, పరాక్రమవంతుడు అయిన భీష్మపితామహుడు అతడికి ఉత్సాహము కలిగించటానికై పెద్దగా సింహనాదం చేసి శంఖాన్ని పూరించాడు.

**తతః శంఖాశ్చ భేర్యశ్చ పణవానక గోముఖాః।**
**సహసైవాభ్యహన్యంత స శబ్దస్తుములోఽభవత్॥ 13**

తరువాత కౌరవసైన్యంలోని మిగిలినవారు కూడ శంఖాలను, భేరులను, పణవానక, గోముఖాదులను ప్రయోగించారు. ఆ శబ్దాలతో దిక్కులన్నీ నిండిపోయాయి.

**తతః శ్వేతైర్హయైర్యుక్తే మహతి స్యందనే స్థితౌ।**
**మాధవః పాండవశ్చైవ దివ్యౌ శంఖౌ ప్రదధ్మతుః॥ 14**

అప్పుడు తెల్లని గుర్రాలు కట్టిన రథం మీద వున్న కృష్ణార్జునులు తమ దివ్యశంఖాలను గట్టిగా పూరించారు.

**పాంచజన్యం హృషీకేశో దేవదత్తం ధనంజయః।**
**పౌండ్రం దధ్మౌ మహాశంఖం భీమకర్మా వృకోదరః॥15**

కృష్ణుడు తన పాంజచన్యమనే శంఖాన్ని, అర్జునుడు దేవదత్తమనే శంఖాన్ని, భీముడు భయంకరమైన పౌండ్రమనే శంఖాన్ని పూరించారు.

అనంతవిజయం రాజా కుంతీపుత్రో యుధిష్ఠిరః।
నకులః సహదేవశ్చ సుఘోషమణిపుష్పకౌ।। 16

కుంతీపుత్రుడు పాండవపక్ష రాజు అయిన ధర్మరాజు అనంతవిజయమనే శంఖాన్ని, నకులుడు సుఘోషాన్ని, సహదేవుడు మణిపుష్పకాన్ని పూరించారు.

కాశ్యశ్చ పరమేష్వాసః శిఖండీ చ మహారథః।
ధృష్టద్యుమ్నో విరాటశ్చ సాత్యకిశ్చాపరాజితః।। 17

గొప్ప ధనుస్సు కల కాశీరాజు, మహారథుడైన శిఖండి, మహావీరులైన దృష్టద్యుమ్నుడు, విరాటుడు, సాత్యకి వారి వారి శంఖాలను పూరించారు.

ద్రుపదో ద్రౌపదేయాశ్చ
సర్వశః పృథివీపతే।
సౌభద్రశ్చ మహాబాహు
శ్శంఖాన్ దధ్ముః పృథక్ పృథక్।। 18

ద్రుపదుడు, ద్రౌపది పుత్రులైన ఉపపాండవులు, యితర రాజులు, సుభద్ర కుమారుడైన అభిమన్యుడు, వేరువేరుగా తమ తమ శంఖాలను సైన్యం అంతటా పూరించారు.

**స ఘోషో ధార్తరాష్ట్రాణాం హృదయాని వ్యదారయత్।**
**నభశ్చ పృథివీం చైవ తుములో వ్యనునాదయన్।।19**

ఆ మహాధ్వని భూమ్యాకాశాలను ప్రతిధ్వనింప చేస్తూ, దుర్యోధనుడు మొదలైన కౌరవవీరుల గుండెలను బద్దలు చేసింది.

**అథ వ్యవస్థితాన్ దృష్ట్వా ధార్తరాష్ట్రాన్ కపిధ్వజః।**
**ప్రవృత్తే శస్త్రసంపాతే ధనురుద్యమ్య పాండవః।। 20**
**హృషీకేశం తదా వాక్యమిదమాహ మహీపతే**

ఓ ధృతరాష్ట్ర మహారాజా! తరువాత రెండు సేనలు బాణప్రయోగానికి సిద్ధంగా వున్న సమయంలో

కపిధ్వజుడైన అర్జునుడు విల్లెక్కుపెట్టి కౌరవ సేనను చూస్తూ కృష్ణునితో యిలా అన్నాడు.

**అర్జున ఉవాచ:**

**సేనయో రుభయోర్మధ్యే రథం స్థాపయమేఽచ్యుత!।।21**
**యావదేతాన్నిరీక్షేఽహం యోద్ధుకామానవస్థితాన్।**
**కైర్మయా సహయోద్ధవ్యమ్ అస్మిన్ రణసముద్యమే।।22**

**అర్జునుడు అన్నాడు:**

ఓ కృష్ణా! మనతో యుద్ధం చేయాలనే కోరికతో నిలిచి వున్నవారిని నేను ఎక్కడ నుండి చక్కగా చూడగలనో అక్కడ రెండు సేనల మధ్యలో నా రథాన్ని నిలుపు.

**యోత్స్యమానానవేక్షేఽహం య ఏతేఽత్ర సమాగతాః।**
**ధార్తరాష్ట్రస్య దుర్బుద్ధేః యుద్ధే ప్రియచికీర్షవః।।23**

దుర్బుద్ధి అయిన ఆ దుర్యోధనుడిని యుద్ధంలో గెలిపించటానికి ఇక్కడ చేరిన వీరులను నేను చూస్తాను.

**సంజయ ఉవాచ:**

**ఏవముక్తో హృషీకేశో గుడాకేశేన భారత!।**
**సేనయో రుభయోర్మధ్యే స్థాపయిత్వా రథోత్తమమ్।।24**

**సంజయుడు చెబుతున్నాడు:**

అర్జునుడు అలా అడగగానే శ్రీకృష్ణుడు రథాన్ని రెండు సేనల మధ్యకు పోనిచ్చాడు.

**భీష్మ ద్రోణ ప్రముఖత స్సర్వేషాం చ మహీక్షితామ్।**
**ఉవాచ పార్థ! పశ్యైతాన్ సమవేతాన్ కురూనితి।।25**

భీష్ముడు, ద్రోణుడు మొదలైన మహావీరులకు ఎదురుగా రథాన్ని నిలిపి భగవానుడు కౌరవులను చూడమని చెప్పాడు.

తత్రాపశ్యత్ స్థితాన్ పార్థః
పితౄనథ పితామహాన్।
ఆచార్యాన్మాతులాన్భ్రాతౄన్
పుత్రాన్ పౌత్రాన్ సఖీంస్తథా।। 26
శ్వసురాన్ సుహృదశ్చైవ
సేనయో రుభయో రపి।

అప్పుడు అర్జునుడు రెండు సేనలలో వున్న తన తండ్రులను, తాతలను, గురువులను, మేనమామలను, కొడుకులను, మనుమలను, స్నేహితులను, మామలను, ఇతర బంధువులను అందరినీ చూశాడు.

తాన్ సమీక్ష్యస కౌంతేయః
సర్వాన్ బంధూనవస్థితాన్।। 27
కృపయా పరయాఽవిష్టో విషీదన్నిదమబ్రవీత్।

అర్జునుడు బంధువులు అందరిని చూసి దుఃఖముతో ఇలా అన్నాడు.

**అర్జున ఉవాచ-**

**దృష్ట్వేమం స్వజనం కృష్ణ!**
**యుయుత్సుం సముపస్థితమ్।। 28**

**సీదంతి మమ గాత్రాణి ముఖం చ పరిశుష్యతి।**
**వేపథుశ్చ శరీరే మే రోమహర్షశ్చ జాయతే।। 29**

కృష్ణా! యుద్ధంకోరి వచ్చిన మా బంధువులను చూసి, నా అవయవాలు నీరసిస్తున్నాయి. నోరు ఎండిపోతోంది. నా శరీరం కంపిస్తోంది. భయంతో వెంట్రుకలు నిక్కపొడుచుకొంటున్నాయి.

**గాండీవం స్రంసతే హస్తాత్ త్వక్చైవ పరిదహ్యతే।**
**న చ శక్నోమ్యవస్థాతుం భ్రమతీవ చ మే మనః।।30**

గాండీవం నా చేతినుండి జారుతోంది. చర్మం కాలిపోతోంది. నిలబడటానికి కూడా చేతకావటం లేదు. నా మనస్సు భ్రమిస్తోంది.

**నిమిత్తాని చ పశ్యామి విపరీతాని కేశవ।**
**న చ శ్రేయోఽనుపశ్యామి హత్వా స్వజనమాహవే।।31**

కృష్ణా! అనేక అపశకునాలు కనపడుతున్నాయి. యుద్ధంలో నా బంధువులను చంపటం వల్ల నాకు కలిగే మంచి ఏదీ కనిపించటంలేదు.

**న కాంక్షే విజయం కృష్ణ న చ రాజ్యం సుఖాని చ।**
**కిం నో రాజ్యేన గోవింద కిం భోగైర్జీవితేన వా।। 32**

ఓ కృష్ణా! నాకు విజయము వద్దు, రాజ్యము వద్దు. సుఖాలను నేను కోరుకోవటం లేదు. ఓ గోవిందా! రాజ్యంతో నాకు పని ఏమిటి? భోగాలతో గానీ, జీవించటంవల్ల గానీ, ప్రయోజనమేమిటి? బ్రతకటం వల్ల ఏమి ప్రయోజనము?

**యేషామర్థే కాంక్షితం నో రాజ్యం భోగాః సుఖాని చ।**
**త ఇమేఽవస్థితా యుద్ధే ప్రాణాంస్త్యక్త్వా ధనాని చ।।33**

ఎవరి సుఖం కొరకు మనము రాజ్యం కోరుతున్నామో వారే ప్రాణాలకు తెగించి, మన ఎదుట యుద్ధరంగంలో నిలబడ్డారు.

**ఆచార్యాః పితరః పుత్రా స్తథైవ చ పితామహాః।**
**మాతులాః శ్వశురాః పౌత్రా స్స్యాలాః సంబంధిన స్తథా।।34**

గురువులు, తండ్రులు, తాతలు, కుమారులు, మామలు, మేనమామలు, మనుమలు, బంధువులు, అందరు ఎదురుగా నిలబడి వున్నారు.

**ఏతాన్న హంతుమిచ్ఛామి ఘ్నతోఽపి మధుసూదన।**
**ఆపి త్రైలోక్యరాజ్యస్య హేతోః కిం ను మహీకృతే।।35**

ఓ మధుసూదనా! వీళ్ళు నన్ను చంపటానికి వచ్చినవారే అయినా, వీరిని సంహరించటం వల్ల నాకు త్రిలోక రాజ్యాధిపత్యమే వస్తుందని చెప్పినా, నేను వీరిని సంహరించటానికి ఇష్టపడను. ఇక ఈ భూలోక రాజ్యం సంగతి ప్రత్యేకంగా చెప్పేదేముంది?

**నిహత్య ధార్తరాష్ట్రాన్నః కా ప్రీతిస్స్యా జ్జనార్దన।**
**పాపమేవాశ్రయేదస్మాన్ హత్వైతా నాతతాయినః।।36**

ఓ జనార్దనా! దుర్యోధనాదులను చంపటం వలన మనకు ఏమి సంతోషం లభిస్తుంది? దుర్మార్గులే అయినా వారిని చంపటం వలన మనకు పాపమే కలుగుతుంది.

**తస్మాన్నార్హా వయం హన్తుం ధార్తరాష్ట్రాన్ స్వబాంధవాన్।**
**స్వజనం హి కథం హత్వా సుఖినః స్యామ మాధవ।।37**

కాబట్టి మన బంధువులైన దుర్యోధనాదులను చంపుట తగదు. మన బంధువులను మనమే చంపి ఎలా సుఖం పొందగలము?

**యద్యప్యేతే న పశ్యంతి లోభోపహత చేతసః।**
**కులక్షయకృతం దోషం మిత్రద్రోహే చ పాతకమ్।।38**

లోభముచే ఆవరించబడిన మనస్సులు కలవారగుట వలన వారికి వంశనాశనము వలన వచ్చే పాపం

కాని, మిత్రద్రోహం వలన కలిగే దోషము కాని కన్పించటం లేదు.

**కథం న జ్ఞేయమస్మాభిః పాపాదస్మాన్నివర్తితుమ్।**
**కులక్షయకృతం దోషం ప్రపశ్యద్భిర్జనార్దన!। 39**

కానీ ఈ దోషాలు బాగా తెలిసిన మనం ఈ పాపం నుండి దూరంగా వుండటం కానీ, నివారించటం కానీ ఎందుకు చేయకూడదో తెలియడం లేదు.

**కులక్షయే ప్రణశ్యంతి కులధర్మాః సనాతనాః।**
**ధర్మే నష్టే కులం కృత్స్నమధర్మోఽభిభవత్యుత।।40**

కులము నశించటం వలన సనాతనమైన కులధర్మాలు నశిస్తాయి. ధర్మము నశిస్తే కులమంతా అధర్మమయం అవుతుంది.

**అధర్మాభిభవాత్ కృష్ణ! ప్రదుష్యంతి కులస్త్రియః।**
**స్త్రీషు దుష్టాసు వార్ష్ణేయ! జాయతే వర్ణసంకరః।।41**

అధర్మం అభివృద్ధి చెందితే కులస్త్రీలు చెడిపోతారు. దానివల్ల వర్ణసంకరం ఏర్పడుతుంది.

సంకరో నరకాయైవ కులఘ్నానాం కులస్య చ।
పతన్తి పితరో హ్యేషాం లుప్తపిండోదక క్రియాః।।42

వర్ణసంకరం చేసిన వారికి, సంకరమైన కులానికి నరకం లభిస్తుంది. ఆ కుల పితృదేవతలు పిండోదకాలు లేక అధోగతిని పొందుతారు.

దోషై రేతైః కులఘ్నానాం వర్ణసంకర కారకైః।
ఉత్సాద్యంతే జాతిధర్మాః కులధర్మాశ్చ శాశ్వతాః।।43

కుల నాశకుల వర్ణసాంకర్య దోషము వల్ల అనాదిగా వస్తున్న కులధర్మములతో పాటు, జాతిధర్మాలు కూడ పూర్తిగా నశిస్తాయి.

ఉత్సన్న కులధర్మాణాం మనుష్యాణాం జనార్దన!।
నరకే నియతం వాసో భవతీత్యనుశుశ్రుమ।। 44

ఓ కృష్ణా! కులాచారాలను అతిక్రమించి ధర్మము తప్పిన మనుష్యులకు శాశ్వత నరకలోక వాసమే గతి అని పెద్దలు చెపుతున్నారు.

**అహో బత మహత్పాపం కర్తుం వ్యవసితా వయమ్।**
**యద్రాజ్య సుఖలోభేన హంతుం స్వజన ముద్యతాః।।45**

అయ్యో! రాజ్యకాంక్షతో మనం బంధువులను చంపడానికే సిద్ధపడ్డాం. ఎంతటి పాపానికి పూనుకున్నాం!

**యది మామప్రతీకార మశస్త్రం శస్త్రపాణయః।**
**ధార్తరాష్ట్రా రణే హన్యు స్తన్మే క్షేమతరం భవేత్।।46**

నిరాయుధుడిని అయిన నన్ను, ఆయుధాలు చేతపట్టిన ధృతరాష్ట్రుడి పరివారం సంహరించినా కూడా, అది నాకు క్షేమమే అవుతుంది.

సంజయ ఉవాచ:

ఏవముక్త్వాఽర్జున స్సంఖ్యే రథోపస్థ ఉపావిశత్।
విసృజ్య సశరం చాపం శోకసంవిగ్నమానసః।। 47

సంజయుడు చెబుతున్నాడు:

ధృతరాష్ట్ర మహారాజా! అర్జునుడు ఇలా పలికి, శోకచిత్తుడై, విల్లమ్ములను ప్రక్కన పడేసి, రథంపై చతికిలబడ్డాడు.

ఇతి శ్రీ మద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీకృష్ణార్జునసంవాదే
అర్జున విషాదయోగో నామ ప్రథమోఽధ్యాయః

✡ ✡ ✡

# శ్రీమద్భగవద్గీతా
# అథ ద్వితీయోఽధ్యాయః
# సాంఖ్యయోగః

*సంజయ ఉవాచ:*

తం తథా కృపయాఽఽవిష్ట మశ్రుపూర్ణా కులేక్షణమ్।
విషీదంతమిదం వాక్య మువాచ మధుసూదనః।। **1**

*సంజయుడు చెబుతున్నాడు:*

ఆ విధంగా జాలి నిండిన హృదయంతో, కళ్ళలో నీళ్ళు తిరుగుతుండగా దుఃఖిస్తూ వున్న అర్జునునితో శ్రీకృష్ణుడిలా అన్నాడు.

*శ్రీ భగవానువాచ:*

కుతస్త్వా కశ్మల మిదం విషమే సముపస్థితమ్।
అనార్యజుష్టమస్వర్గ్యం అకీర్తికరమర్జున!।। **2**

**శ్రీకృష్ణ భగవానుడు పలికాడు:**

ఓ అర్జునా! యోగ్యులైనవారికి తగనిది, స్వర్గద్వారం నుండి తప్పించేది, అకీర్తికి కారణమైనది, అపాయకారి అయిన ఈ చెడుబుద్ధి ఈ విషమస్థితిలో నీకు ఎక్కడి నుంచి వచ్చింది?

**క్లైబ్యం మా స్మ గమః పార్థ! నైతత్త్వయ్యుపపద్యతే।**
**క్షుద్రం హృదయదౌర్బల్యం త్యక్త్వోత్తిష్ఠ పరంతప।।3**

ఓ పార్థా! అధీరుడివి కావద్దు (పౌరుషహీనుడివి కావద్దు). ఇది నీకు తగదు. ఓ పరంతపా! శత్రువులను సంహరించేవాడా! చెడ్డది, చెడు చేసేది అయిన ఈ పిరికితనాన్ని వదిలిపెట్టి పైకి లే.

**అర్జున ఉవాచ:**

**కథం భీష్మమహం సంఖ్యే ద్రోణం చ మధుసూదన!।**
**ఇషుభిః ప్రతియోత్స్యామి పూజార్హావరి సూదన!। 4**

మధుసూదనా! పూజనీయులు, గురువులు అయిన భీష్మ ద్రోణాదుల మీద బాణాలు ఎలా ప్రయోగించ గలను? ఏవిధంగా వారితో యుద్ధం చేయగలను?

**గురూ నహత్వా హి మహానుభావాన్,**
**శ్రేయో భోక్తుం భైక్ష్య మపీహ లోకే!**
**హత్వాఽర్థకామాంస్తు గురూనిహైవ,**
**భుంజీయ భోగాన్ రుధిరప్రదిగ్ధాన్।। 5**

మహానుభావులు, గురువులు అయిన భీష్మాదులను సంహరించి ఆ రక్తపు కూటిని, భోగభాగ్యాలను అనుభవించటంకన్నా భిక్షాటనచేసి జీవించుటమే మంచిది.

**న చైతద్విద్మః కతరన్నో గరీయో,**
**యద్వా జయేమ యది వా నో జయేయుః।**
**యానేవ హత్వా న జిజీవిషామః**
**తేఽవస్థితాః ప్రముఖే ధార్తరాష్ట్రాః।। 6**

కృష్ణా! యుద్ధంలో ఎవరినెవరు జయిస్తారో తెలియదు కాని, ఎవరిని చంపకూడదని అనుకుంటున్నామో వారే ప్రాణాలకు తెగించి మన ఎదుట నిలబడ్డారు.

**కార్పణ్యదోషోపహతస్వభావః**
**పృచ్ఛామి త్వాం ధర్మసమ్మూఢ చేతాః।**
**యచ్ఛ్రేయస్స్యాన్నిశ్చితం బ్రూహి తన్మే**
**శిష్యస్తేఽహం శాధి మాం త్వాం ప్రపన్నమ్॥ 7**

***అర్జునుడు పలికాడు:***

నా బుద్ధి అవసరంలేని దయ అనే దోషంతో నిండిపోయింది. నా మనస్సు కర్తవ్య విషయంలో ఏమి చేయాలో తెలియకుండా అయిపోయింది. నేను నిన్ను ప్రార్థిస్తున్నాను. ఏది నాకు మేలు చేస్తుందో దాన్ని నిశ్చయించి చెప్పు. నేను నీ శిష్యుణ్ణి. నిన్నే శరణు పొందాను. నాకు తెలిసేటట్టు చెప్పు.

న హి ప్రపశ్యామి మమాపనుద్యాత్,

యచ్ఛోకముచ్ఛోషణమింద్రియాణామ్।

అవాప్య భూమావసపత్నమృద్ధం,

రాజ్యం సురాణామపి చాధిపత్యమ్।। 8

కృష్ణా! నాకు ఈ భూలోక రాజ్యమంతా లభించినా, స్వర్గాధిపత్యమే వచ్చినా, నా ఇంద్రియాలను శోషింపచేస్తున్న ఈ దుఃఖం నివారణ అయ్యే మార్గం నాకు కనిపించట్లేదు.

*సంజయ ఉవాచ:*

ఏవముక్త్వా హృషీకేశం గుడాకేశః పరంతప।

న యోత్స్య ఇతి గోవిందముక్త్వా తూష్ణీం బభూవ హ।।9

*సంజయుడు చెబుతున్నాడు:*

అర్జునుడు కృష్ణునికి పై విధంగా చెప్పి, "నేనిక యుద్ధం చేయను" అని చతికిలబడ్డాడు.

**తమువాచ హృషీకేశః ప్రహసన్నివ భారత!।**
**సేనయోరుభయోర్మధ్యే విషీదంతమిదం వచః।।10**

రాజా! ఈ విధంగా వ్యాకులచిత్తుడై రెండు సేనల మధ్య విలపిస్తున్న అర్జునుడిని చూసి కృష్ణుడు నవ్వుతూ ఇలా అన్నాడు.

(ఇక్కడి నుండి కృష్ణుడి ఉపదేశం ప్రారంభమవుతోంది)

***శ్రీ భగవానువాచ:***
**అశోచ్యానన్వశోచస్త్వం ప్రజ్ఞావాదాంశ్చ భాషసే।**
**గతాసూనగతాసూంశ్చ నానుశోచంతి పండితాః।।11**

***శ్రీకృష్ణ భగవానుడు పలికాడు:***

అర్జునా! దుఃఖించటానికి అర్హులుకానివారి విషయంలో నువ్వు దుఃఖిస్తున్నావు. తెలిసినవాడి లాగా మాట్లాడుతున్నావు. పండితులు మరణించినవారిని గురించిగానీ, బ్రతికి వున్నవారిని గురించిగానీ, దుఃఖించరు.

**న త్వేవాహం జాతు నాసం న త్వం నేమే జనాధిపాః।**
**న చైవ న భవిష్యామ స్సర్వే వయమతః పరమ్॥12**

నేను, నీవు, ఈ రాజులు గతంలో లేనివారము కాదు. భవిష్యత్తులో ఉండకుండా పోము. (ఎల్లప్పుడు ఉన్నాము)

**దేహినోఽస్మిన్ యథా దేహే కౌమారం యౌవనం జరా।**
**తథా దేహాంతర ప్రాప్తిః ధీరస్తత్ర న ముహ్యతి॥ 13**

ఈ దేహంలో వున్న జీవాత్మ, బాల్యం నుండి యౌవనానికి, యౌవనం నుండి, వార్ధక్యానికి, ప్రయాణం చేసినట్టుగానే ఇంకొక దేహాన్ని పొందుతాడు. వివేకి ఈ విషయంలో దుఃఖించడు, భ్రమించడు.

**మాత్రాస్పర్శాస్తు కౌంతేయ శీతోష్ణ సుఖదుఃఖదాః।**
**ఆగమాపాయినోఽనిత్యాః తాంస్తితిక్షస్వ భారత॥ 14**

ఇంద్రియాలతో సంబంధము కల శబ్దాది విషయములు, శీతోష్ణాది సుఖదుఃఖాలను కలుగచేస్తున్నాయి. వచ్చిపోతూవుండేవి, అనిత్యాలు అయిన వాటిని సహించవలెను.

**యం హి న వ్యథయంత్యే తే పురుషం పురుషర్షభ।**
**సమదుఃఖసుఖం ధీరం సోఽమృతత్వాయ కల్పతే।। 15**

అర్జునా! ఎవడు వివేకము కలిగి ఈ సుఖదుఃఖాది ద్వంద్వాలను సమానంగా చూస్తున్నాడో అతడే మోక్షానికి అర్హుడు.

**నాసతో విద్యతే భావో నాభావో విద్యతే సతః।**
**ఉభయోరపి దృష్టోఽంతః త్వనయోస్తత్త్వదర్శిభిః।।16**

అసత్పదార్థాలైన దేహాదులకు వుండటం అనేది లేదు. సత్పదార్థమైన ఆత్మకు లేకపోవటం అనేది లేదు. సత్యం తెలిసిన తత్త్వజ్ఞానులు, ఆత్మ-అనాత్మల నిశ్చయాన్ని ఇలా తెలుసుకొని వుంటారు.

**అవినాశితు తద్విద్ధి యేన సర్వమిదం తతమ్।**
**వినాశ మవ్యయస్యాస్య న కశ్చిత్ కర్తుమర్హతి॥ 17**

ఈ జగత్తంతా ఏదైతే వ్యాపించివుందో అట్టి ఆత్మకు నాశము లేదని, శాశ్వతమైన ఆత్మను నశింపచేసేది ఏదీ లేదనీ తెలుసుకో.

**అంతవంత ఇమే దేహా నిత్యస్యోక్తాః శరీరిణః**
**అనాశినోఽప్రమేయస్య తస్మాద్యుధ్యస్వ భారత॥18**

అర్జునా! దేహాలు నశిస్తాయే కానీ, దేహాలను ధరించిన జీవుడు (ఆత్మ) నిత్యమైనది, సత్యమైనది, ప్రత్యక్షాది ప్రమాణాలతో తెలియుదగినది అని గ్రహించి, దుఃఖాన్ని వదిలి యుద్ధం చెయ్యి.

**య ఏనం వేత్తి హంతారం యశ్చైనం మన్యతే హతమ్।**
**ఉభౌ తౌ న విజానీతో నాయం హంతి న హన్యతే॥19**

ఈ ఆత్మ చంపుతుందని లేదా చంపబడుతుందని భావించే వారిద్దరూ అజ్ఞానులు. ఎందుకంటే ఆత్మ చంపదు, చంపబడదు.

**న జాయతే మ్రియతే వా కదా చిత్**
**నాయం భూత్వా భవితా వా న భూయః।**
**అజో నిత్యశ్శాశ్వతోఽయం పురాణో**
**న హన్యతే హన్యమానే శరీరే।। 20**

ఆత్మకు పుట్టుక లేదు, చావు లేదు. ఇప్పుడు ఉండి, ముందు ఉండదు అనేది కూడా ఆత్మకు లేదు. అందువల్ల ఆత్మ పుట్టుక లేనిది, నిత్యమైనది. ఏ విధమైన మార్పు లేనిది. పురాతనమై కూడా నవీనమైనది. శరీరం మరణించినప్పటికీ ఆత్మకు మరణం లేదు.

**వేదావినాశినం నిత్యం య ఏనమజ మవ్యయమ్।**
**కథం స పురుషః పార్థ! కం ఘాతయతి హంతి కమ్।।21**

ఓ అర్జునా! ఎవడు ఈ ఆత్మను నాశము లేనిదని, నిత్యమని, పుట్టుక లేనిదని, క్షయము కానిదని తెలుసుకుంటున్నాడో అటువంటివాడు ఎవడి చేత చంపబడును? ఎవడిని చంపును? (అంటే చంపటం, చావటం అనేది దేహసంబంధమైనవి మాత్రమే.)

**వాసాంసి జీర్ణాని యథా విహాయ**
**నవాని గృహ్ణాతి నరోఽపరాణి।**
**తథా శరీరాణి విహాయ జీర్ణా-**
**న్యన్యాని సంయాతి నవాని దేహీ॥ 22**

ఏ విధంగా మనిషి చిరిగిపోయిన పాతవస్త్రాలను వదిలి, కొత్త వస్త్రాలను ధరిస్తున్నాడో, అదే విధంగా ఈ జీవాత్మ, నశించిపోయిన శరీరాలను వదిలిపెట్టి కొత్త శరీరాలను తీసుకొంటున్నాడు.

**నైనం ఛిందంతి శస్త్రాణి నైనం దహతి పావకః।**
**న చైనం క్లేదయంత్యాపో న శోషయతి మారుతః॥23**

ఆత్మను శస్త్రాలు ముక్కలు చేయలేవు, అగ్ని దహించ లేదు. నీళ్లు తడపలేవు, గాలి ఎండగొట్టనూ లేదు.

**అచ్ఛేద్యోఽయమదాహ్యోఽయ మక్లేద్యోఽశోష్య ఏవ చ।**
**నిత్యః సర్వగతః స్థాణు రచలోఽయం సనాతనః।।24**

ఈ ఆత్మ ఛేదించటానికి, దహించటానికి, తడపటానికి, ఎండగొట్టడానికి వీలుకానిది. శాశ్వతము, స్థిరము, సర్వవ్యాపకము అయినది. అనాదియైనది, నాశములేనిది.

**అవ్యక్తోఽయమచింత్యోఽయం అవికార్యోఽయముచ్యతే।**
**తస్మాదేవం విదిత్వైనం నానుశోచితుమర్హసి।। 25**

ఆత్మ వ్యక్తం కానిది. ఆలోచించటానికి సాధ్యం కానిది. మార్చటానికి వీలుకానిది. అందువల్ల ఆత్మను ఇలాంటిదని తెలుసుకొని, నీవు దుఃఖించటం మానుకో.

**అథ చైనం నిత్యజాతం నిత్యం వా మన్యసే మృతమ్।**
**తథాఽపి త్వం మహాబాహో! నైవం శోచితుమర్హసి॥26**

ఒకవేళ ఈ ఆత్మకు చావుపుట్టుకలు వున్నాయని నువ్వు భావించినా దానిని గురించి నువ్వు దుఃఖించవలసిన పని లేదు.

**జాతస్య హి ధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృతస్య చ।**
**తస్మాదపరిహార్యేఽర్థే న త్వం శోచితుమర్హసి॥ 27**

పుట్టినవానికి మరణం తప్పదు. మరణించినవానికి పుట్టుక తప్పదు. అందువల్ల అనివార్యమైన ఈ విషయంలో నువ్వు బాధపడరాదు.

**అవ్యక్తాదీని భూతాని వ్యక్తమధ్యాని భారత!**
**అవ్యక్తనిధనాన్యేవ తత్ర కా పరిదేవనా॥ 28**

మొదట అవ్యక్తంగా వున్న జీవులు, మధ్యలో వ్యక్తమైనట్టుగా కనిపించి మరణించిన తరువాత,

అవ్య క్తంలోనే కలిసిపోతున్నారు. ఈ విషయంలో దుఃఖపడవలసింది ఏముంది?

**ఆశ్చర్యవత్పశ్యతి కశ్చిదేనం**
**ఆశ్చర్యవద్వదతి తథైవ చాన్యః।**
**ఆశ్చర్య వచ్చైనమన్య శ్శృణోతి**
**శ్రుత్వాఽప్యేనం వేద న చైవ కశ్చిత్।। 29**

ఒకడు ఈ ఆత్మను అద్భుతాన్ని చూసినట్టుగా ఆశ్చర్యంగా చూస్తున్నాడు. ఇంకొకడు ఆశ్చర్యంగా చెబుతున్నాడు. మరొకడు ఈ ఆత్మను గురించి అద్భుతాన్ని విన్నట్టుగా ఆశ్చర్యంతో వింటున్నాడు. ఇలా ఎన్ని సార్లు ఎంతగా విన్నప్పటికీ, ఎవరూ కూడా ఈ ఆత్మను సరిగ్గా తెలుసుకోలేక పోతున్నారు.

**దేహీ నిత్యమవధ్యోఽయం దేహే సర్వస్య భారత!।**
**తస్మాత్ సర్వాణి భూతాని న త్వం శోచితుమర్హసి।।30**

ఓ అర్జునా! దేహాలు నశించినా, సమస్త జీవులలోనూ వున్న ఆత్మకు మరణమనేది లేదు. అందువలన ఈ జీవుల గురించి శోకించడం తగదు.

**స్వధర్మమపి చావేక్ష్య**
**న వికంపితు మర్హసి।**
**ధర్మ్యాద్ధి యుద్ధాచ్ఛ్రేయోఽన్యత్**
**క్షత్రియస్య న విద్యతే।। 31**

అంతేకాక నీ స్వధర్మాన్ని అనుసరించి చూసినా, నువ్వు యుద్ధాన్ని వదలకూడదు. ఎందుకంటే క్షత్రియులకు ధర్మయుద్ధము కన్నా మేలుచేసేది ఏదీలేదు.

**యదృచ్ఛయా చోపపన్నం స్వర్గద్వార మపావృతమ్।**
**సుఖినః క్షత్రియాః పార్థ! లభంతే యుద్ధమీదృశమ్।।32**

క్షత్రియులకు యుద్ధము స్వధర్మము. ఆ యుద్ధము కోరకుండానే లభించింది. ఇలాంటి

యుద్ధంలో మరణించిన క్షత్రియుల కోసం స్వర్గ ద్వారములు తెరుచుకొని ఉంటాయి.

**అథ చేత్త్వమిమం ధర్మ్యం సంగ్రామం న కరిష్యసి।**
**తతస్స్వధర్మం కీర్తించ హిత్వా పాప మవాప్స్యసి।।33**

ధర్మబద్ధమైన ఈ యుద్ధాన్ని నువ్విప్పుడు చేయకపోతే స్వధర్మానుష్ఠానపరుడని నువ్వు సంపాదించిన కీర్తి పోతుంది. ముందు కీర్తి రాదు. స్వధర్మాన్ని వదిలిన పాపాన్ని కూడా నువ్వు పొందుతావు.

**అకీర్తిం చాపి భూతాని కథయిష్యంతి తేఽవ్యయామ్।**
**సంభావితస్య చాకీర్తిః మరణాదతిరిచ్యతే।। 34**

ప్రజలు చిరకాలం నీ అపకీర్తిని చెప్పుకుంటారు. కీర్తిమంతులకు అపకీర్తి మరణముకన్నా ఎక్కువ బాధాకరమైనది.

**భయాద్రణాదుపరతం మంస్యంతే త్వాం మహారథాః।**
**యేషాం చ త్వం బహుమతో**
**భూత్వా యాస్యసి లాఘవమ్।। 35**

నీ శత్రువులైన దుర్యోధనాదులే కాక నిన్ను ప్రేమించే భీష్మాదులు కూడా కర్ణుడికి భయపడి నువ్వు యుద్ధం మానుకున్నావు అనుకొని చులకన చేస్తారు.

**అవాచ్యవాదాంశ్చ బహూన్ వదిష్యంతి తవాహితాః।**
**నిందంతస్తవ సామర్థ్యం తతో దుఃఖతరం ను కిమ్।।35**

శత్రువులు నీ సామర్థ్యాన్ని అనేక విధాలుగా దూషిస్తూ నిందిస్తారు. వీరునికి అంతకుమించిన దుఃఖం ఏముంటుంది?

**హతో వా ప్రాప్స్యసి స్వర్గం జిత్వా వా భోక్ష్యసే మహీమ్।**
**తస్మాదుత్తిష్ఠ కౌంతేయ! యుద్ధాయ కృతనిశ్చయః।।37**

యుద్ధములో మరణిస్తే స్వర్గలోక సుఖము, జయిస్తే భూలోక సుఖము కలుగుతాయి. అందువల్ల కృతనిశ్చయుడవై యుద్ధానికి సిద్ధపడు.

**సుఖదుఃఖే సమే కృత్వా లాభాలాభౌ జయాజయౌ।**
**తతో యుద్ధాయ యుజ్యస్వ నైవం పాపమవాప్స్యసి।।38**

సుఖము-దుఃఖము, లాభము-నష్టము, గెలుపు-ఓటమి అనే ఈ ద్వంద్వాలను (జంటలను), సమంగా చూస్తూ, యుద్ధం చేసినట్లైతే నీకు ఏ విధమైన పాపము అంటదు.

**ఏషా తేఽభిహితా సాంఖ్యే బుద్ధిర్యోగే త్విమాం శృణు।**
**బుద్ధ్యా యుక్తో యయా పార్థ! కర్మబంధం ప్రహాస్యసి।।39**

అర్జునా! ఇంతవరకూ నీకు ఆత్మతత్త్వ జ్ఞానాన్ని చెప్పాను. ఇక కర్మయోగం గురించి చెపుతాను. ఈ జ్ఞానాన్ని తెలుసుకున్నవాడు సంసారబంధాన్ని వదలగలడు.

**నేహాభిక్రమనాశోఽస్తి ప్రత్యవాయో న విద్యతే।**
**స్వల్పమప్యస్య ధర్మస్య త్రాయతే మహతో భయాత్॥40**

అర్జునా! మోక్షానికి కర్మ యోగమనే మార్గం వుంది. కర్మ ఫలాన్ని భగవంతుడికి అర్పించి, కర్మ చేయటమే కర్మ యోగం. దీని కోసం చేసే ప్రయత్నానికి నష్టమనేది లేనేలేదు. ఏవిధమైన హాని కూడా లేదు. ఈ యోగాన్ని కొద్దిగా అభ్యాసం చేసినా కూడా పెద్ద భయం నుండి, అంటే జనన మరణమనే భయం నుండి బయటపడవచ్చు. (అందువల్ల కర్మ యోగాన్ని అభ్యసించు.)

**వ్యవసాయాత్మికా బుద్ధిః ఏకేహ కురునందన!।**
**బహుశాఖా హ్యనంతాశ్చ బుద్ధయోఽవ్యవసాయినామ్॥41**

ఈ కర్మ యోగ ఆచరణలో నిశ్చయాత్మకమైన బుద్ధి ఒకే విధంగా వుంటుంది. నిశ్చయములేని ఫలాపేక్ష కలవారి బుద్ధులు, మార్గాలు అనేకరకాలుగా వుంటాయి.

యామిమాం పుష్పితాం వాచం ప్రవదంత్య విపశ్చితః।
వేదవాదరతాః పార్థ! నాన్యదస్తీతి వాదినః।। 42

కామాత్మానః స్వర్గపరా జన్మకర్మఫలప్రదామ్।
క్రియావిశేషబహులాం భోగైశ్వర్యగతిం ప్రతి।। 43

భోగైశ్వర్యప్రసక్తానాం తయాపహృత చేతసామ్।
వ్యవసాయాత్మికా బుద్ధిః సమాధౌ న విధీయతే।।44

వేదాలలో కల కర్మకాండను, దానిని ఆచరించటం వల్ల కలిగే ఫలాన్ని, ఫలాపేక్షకల అవివేకులు ఎక్కువగా ప్రచారం చేస్తూ వుంటారు. ఇలాంటి వాక్యాలు చూడటానికి మాత్రమే అందంగా కనిపించే, ఫలాల్ని ఇవ్వలేని బంతి పుష్పంలాంటివి. విషయవాంఛలమీద, భోగాలమీద ఆశతో ఆ మాటలను విని మోసపోయేవారికి నిశ్చయమైన బుద్ధి, చిత్త ఏకాగ్రత కలుగదు. వారికి లభించే ఫలితం కూడా స్వల్పమే. వారు తమ వైదిక కర్మలకు ఫలంగా

స్వర్గసుఖాలు అనుభవించి మళ్ళీ జన్మను పొందుతున్నారు.

**త్రైగుణ్యవిషయా వేదా నిస్త్రైగుణ్యో భవార్జున!।**
**నిర్ద్వంద్వో నిత్యసత్త్వస్థో నిర్యోగక్షేమ ఆత్మవాన్।।45**

వేదాలు త్రిగుణాలు కలిగిన కర్మకాండను వివరిస్తాయి. నీవు త్రిగుణాలను, ద్వంద్వాలను వదిలి, యోగక్షేమాలను కూడా కోరకుండా శుద్ధసత్త్వగుణాన్ని ఆశ్రయించి ఆత్మజ్ఞానివి కావాలి.

**యావానర్థ ఉదపానే సర్వతః సంప్లుతోదకే।**
**తావాన్ సర్వేషు వేదేషు బ్రాహ్మణస్య విజానతః।।46**

అంతటా నీరు నిండి ఉన్నప్పుడు బావిలోని నీటితో మనకు ఎంత ప్రయోజనమో, బ్రహ్మజ్ఞానికి అన్ని వేదాల వలన కూడా అంతే ప్రయోజనము.

**కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన।**
**మా కర్మఫలహేతుర్భూః మా తే సంగోఽస్త్వకర్మణి।।47**

అర్జునా! కర్మను ఆచరించటంలోనే నీకు అధికారం వుంది. కర్మవల్ల వచ్చే ఫలాలపైన నీకు ఎప్పుడూ అధికారం లేదు. నువ్వు కర్మఫలానికి కారకుడివి కావద్దు. అంటే కర్మయొక్క ఫలం మీది ఆశతో నువ్వు కర్మ చేయవద్దు. అలాగని కర్మలు చేయటం మానుకోవాలి అని అనుకోవద్దు.

**యోగస్థః కురు కర్మాణి**
**సంగం త్యక్త్వా ధనంజయ!।**
**సిద్ధ్యసిద్ధ్యో స్సమో భూత్వా**
**సమత్వం యోగ ఉచ్యతే।। 48**

ఓ ధనంజయా! ఫలాన్ని కోరే బుద్ధిని వదిలి, యోగంలో స్థిరమైన చిత్తం కలవాడివై, జయ అపజయాల్లో సమబుద్ధి కలవాడివై, కర్మ చేయి.

సిద్ధి యందు - అసిద్ధి యందూ సమబుద్ధినే యోగం అంటారు.

**దూరేణ హ్యవరం కర్మ బుద్ధియోగాద్ధనంజయ।**
**బుద్ధౌ శరణమన్విచ్ఛ కృపణాః ఫల హేతవః।। 49**

ధనంజయా! ప్రతిఫలాపేక్షతో ఆచరించే కర్మ నిష్కామ కర్మకంటే హీనమైనది. ఫలాన్ని కోరి కర్మ చేసేవాళ్ళు అల్పులు, దీనులు. అందువల్ల నువ్వు సమత్వబుద్ధిని ఆశ్రయించు.

**బుద్ధియుక్తో జహాతీహ ఉభే సుకృత దుష్కృతే।**
**తస్మాద్యోగాయ యుజ్యస్వ యోగః కర్మసు కౌశలమ్।।50**

సమత్వబుద్ధి కలిగిన వివేకి, పాప, పుణ్యాలను ఈ లోకంలోనే విడిచి పెడతాడు. అందువల్ల సత్వశుద్ధి, జ్ఞానప్రాప్తుల ద్వారా, సమత్వమనే బుద్ధియోగంలో నీ మనస్సును ప్రవేశపెట్టు.

**కర్మజం బుద్ధి యుక్తా హి ఫలం త్యక్త్వా మనీషిణః।**
**జన్మబంధ వినిర్ముక్తాః పదం గచ్ఛంత్యనామయమ్॥51**

సమత్వబుద్ధితో కర్మలు ఆచరించేవారు చావుపుట్టుకల నుండి తప్పించుకుని శాశ్వతస్థానమైన మోక్షాన్ని పొందుతున్నారు.

**యదా తే మోహకలిలం బుద్ధిర్వ్యతితరిష్యతి।**
**తదా గతాంసి నిర్వేదం శ్రోతవ్యస్య శ్రుతస్య చ॥ 52**

అర్జునా! ఎప్పుడు నీ బుద్ధి అజ్ఞానమనే కల్మషాన్ని అధిగమించి పరిశుద్ధమవుతుందో అప్పుడు నీవు ఇంతకు ముందు విన్న విషయాలు, వినబోయే విషయాలు కూడా విరక్తిని కలిగిస్తాయి.

**శ్రుతివిప్రతిపన్నా తే యదా స్థాస్యతి నిశ్చలా।**
**సమాధావచలా బుద్ధిస్తదా యోగమవాప్స్యసి॥ 53**

అనేక విధాలైన వేదాంత వాక్యాలను వినటం వల్ల చలించిన మనస్సు ఎప్పుడు నిశ్చలమవుతుందో అప్పుడు నీకు ఆత్మజ్ఞానం లభిస్తుంది.

**అర్జున ఉవాచ:**

**స్థితప్రజ్ఞస్య కా భాషా సమాధిస్థస్య కేశవ!।**
**స్థితధీః కిం ప్రభాషేత కిమాసీత ప్రజేత కిమ్।। 54**

**అర్జునుడు అన్నాడు :**

ఓ కేశవా! నీవు చెప్పినట్లుగా కర్మకుశలుడై స్థిరమైన స్వరూపజ్ఞానం కలవాడు ఎలా వుంటాడు? ఎలా మాట్లాడతాడు? ఆ స్థితప్రజ్ఞుడు ఎలా నడుస్తాడు? అతను ఎలా కూర్చుంటాడు? అతడి ఆహార, విహారాలు ఎలా వుంటాయి?

శ్రీ భగవానువాచ:

ప్రజహాతి యదా కామాన్ సర్వాన్ పార్థ! మనోగతాన్।
ఆత్మన్యేవాత్మనా తుష్టః స్థితప్రజ్ఞస్తదోచ్యతే।। 55

శ్రీకృష్ణ భగవానుడు పలికాడు:

ఓ పార్థా! మనస్సులో వున్న అన్ని కోరికలను వదిలి, ఆత్మలోనే, ఆత్మతోనే, తృప్తి పొందే వాడిని 'స్థితప్రజ్ఞుడు' అంటారు.

దుఃఖేష్వనుద్విగ్న మనాః సుఖేషు విగతస్పృహః।
వీతరాగభయక్రోధః స్థితధీర్మునిరుచ్యతే।। 56

దుఃఖాలకు క్రుంగనివాడు, సుఖాలకు పొంగనివాడు, రాగద్వేషాలను వదిలిపెట్టినవాడే స్థితప్రజ్ఞుడవుతాడు.

యస్సర్వత్రానభిస్నేహస్తత్తత్ ప్రాప్య శుభాశుభమ్।
నాభినందతి న ద్వేష్టి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా।। 57

ఎవరైతే తన దేహం మీదా, జీవితం మీదా గూడా, అతి ప్రీతి లేకుండా జీవిస్తూ, తనకు మంచి జరిగినపుడు ఆనందించకుండా, చెడు జరిగినప్పుడు ద్వేషించకుండా వుంటారో, వారి ప్రజ్ఞ స్థిరమైనది. అతడే స్థితప్రజ్ఞుడు.

ఈ స్థితి జడభరతుని జీవితంలో మనకు కనిపిస్తుంది.

**యదా సంహరతే చాయం కూర్మోఽంగానీవ సర్వశః।**
**ఇంద్రియాణీంద్రియార్థేభ్యః తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా।।58**

తాబేలు తన అన్ని అవయవాలను ఎలా కుదించి ముడుచుకొంటుదో అలాగే యోగి తన పంచేంద్రియాలను వాటివాటి విషయసుఖాల నుండి మళ్ళించినప్పుడే స్థితప్రజ్ఞుడు అవుతాడు.

**విషయా వినివర్తంతే నిరాహారస్య దేహినః।**
**రసవర్జం రసోఽప్యస్య పరం దృష్ట్వా నివర్తతే।। 59**

రోగికి, బలవంతమైన పట్టుదల కలవాడికి, ఉపవాసము చేసిన వాడికి, ఇంద్రియాల బాధ లేదు. కాని ఇంద్రియ సుఖాలపై వున్న రుచి, వాసన మాత్రం నశించదు. అందువల్ల బలం కలిగినప్పుడు, అవకాశం దొరికినప్పుడు ఇంద్రియ సుఖాలను వదలరు. అయితే స్థితప్రజ్ఞుడికి భగవద్దర్శనము వలన(ఆత్మసాక్షాత్కారము వలన) ఆ వాసన కూడా నశిస్తుంది. అందువల్ల అతనికి ఎప్పటికీ ఇంద్రియాల వలన భయం లేదు.

**యతతో హ్యాపి కౌంతేయ! పురుషస్య విపశ్చితః।**
**ఇంద్రియాణి ప్రమాథీని హరంతి ప్రసభం మనః।।60**

స్థితప్రజ్ఞుడు అవటానికి కొంచెం దూరములో ఉన్నవాడినైనా ఇంద్రియాలు బలాత్కారం చేసి మనస్సును వశం చేసుకొంటాయి.

**తాని సర్వాణి సంయమ్య యుక్త ఆసీత మత్పరః।**
**వశే హి యస్యేంద్రియాణి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా।।61**

సాధకుడు ఇంద్రియాలన్నింటిని వశపరచుకొని నా మీదే మనస్సు నిలపాలి. అలాంటి వాడి ప్రజ్ఞ సుస్థిరమవుతుంది.

**ధ్యాయతో విషయాన్ పుంసః సంగస్తేషూపజాయతే।**
**సంగాత్ సంజాయతే కామః కామాత్ క్రోధోఽభిజాయతే।।62**

**క్రోధాద్భవతి సమ్మోహః సమ్మోహాత్ స్మృతివిభ్రమః।**
**స్మృతిభ్రంశాద్బుద్ధినాశో బుద్ధినాశాత్ ప్రణశ్యతి।।63**

విషయాలను గురించి ఆలోచిస్తున్నవారికి ఆ విషయాలతో మానసికమైన సంగం ఏర్పడుతుంది. ఆ సంగంవల్ల "కావాలి" అనే కోరిక పుడుతుంది. కోరికవల్ల కోపం వస్తుంది. కోపం మోహానికి కారణమవుతుంది. (కోపిష్ఠులు ఏమి చేస్తారో ఏమి

మాట్లాడతారో వారికే తెలీదు) మోహంవల్ల స్మృతి పోతుంది (జ్ఞాపకశక్తి నశిస్తుంది), దానివల్ల వివేచనాశక్తి నాశమవుతుంది. వివేచనాశక్తి నశిస్తే ఆ వ్యక్తి సంపూర్ణంగా నశిస్తాడు.

**రాగద్వేష వియుక్తైస్తు విషయానింద్రియైశ్చరన్।**
**ఆత్మవశ్యైర్విధేయాత్మా ప్రసాద మధిగచ్ఛతి।। 64**

ఫలము నందు రాగద్వేషాలు వదిలినవాడు, మనస్సు వశంలో వున్నది కనుక విషయసుఖాలను అనుభవిస్తున్నప్పటికీ నిర్మలముగా వుంటూ మనశ్శాంతిని కలిగేవుంటాడు.

**ప్రసాదే సర్వదుఃఖానాం హానిరస్యోపజాతయే।**
**ప్రసన్న చేతసో హ్యాశు బుద్ధిః పర్యవతిష్ఠతే।। 65**

మనస్సు నిర్మలమై శాంతిగా ఉన్నవాడికి అన్ని దుఃఖాలు నశిస్తాయి. స్వచ్ఛమైన మనస్సు కలవాడి ప్రజ్ఞ స్థిరంగా ఉంటుంది.

**నాస్తి బుద్ధిరయుక్తస్య న చాయుక్తస్య భావనా।**
**న చాభావయత శ్శాంతిః అశాంతస్య కుత స్సుఖమ్?।।66**

ఏకాగ్రత లేని అంతఃకరణం కలవాడిని అయుక్తుడు అంటారు. అయుక్తుడికి బుద్ధి వుండదు. అంటే వివేచనా జ్ఞానం వుండదు. భావన కూడా వుండదు. ఆత్మజ్ఞానాన్ని పొందాలనే ఆసక్తిని భావన అంటారు. భావన లేనివాడికి శాంతి లేదు. శాంతి లేనివాడికి సుఖమెక్కడిది? అంటే శాంతి లేనివాడికి సుఖం లేదు. అందుకే శాంతంగా వుండాలి.

**ఇంద్రియాణాం హి చరతాం యన్మనోఽనువిధీయతే।**
**తదస్య హరతి ప్రజ్ఞాం వాయుర్నావ మివాంభసి।।67**

పెద్ద సుడిగాలి నీటిలోని పడవను ఏవిధంగా అటు ఇటు కొట్టుకునేటట్లు చేస్తుందో, అదేవిధంగా స్వేచ్ఛగా ప్రవర్తించే ఇంద్రియాలకు వశమైన మనస్సు మనిషి వివేకాన్ని పాడుచేస్తుంది.

**తస్మాద్యస్య మహాబాహో! నిగృహీతాని సర్వశః।**
**ఇంద్రియాణీంద్రియార్థేభ్యః తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా।।68**

అందువలన అన్ని మార్గాల చేత ఇంద్రియ నిగ్రహాన్ని సాధించాలి. అలా సాధించినవాడే ఘనుడు. వాడి బుద్ధి స్థిరమైనది. వాడే స్థితప్రజ్ఞుడు.

**యా నిశా సర్వభూతానాం తస్యాం జాగర్తి సంయమీ।**
**యస్యాం జాగ్రతి భూతాని సా నిశా పశ్యతో మునేః।।69**

అందరికి ఏది రాత్రిగా ఉందో అది యోగికి పగలు. అందరికి ఏది పగలో యోగికి అది రాత్రి అవుతోంది.

**ఆపూర్యమాణ మచల ప్రతిష్ఠం**
**సముద్రమాపః ప్రవిశంతి యద్వత్।**
**తద్వత్ కామా యం ప్రవిశంతి సర్వే**
**స శాంతిమాప్నోతి న కామకామీ।। 70**

జలంతో సంపూర్ణంగా నిండినది, నిశ్చలమైనది అయిన సముద్రంలో నదీజలాలు ఎన్ని వచ్చిపడుతున్నా వికారాన్ని పొందదు, పొంగిపోదు. అదేవిధంగా కావాలన్నీ ఏ బ్రహ్మనిష్ఠుడిలో ప్రవేశించి అణిగిపోతున్నాయో అతడు శాంతిని పొందుతాడు కాని విషయ సుఖాలకు బానిస కాడు.

**విహాయ కామాన్ యస్సర్వాన్ పుమాంశ్చరతి నిస్పృహః।**
**నిర్మమో నిరహంకారః స శాంతి మధిగచ్ఛతి।। 71**

ఎవరైతే అన్ని కోరికలను వదిలిపెట్టి, "నేను" "నాది" అనే భావం లేనివారై వుంటారో, వారు శాంతిని పొందుతారు.

**ఏషా బ్రాహ్మీస్థితిః పార్థ! నైనాం ప్రాప్య విముహ్యతి।**
**స్థిత్వాఽస్యామంతకాలేఽపి బ్రహ్మనిర్వాణ మృచ్ఛతి।।72**

అర్జునా! ఇదే బ్రహ్మస్థితి. అనగా జ్ఞానస్థితి. ఈ స్థితిని పొందినవారు మోహాన్ని పొందరు. ఈ స్థితిలో కనీసం అంత్యకాలంలో వున్నా చాలు, వారు మోక్షం పొందుతారు.

ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున
సంవాదే సాంఖ్యయోగో నామ ద్వితీయోఽధ్యాయః

✡ ✡ ✡

# శ్రీమద్భగవద్గీతా
# అథ తృతీయోఽధ్యాయః
# కర్మయోగః

**అర్జున ఉవాచ:**

**జ్యాయసీ చేత్ కర్మణస్తే మతా బుద్ధిర్జనార్దన।।**
**తత్కిం కర్మణి ఘోరే మాం నియోజయసి కేశవ।।1**

అర్జునుడు అన్నాడు :

ఓ జనార్దనా! కృష్ణా! కర్మకంటే జ్ఞానమే గొప్పది అనేదే నీ అభిప్రాయమైనట్లైతే, ఈ ఘోరమైన కర్మలో నన్నెందుకు పడేస్తున్నావు?

**వ్యామిశ్రేణేవ వాక్యేన బుద్ధిం మోహయసీవ మే।**
**తదేకం వద నిశ్చిత్య యేన శ్రేయోఽహమాప్నుయామ్।।2**

అటూ ఇటూ కాని వాక్యాలతో నా బుద్ధిని మరింత కలవర పెడుతున్నావు. కర్మ, జ్ఞానాలలో ఏది నాకు శ్రేయస్సును కలిగిస్తుందో దానిని నిశ్చయించి చెప్పు.

*శ్రీభగవానువాచ:*

**లోకేఽస్మిన్ ద్వివిధా నిష్ఠా**
**పురా ప్రోక్తా మయాఽనఘ।।**
**జ్ఞానయోగేన సాంఖ్యానాం**
**కర్మయోగేన యోగినామ్।। 3**

*శ్రీకృష్ణ భగవానుడు పలికాడు:*

పాపరహితుడవైన అర్జునా! ఈ లోకంలో సాంఖ్యులకు జ్ఞానయోగము, యోగులకు కర్మయోగము అనే రెండు మార్గములు పూర్వం నాచే చెప్పబడినవి.

(కర్మమార్గము, జ్ఞానమార్గము అనేవి రెండు స్వతంత్ర మార్గాలని, అధికార తారతమ్యాన్నిబట్టి ఉపయోగించుకోవాలని భగవానుడు చెప్పాడు.)

**న కర్మణామనారంభాత్ నైష్కర్మ్యం పురుషోఽశ్నుతే।**
**న చ సన్న్యసనాదేవ సిద్ధిం సమధిగచ్ఛతి॥ 4**

కర్మలను ఆచరించకపోవటం వలన గాని, చేసే కర్మలను సన్యసించటం వలన గాని సిద్ధి కలుగదు. కర్మలను నిష్కామ బుద్ధితో చేసినపుడే సిద్ధి కలుగుతుంది.

**న హి కశ్చిత్ క్షణమపి జాతు తిష్ఠత్యకర్మకృత్।**
**కార్యతే హ్యవశః కర్మ సర్వః ప్రకృతిజైర్గుణైః ॥ 5**

క్షణ కాలమైనా ఎవ్వడూ ఊరికే ఉండలేడు. ఎందుకంటే ప్రతివారూ ప్రకృతికి వశమై ఉంటారు కనుక, ప్రకృతి వారితో కర్మ చేయించక మానదు.

కర్మేంద్రియాణి సంయమ్య య ఆస్తే మనసా స్మరన్।
ఇంద్రియార్థాన్ విమూఢాత్మా మిథ్యాచారః స ఉచ్యతే।।6

ఎవడు పైకి మాత్రం కర్మేంద్రియాలను అణిచిపెట్టి మనసులో మాత్రం విషయసుఖాల గురించి యోచన చేస్తాడో అలాంటి మూఢుడిని కపటాటారం కలవాడు అంటారు.

యస్త్వింద్రియాణి మనసా నియమ్యారభతేఽర్జున!।
కర్మేంద్రియైః కర్మయోగమ్ అసక్తః స విశిష్యతే।। 7

జ్ఞానేంద్రియాలను మనస్సుతో నిగ్రహించి కర్మేంద్రియాలతో నిష్కామంగా పనులు చేయించేవాడే ఉత్తముడు.

నియతం కురు కర్మ త్వం కర్మ జ్యాయో హ్యకర్మణః।
శరీరయాత్రాఽపి చ తే న ప్రసిద్ధ్యేదకర్మణః।। 8

శాస్త్రం నియమించిన ప్రకారం వారివారి కర్మలు వారు చేయవలెను. కర్మ మానుట కంటే చేయుటయే గొప్పతనము. కర్మ చేయనిచో దేహయాత్ర జరుగదు.

**యజ్ఞార్థాత్ కర్మణోఽన్యత్ర లోకోఽయం కర్మబంధనః।**
**తదర్థం కర్మ కౌంతేయ! ముక్తసంగః సమాచర॥ 9**

యజ్ఞానికి సంబంధించినవి కాక, అనగా దేవకార్యాలు తప్ప, మిగిలిన అన్ని కర్మలూ, అనగా ఫలాసక్తితో చేసే అన్ని కర్మలూ, ఈ లోకంలో బంధాన్ని కలిగిస్తున్నాయి. అందువల్ల ఓ అర్జునా! ఫలసంగాన్ని వదిలి కర్మను ఆచరించు.

**సహయజ్ఞాః ప్రజాః సృష్ట్వా పురోవాచ ప్రజాపతిః।**
**అనేన ప్రసవిష్యధ్వమ్ ఏష వోఽస్త్విష్టకామధుక్॥10**

పూర్వము బ్రహ్మ ప్రజలను, యజ్ఞాలను సృష్టించి "ఈ యజ్ఞములతో మీరు అభివృద్ధి పొందండి. యజ్ఞం కోర్కెలను తీర్చే కామధేనువు" అన్నాడు.

**దేవాన్ భావయతానేన తే దేవా భావయంతు వః।**
**పరస్పరం భావయంతః శ్రేయః పరమవాప్స్యథ॥11**

దేవసంబంధమైన కర్మతో, అనగా యజ్ఞంతో ప్రజలు దేవతలను సంతోషపరచాలి. ఆ దేవతలు ప్రజలను పోషిస్తారు. ఇలా ఒకరినొకరు పోషించుకుంటూ, అనగా భావనచేస్తూ, ఉత్కృష్టమైన శ్రేయస్సును పొందండి- అని దేవకర్మ ప్రాశస్త్యాన్ని వివరించాడు భగవానుడు.

**ఇష్టాన్ భోగాన్ హి వో దేవా దాస్యంతే యజ్ఞభావితాః।**
**తైర్దత్తానప్రదాయైభ్యో యో భుంక్తే స్తేన ఏవ సః॥12**

యజ్ఞాలతో సంతోషించిన దేవతలు మీ కోరికలను నెరవేరుస్తారు. దేవతలు ఇచ్చిన సుఖభోగాలను అనుభవిస్తూ ఆ సంపదలో కొంత కూడా వారికి తిరిగి అర్పించనివాడు దొంగ.

**యజ్ఞశిష్టాశినః సంతో ముచ్యంతే సర్వకిల్బిషైః।**
**భుంజతే తే త్వఘం పాపా యే పచంత్యాత్మకారణాత్।।13**

యజ్ఞాలు చేసి దేవతలకు అర్పించి మిగిలినదానిని తినేవారు పుణ్యాత్ములవుతున్నారు. వారి సర్వ పాపాలు హరించబడుతున్నాయి. అలా కాకుండా ఎవరికోసం వారు వండుకు తినేవారు పాపాలనే తింటున్నారు.

**అన్నాద్భవంతి భూతాని పర్జన్యాదన్నసంభవః।**
**యజ్ఞాద్భవతి పర్జన్యో యజ్ఞః కర్మసముద్భవః।। 14**

సమస్త జీవులూ అన్నంవల్ల పుడుతున్నాయి. మేఘంవల్ల ఆహారం పుడుతోంది. ఆ మేఘం యజ్ఞంవల్ల పుడుతోంది. ఆ యజ్ఞానికి కర్మే కారణము.

**కర్మ బ్రహ్మోద్భవం విద్ధి బ్రహ్మాక్షరసముద్భవమ్।**
**తస్మాత్ సర్వగతం బ్రహ్మ నిత్యం యజ్ఞే ప్రతిష్ఠితమ్।।15**

కర్మ బ్రహ్మనుండి అనగా వేదం నుండి పుట్టింది. ఆ వేదం అక్షరం నుండి పుట్టింది. అక్షరమనగా పరమాత్మ. అందువల్ల అంతటా వ్యాపించిన బ్రహ్మ నిత్యమూ యజ్ఞంలో ప్రతిష్ఠితమై వున్నది.

(కర్మచక్రం ఇలావుంది.. భగవంతుడి నుండి వేదములు, వేదముల నుండి కర్మ, కర్మల నుండి యజ్ఞము, యజ్ఞముల వల్ల మేఘుడు, మేఘుని వలన అన్నము - అన్నము వలన భూతములు (జీవులు))

**ఏవం ప్రవర్తితం చక్రం నానువర్తయతీహ యః।**
**అఘాయురింద్రియారామో మోఘం పార్థ! స జీవతి।।16**

ఇలా వేదాలచే నిర్మించబడిన కర్మచక్రమునందు ఎవడు సంచరించడో (ఎవడు తన కర్తవ్యాన్ని పాటించడో), వాడు ఇంద్రియలోలుడు, పాపి. వాడి జీవితము వ్యర్థము.

యస్త్వాత్మరతిరేవ స్యాత్ ఆత్మతృప్తశ్చ మానవః।
ఆత్మన్యేవ చ సంతుష్టః తస్య కార్యం న విద్యతే।।17

ఆత్మలోనే క్రీడిస్తూ, ఆత్మలోనే తృప్తిపడుతూ, ఆత్మలోనే సంతోషం పొందేవాడికి చేయవలసిన కర్మలేవీ ఉండవు.

నైవ తస్య కృతేనార్థో నాకృతేనేహ కశ్చన।
న చాస్య సర్వభూతేషు కశ్చిదర్థవ్యపాశ్రయః।। 18

అలాంటి బ్రహ్మజ్ఞానికి కర్మ చేసినా, చేయకపోయినా ఒక్కటే. అతడు స్వార్థదృష్టితో సృష్టిలో దేనినీ ఆశ్రయించడు.

తస్మాదసక్తః సతతం కార్యం కర్మ సమాచర।
అసక్తో హ్యాచరన్ కర్మ పరమాప్నోతి పూరుషః।।19

కనుక అర్జునా! నీకు నియమించబడిన కర్మలను నిష్కామ బుద్ధితో ఆచరించు. నిష్కామబుద్ధితో కర్మ

చేసేవాడు పరమాత్మను పొందుతాడు. బ్రహ్మజ్ఞాని అవుతాడు.

**కర్మణైవ హి సంసిద్ధిం ఆస్థితా జనకాదయః।**
**లోకసంగ్రహమేవాపి సంపశ్యన్ కర్తుమర్హసి॥ 20**

జనకుడు మొదలైనవారు కర్మాచరణతోనే మోక్షాన్ని పొందారు. నీవు లోకకల్యాణాన్ని దృష్టిలో పెట్టుకొని అయినా, లోకసంగ్రహం కోసమైనా, కర్మ చేయవలసిందే.

**యద్యదాచరతి శ్రేష్ఠః తత్తదేవేతరో జనః।**
**స యత్ప్రమాణం కురుతే లోకస్తదనువర్తతే॥ 21**

శ్రేష్ఠుడైనవాడు దేనిని ఆచరిస్తే, దాన్నే ఇతరులు కూడా ఆచరిస్తారు. అనగా అనుకరణ చేస్తారు. శ్రేష్ఠుడు దేనిని ప్రమాణంగా స్వీకరిస్తాడో ఇతరులు కూడా దానినే అనువర్తిస్తారు.

**నమే పార్థాస్తి కర్తవ్యం త్రిషు లోకేషు కించన।**
**నానవాప్తమవాప్తవ్యం వర్త ఏవ చ కర్మణి।। 22**

అర్జునా! ముల్లోకాలలో నేను ఆచరించవలసినది అనేది ఏదీ లేదు. నేను పొందకుండా వున్నది కాని, పొందవలసినది కాని ఏదీ లేదు. అయినా నేను కర్మ చేస్తూనే ఉన్నాను.

**యది హ్యాహం న వర్తేయం జాతు కర్మణ్యతంద్రితః।**
**మమ వర్త్మానువర్తంతే మనుష్యాః పార్థ! సర్వశః।।23**

నేను నిష్కామ కర్మానుష్ఠానము చేయనట్లైతే, లోకులు కూడా నా మార్గాన్నే అనుసరించి కర్మలు మాని పతనం చెందుతారు. కనుక లోకనిమిత్తమైె అప్రమత్తుడినై ఉన్నాను.

**ఉత్సీదేయురిమే లోకా న కుర్యాం కర్మ చేదహమ్।**
**సంకరస్య చ కర్తా స్యామ్ ఉపహన్యా మిమాః ప్రజాః।।24**

నేను కర్మ చేయనట్లైతే ప్రజలు చెడిపోతారు, వర్ణసాంకర్యం కలుగుతుంది, లోకాలు నశిస్తాయి. ప్రజలను నాశనం చేసినవాడిని అవుతాను.

**సక్తాః కర్మణ్య విద్వాంసో యథా కుర్వంతి భారత!।**
**కుర్యాద్విద్వాంస్తథాఽసక్తః చికీర్షుర్లోక సంగ్రహమ్।।25**

ఫలాపేక్షతో కర్మలను చేయటంలో అజ్ఞానికి ఎంత శ్రద్ధ ఉంటుందో, జ్ఞాని ఇతరుల కొరకు అంత శ్రద్ధతో నిష్కామ కర్మ చేయాలి.

**న బుద్ధిభేదం జనయే దజ్ఞానాం కర్మసంగినామ్।**
**జోషయేత్ సర్వకర్మాణి విద్వాన్ యుక్తః సమాచరన్।।26**

ఏదో ఒక మార్గంలో ఫలాపేక్షతో కర్మలను ఆచరించే పామరుల బుద్ధిని విజ్ఞులు చెడగొట్టకూడదు. జ్ఞాని తాను యోగంలో నిలిచి శాస్త్రవిహితమైన కర్మలను చక్కగా ఆచరిస్తూ వారిని కూడా ప్రోత్సహించాలి.

**ప్రకృతేః క్రియమాణాని గుణైః కర్మాణి సర్వశః।**
**అహంకారవిమూఢాత్మా కర్తాఽహమితి మన్యతే॥27**

నిజానికి ప్రకృతి గుణాలవల్లనే అన్నివిధాలుగ కర్మలన్నీ నిర్వహించబడుతూ వుంటాయి. అహంకారం వల్ల భ్రమించిన అజ్ఞాని వాటికి తానే కర్తనని భావిస్తూ వుంటాడు.

**తత్త్వవిత్తు మహాబాహో! గుణకర్మవిభాగయోః।**
**గుణా గుణేషు వర్తంత ఇతి మత్వా న సజ్జతే॥ 28**

ఓ మహాబాహూ! గుణకర్మల విభాగతత్త్వం బాగా తెలిసికొన్న తత్త్వవేత్త గుణాలే గుణాలలో (ఇంద్రియరూపమైన గుణాలు విషయరూపమైన గుణాలలో) వర్తిస్తున్నాయని భావించి వాటిపై ఆసక్తుడు కాడు.

**ప్రకృతేర్గుణసమ్మూఢాః! సజ్జంతే గుణకర్మసు**
**తానకృత్స్నవిదో మందాన్ కృత్స్నవిన్న విచాలయేత్।।29**

ప్రకృతి గుణాలచే మోహితులైన మందబుద్ధులు గుణకర్మలలో ఆసక్తి కలిగివుంటారు. అలాంటి అల్పుల మనస్సులను సర్వం తెలిసిన జ్ఞాని చెదరగొట్టకూడదు.

**మయి సర్వాణి కర్మాణి సన్న్యస్యాధ్యాత్మచేతసా।**
**నిరాశీర్నిర్మమో భూత్వా యుధ్యస్వ విగతజ్వరః।।30**

నువ్వు చేసే సమస్త కర్మలను నాకు సమర్పించి, చిత్తాన్ని ఆత్మయందు నిలిపి, ఆశా మమకారాలు వదిలి, వివేకంతో యుద్ధము చెయ్యి.

**యే మే మతమిదం నిత్యమనుతిష్ఠంతి మానవాః।**
**శ్రద్ధావంతోఽనసూయంతో ముచ్యంతే తేఽపి కర్మభిః।।31**

అసూయ లేకుండా శ్రద్ధాభక్తులతో ఎవరు నిరంతరం నా ఈ మతాన్ని అనుసరిస్తారో వారు సమస్త కర్మబంధాల నుండి విముక్తులవుతారు.

**యే త్వేతదభ్యసూయంతో నానుతిష్ఠంతి మే మతమ్।**
**సర్వజ్ఞానవిమూఢాంస్తాన్ విద్ధి నష్టానచేతసః।। 32**

నాయందు విశ్వాసము లేక , నేను చెప్పిన నిష్కామకర్మ మార్గంలో నడువనివారు మూర్ఖులు, అజ్ఞానులు, అన్నివిధాల చెడిపోయినవారు అని తెలుసుకో. వారు సంసార బంధాలలోనే చిక్కుకొని ఉంటారు. వారు ఎంత తెలిసినా తెలియనివారే.

**సదృశం చేష్టతే స్వస్యాః ప్రకృ తేః జ్ఞానవానపి।**
**ప్రకృతిం యాంతి భూతాని నిగ్రహః కిం కరిష్యతి।।33**

జ్ఞానవంతుడు కూడా తన ప్రకృతిని, సహజ స్వభావాన్ని అనుసరించి వ్యవహరిస్తున్నాడు.

ప్రాణులన్నీ తమ తమ సహజ ప్రకృతినే అనుసరిస్తాయి. ఇక నిగ్రహం ఏమిచేస్తుంది?

**ఇంద్రియస్యేంద్రియస్యార్థే రాగద్వేషౌ వ్యవస్థితౌ।**
**తయోర్న వశమాగచ్ఛేత్ తౌ హ్యస్య పరిపన్థినౌ॥34**

ప్రతి ఇంద్రియానికి సంబంధించిన విషయంలోనూ రాగద్వేషాలు ఉంటాయి. మనిషి వీటికి వశము కాకూడదు. ఎందకంటే అవే అతడికి బద్ధశత్రువులు.

**శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మాత్ స్వనుష్ఠితాత్।**
**స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః॥35**

పరధర్మాన్ని సర్వాంగ పరిపూర్ణంగా ఆచరించే దానికంటే, కొన్ని లోటుపాట్లతోనైనా సరే, స్వధర్మాన్ని ఆచరించటమే మేలు. స్వధర్మంలో మరణం కూడా గొప్పదే. పరధర్మం భయాన్ని కలిగిస్తుంది.

**అర్జున ఉవాచ:**

**అథ కేన ప్రయుక్తోఽయం పాపం చరతి పూరుషః।**
**అనిచ్ఛన్నపి వార్ష్ణేయ! బలాదివ నియోజితః।। 36**

అర్జునుడు పలికెను- కృష్ణా! మానవుడు తనకు ఇష్టం లేకపోయినా ఎవరో బలవంతం చేసినట్లుగా పాపం చేస్తున్నాడు. దీనికి కారణమేమిటి? దేనికి లోబడి మనిషి అలా ప్రవర్తిస్తున్నాడు?

***శ్రీ భగవానువాచ:***

**కామ ఏష క్రోధ ఏష రజోగుణ సముద్భవః।**
**మహాశనో మహాపాప్మా విద్ధ్యేనమిహ వైరిణమ్।। 37**

అర్జునా! మానవుడికి ఇష్టం లేకపోయినా, అతడిచేత పాపాలను చేయించే శత్రువు ఒకడు వున్నాడు. ఆ శత్రువు పేరే కామం. ఆ కామమే క్రోధంగా మారుతుంది. ఈ కామ క్రోధాదులు రెండూ

రజోగుణం నుంచే జన్మిస్తున్నాయి. ఇలా కామక్రోధ రూపుడైన ఈ శత్రువుయొక్క ఆకలికి అంతులేదు. మహా పాపాలు చేయించేది వీడే. అందువల్ల ఈ సంసార చక్రంలో వీడే నీ శత్రువని తెలుసుకో.

**ధూమేనాఽవ్రియతే వహ్నిః యథాఽఽదర్శో మలేన చ।**
**యథోల్బేనావృతో గర్భః తథా తేనేదమావృతమ్॥38**

పొగ వలన అగ్ని, మురికి వలన అద్దము, మావి వలన గర్భము ఎలా కప్పివేయబడుతున్నాయో అలాగే జ్ఞానము కామం చేత కప్పివేయబడుతోంది.

**ఆవృతం జ్ఞానమేతేన జ్ఞానినో నిత్యవైరిణా।**
**కామరూపేణ కౌంతేయ! దుష్పూరేణానలేన చ॥39**

అర్జునా! ఈ కామం తృప్తిపరచటానికి సాధ్యంకాని అగ్నిలాంటిది. ఇది జ్ఞానికి నిత్యశత్రువు. అజ్ఞానికి ప్రాణస్నేహితుని వంటిది. అలాంటి కామం ఆత్మజ్ఞానాన్ని కప్పివేస్తుంది.

**ఇంద్రియాణి మనో బుద్ధిరస్యాధిష్ఠాన ముచ్యతే।**
**ఏతైర్విమోహయత్యేష జ్ఞానమావృత్య దేహినమ్।।40**

ఈ కాముడు ఇంద్రియాలు, మనస్సు, బుద్ధి, అనే వాటిని ఆశ్రయించి వుంటాడు. వీటినుండి జ్ఞానాన్ని కప్పివేసి మోహం కలిగిస్తాడు.

**తస్మాత్ త్వమింద్రియాణ్యాదౌ నియమ్య భరతర్షభ!।**
**పాప్మానం ప్రజహి హ్యేనం జ్ఞాన విజ్ఞాన నాశనమ్।।41**

అందువల్ల ఓ అర్జునా! నువ్వు మొదట ఇంద్రియాలను నిగ్రహించి, జ్ఞానవిజ్ఞానాలను నాశనం చేసే ఈ పాపిని బయటకు పారద్రోలు.

**ఇంద్రియాణి పరాణ్యాహుః ఇంద్రియేభ్యః పరం మనః।**
**మనసస్తు పరా బుద్ధిః యో బుద్ధేః పరతస్తు సః।। 2**

స్థూల శరీరం కంటే ఇంద్రియాలు గొప్పవి అంటారు. వాటికన్నా మనస్సు గొప్పది. మనస్సు కంటే బుద్ధి గొప్పది. బుద్ధిని దాటి ఏది వున్నదో అదే ఆత్మ.

**ఏవం బుద్ధేః పరం బుద్ధ్వా సంస్తభ్యాత్మానమాత్మనా।**
**జహి శత్రుం మహాబాహో! కామరూపం దురాసదమ్॥43**

అర్జునా! ఈ విధంగా బుద్ధి కంటే ఆత్మను గొప్పదానినిగా గుర్తించి, బుద్ధి ద్వారా మనస్సును నిగ్రహించి, జయింపరాని శత్రువైన కామాన్ని నిర్మూలించు.

**ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు**
**బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున**
**సంవాదే కర్మయోగో నామ తృతీయోఽధ్యాయః**

# శ్రీమద్భగవద్గీతా
# అథ చతుర్థోఽధ్యాయః
# జ్ఞాన యోగః

*శ్రీ భగవానువాచ:*

ఇమం వివస్వతే యోగం ప్రోక్తవానహ మవ్యయమ్।
వివస్వాన్ మనవే ప్రాహ మను రిక్ష్వాకవేఽబ్రవీత్।।1

*శ్రీ భగవానుడు పలికెను:*

అర్జునా! నాశరహితమైన ఈ యోగాన్ని పూర్వం నేను సూర్యుడికి ఉపదేశించాను. సూర్యుడు మనువుకు, మనువు ఇక్ష్వాకుడికి బోధించారు.

ఏవం పరంపరాప్రాప్తమిమం రాజర్షయో విదుః।
స కాలేనేహ మహతా యోగోనష్టః పరంతప!।। 2

ఓ అర్జునా! ఈ విధంగా పరంపరగా ప్రాప్తమైన ఈ యోగాన్ని రాజర్షులు తెలుసుకున్నారు. అయితే కాలక్రమంలో ఈ యోగం భూలోకంలో అదృశ్యమైపోయింది.

**స ఏవాయం మయా తేఽద్య యోగః ప్రోక్తః పురాతనః।**
**భక్తోఽసి మే సఖా చేతి రహస్యం హ్యేతదుత్తమమ్।।3**

ఈ యోగం ఉత్తమమైనది, రహస్యమైనది. నాకు భక్తుడవు, ప్రియస్నేహితుడవు కావడం వల్ల సనాతనమైన ఈ యోగాన్ని నీకిప్పుడు వివరించాను.

***అర్జున ఉవాచ:***

**అపరం భవతో జన్మ పరం జన్మ వివస్వతః।**
**కథమేతద్విజానీయాం త్వమాదౌ ప్రోక్తవానితి।। 4**

**అర్జునుడు పలికెను:**

కృష్ణా! నీ జన్మ ఇప్పటిది. సూర్యుడి జన్మ ఎంతో ఎంతో ప్రాచీనమైనది. మరి సూర్యుడికి దీనిని నువ్వు ఉపదేశించటం ఎలా సాధ్యపడుతుంది? దీనిని విశ్వసించటమెలా?

***శ్రీ భగవానువాచ:***

**బహూని మే వ్యతీతాని జన్మాని తవ చార్జున!।**
**తాన్యహం వేద సర్వాణి న త్వం వేత్థ పరంతప!।। 5**

***శ్రీ భగవానుడు పలికెను:***

పరంతపా! నాకూ, నీకు కూడా ఎన్నో జన్మలు గడిచిపోయాయి. అవన్నీ నాకు తెలుసు. నీకు మాత్రము తెలియదు.

**అజోఽపి సన్నవ్యయాత్మా భూతానామీశ్వరోఽపి సన్।**
**ప్రకృతిం స్వామధిష్ఠాయ సంభవామ్యాత్మమాయయా।।6**

నేను జన్మరహితుడను, అవ్యయుడిని, సమస్త జీవులకు అధిపతిని. అయినా నా ప్రకృతిని (మాయను) అధీనంలో ఉంచుకుని, నా మాయవల్ల అవతరిస్తున్నాను.

**యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత!।**
**అభ్యుత్థానమధర్మస్య తదాఽత్మానం సృజామ్యహమ్।।7**

భరత వంశంలో పుట్టినవాడా! ఎప్పుడెప్పుడు ధర్మానికి హాని కలుగుతుందో, అధర్మం పెరుగుతుందో, అప్పుడు నేను, నన్ను సృష్టి చేసుకుంటాను (నేను అవతరిస్తాను).

**పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్।**
**ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే।।8**

సాధువులను రక్షించటానికి, ఘోరమైన పాపకర్మలను చేసేవారిని శిక్షించటానికి, ధర్మాన్ని స్థాపన చేయటానికి, నేను ప్రతియుగంలోనూ అవతరిస్తాను.

**జన్మకర్మ చ మే దివ్యమ్ ఏవం యో వేత్తి తత్త్వతః।**
**త్యక్త్వా దేహం పునర్జన్మ నైతి మామేతి సోఽర్జున!।।9**

అర్జునా! దివ్యమైన నా అవతార రహస్యాలను యథార్థంగా తెలిసికొన్నవాడు, ఈ శరీరాన్ని వదిలిన తరువాత తిరిగి జన్మించడు. నన్నే చేరుతాడు.

**వీతరాగభయక్రోధా మన్మయా మాముపాశ్రితాః।**
**బహవో జ్ఞానతపసా పూతా మద్భావమాగతాః।। 10**

రాగము, భయము, క్రోధము - వీటిని వదిలి, నన్నే ఆశ్రయించి, నా మీదే మనస్సు లగ్నంచేసినవారు ఎందరో జ్ఞానతపస్సుతో పవిత్రులై నన్ను పొందారు.

**యే యథా మాం ప్రపద్యంతే తాం స్తథైవ భజామ్యహమ్।**
**మమ వర్త్మానువర్తంతే మనుష్యాః పార్థ! సర్వశః।।11**

ఎవరు నన్ను ఏ విధంగా సేవిస్తే, వారిని నేను ఆ విధంగానే చేరుతున్నాను. జీవులు అన్నివిధాలా కూడా నా మార్గాన్నే అనుసరిస్తున్నారు.

**కాంక్షంతః కర్మణాం సిద్ధిం యజంత ఇహ దేవతాః।**
**క్షిప్రం హి మానుషే లోకే సిద్ధిర్భవతి కర్మజా।। 12**

కర్మ ఫలాలను ఆశించే మానవులు ఇక్కడ దేవతలను పూజిస్తారు. ఈ లోకంలో కర్మలకు ఫలం శీఘ్రంగా లభిస్తుంది.

**చాతుర్వర్ణ్యం మయా సృష్టం గుణకర్మవిభాగశః।**
**తస్య కర్తారమపి మాం విద్ధ్యకర్తారమవ్యయమ్।। 13**

వారివారి గుణకర్మలను అనుసరించి నాలుగు విధాలైన వర్ణాలను నేనే సృష్టించాను. అయినా నేను కర్తను కానని, శాశ్వతుడనని తెలుసుకో.

**న మాం కర్మాణి లింపంతి న మే కర్మఫలే స్పృహా।**
**ఇతి మాం యోఽభిజానాతి కర్మభిర్న స బధ్యతే।।14**

నేను కర్మసాక్షినని గ్రహించి, తాను కూడా కర్మసాక్షి అని గ్రహించినవాడు కర్మలచే బద్ధుడు కాడు. నాలాగా కర్మఫలాసక్తి లేనివాడిని కర్మలు అంటవు.

**ఏవం జ్ఞాత్వా కృతం కర్మ పూర్వైరపి ముముక్షుభిః।**
**కురు కర్మైవ తస్మాత్ త్వం పూర్వైః పూర్వతరం కృతమ్।।15**

ఈ రహస్యాన్ని తెలిసికొనే పూర్వం ముముక్షువులు కర్మలను ఆచరించారు. నువ్వు కూడా అలాగే నిష్కామ కర్మను ఆచరించు.

**కింకర్మ కిమకర్మేతి కవయోఽప్యత్ర మోహితాః।**
**తత్తే కర్మ ప్రవక్ష్యామి యద్ జ్ఞాత్వా మోక్ష్యసేఽశుభాత్।।16**

ఏది కర్మ? ఏది అకర్మ అనే విషయంలో పండితులు కూడా తికమకపడుతున్నారు. దేనిని తెలుసుకుంటే

నువ్వు సంసారబంధాల నుండి ముక్తుడవు అవుతావో ఆ కర్మతత్త్వాన్ని నీకు చెపుతాను.

**కర్మణో హ్యాపి బోద్ధవ్యం బోద్ధవ్యం చ వికర్మణః।**
**అకర్మణశ్చ బోద్ధవ్యం గహనా కర్మణో గతిః।। 17**

కర్మల విషయంలో తెలుసుకోవలసింది ఉంది. నిషిద్ధకర్మల గురించి కూడా తెలుసుకోవాలి. అలాగే కర్మలు చేయకుండా వుండటాన్ని గురించి అనగా, అకర్మ గురించి కూడా తెలుసుకోవలసి వుంది. ఎందువల్లనంటే కర్మాకర్మవికర్మల గతి చాలా నిగూఢమైనది.

**కర్మణ్యకర్మ యః పశ్యేత్ అకర్మణి చ కర్మ యః।**
**స బుద్ధిమాన్ మనుష్యేషు స యుక్తః కృత్స్నకర్మకృత్।।18**

కర్మలో అకర్మని, అకర్మలలో కర్మను ఎవడు దర్శిస్తాడో, అతడే మానవులలోకెల్లా బుద్ధిమంతుడు, యోగి, సమస్త కర్మలు ఆచరించేవాడు.

(కర్మలలో అకర్మను చూడడమంటే - భగవంతుడే సర్వకార్యాలను నిర్వర్తిస్తున్నాడు. అతడే కర్త, అతడే భోక్త, నేను చేసేవాడిని కాని, అనుభవించేవాడిని కాని కాదు - అనే భావనతో ఉండటం. అలాంటివాడు కర్మ చేసినా చేయనట్లే. కర్మబంధాలు అతడిని అంటవు.)

**యస్య సర్వే సమారంభాః కామసంకల్ప వర్జితాః।**
**జ్ఞానాగ్ని దగ్ధకర్మాణం తమాహుః పండితం బుధాః।।19**

ఎవడు కామంగానీ, సంకల్పం గానీ లేకుండా కర్మలను ప్రారంభిస్తున్నాడో, కర్మలలో అకర్మను చూడటం అనే జ్ఞానం ఎవడి కర్మలను కాల్చివేస్తోందో, అటువంటివాడిని, బ్రహ్మవేత్తలు ''పరమార్థం తెలిసిన పండితుడు'' అంటున్నారు.

**త్యక్త్వా కర్మఫలాసంగం నిత్యతృప్తో నిరాశ్రయః।**
**కర్మణ్యభిప్రవృత్తోఽపి నైవ కించిత్ కరోతి సః।। 20**

ఫలాపేక్ష లేక, కర్తృత్వభావన, లేక నిత్యతృప్తితో దేనిమీద ఆధారపడకుండా కర్మలు చేసేవాడు కర్మలో నిమగ్నమైనా ఏమీ చేయనివాడే అవుతున్నాడు.

**నిరాశీర్యతచిత్తాత్మా త్యక్త సర్వపరిగ్రహః।**
**శారీరం కేవలం కర్మ కుర్వన్ నాప్నోతి కిల్బిషమ్।।21**

చిత్తాన్నీ శరీరాన్ని వశపరచుకొని, ఆశను వదిలి, ఈ వస్తువు నాది అనే భావన లేక, కేవలం శరీరంతో కర్మలు ఆచరించేవాడికి ఏ పాపము అంటదు.

**యదృచ్ఛా లాభసంతుష్టో ద్వంద్వాతీతో విమత్సరః।**
**సమస్సిద్ధావసిద్ధౌ చ కృత్వాऽపి న నిబధ్యతే।। 22**

అప్రయత్నంగా లభించినదానితో తృప్తిచెందేవాడు; అసూయు లేనివాడు; జయాపజయాలను, సుఖదుఃఖాలను సమదృష్టితో చూసేవాడు కర్మలను ఆచరించినా బంధాలలో చిక్కుకొనడు.

**గతసంగస్య ముక్తస్య జ్ఞానావస్థిత చేతసః।**
**యజ్ఞాయాచరతః కర్మ సమగ్రం ప్రవిలీయతే।। 23**

సంగభావం లేక ముక్తుడై, మనస్సును ఆత్మజ్ఞానం మీదే నిలిపి, కేవలం భగవంతుని ప్రీతికై లేక లోకకళ్యాణార్థమై కర్మలను ఆచరించేవాడి కర్మలన్నీ పూర్తిగా నశిస్తున్నాయి.

**బ్రహ్మార్పణం బ్రహ్మహవిః బ్రహ్మాగ్నౌ బ్రహ్మణా హుతమ్।**
**బ్రహ్మైవ తేన గంతవ్యం బ్రహ్మకర్మసమాధినా।।24**

బ్రహ్మ అర్పణము. అగ్నికి అర్పించే హవిస్సు బ్రహ్మయే. ఆ హవిస్సు బ్రహ్మ అనే అగ్నిలో, బ్రహ్మచేత హోమం చేయబడుతోంది. ఇట్టి బ్రహ్మకర్మ సమాధివల్ల అతడు పొందదగినది కూడా బ్రహ్మయే.

**దైవమేవాపరే యజ్ఞం యోగినః పర్యుపాసతే।**
**బ్రహ్మాగ్నావపరే యజ్ఞం యజ్ఞేనైవోపజుహ్వతి।। 25**

కొందరు యోగులు దైవరూపమైన యజ్ఞాన్ని అనుష్ఠిస్తున్నారు. మరికొందరు జ్ఞానులు బ్రహ్మమనే అగ్నిలో ఆత్మచేత ఆత్మనే ఆహుతి చేస్తున్నారు.

**శ్రోత్రాదీనీంద్రియాణ్యన్యే సంయమాగ్నిషు జుహ్వతి।**
**శబ్దాదీన్ విషయానన్య ఇంద్రియాగ్నిషు జుహ్వతి।।26**

కొందరు జ్ఞానేంద్రియాలను నిగ్రహం అనే అగ్నిలోను, కొందరు శబ్దాది విషయాలను ఇంద్రియాలనే అగ్నిలోను హోమం చేస్తున్నారు.

**సర్వాణీంద్రియకర్మాణి ప్రాణకర్మాణి చాపరే।**
**ఆత్మసంయమయోగాగ్నౌ జుహ్వతి జ్ఞానదీపితే।।27**

కొందరు ఇంద్రియముల అన్ని పనులను, ప్రాణము యొక్క అన్ని పనులను జ్ఞానంతో ప్రకాశించే మనోనిగ్రహమనే అగ్నికి అర్పిస్తున్నారు.

**ద్రవ్యయజ్ఞాస్తపోయజ్ఞా యోగయజ్ఞా స్తథాఽపరే।**
**స్వాధ్యాయజ్ఞానయజ్ఞాశ్చ యతయః సంశితవ్రతాః।।28**

కొందరు దానధర్మాలే యజ్ఞంగాను, కొందరు తపస్సే యజ్ఞంగాను, కొందరు యోగసాధనే యజ్ఞంగాను చేస్తున్నారు. మరికొందరు తీక్ష్ణమైన నియమాలతో స్వాధ్యయ, జ్ఞానయజ్ఞాలు ఆచరిస్తున్నారు

**అపానే జుహ్వాతి ప్రాణం ప్రాణేఽపానం తథాఽపరే।**
**ప్రాణాపానగతీ రుధ్వా ప్రాణాయామ పరాయణాః।।29**

అలాగే ప్రాణాయామపరాయణులు కొందరు ప్రాణ, అపాన వాయువుల గతులను నిరోధించి, అపానవాయువులో ప్రాణవాయువును, ప్రాణవాయువులో అపానవాయువును హోమం చేస్తున్నారు.

**అపరే నియతాహారాః ప్రాణాన్ ప్రాణేషు జుహ్వాతి।**
**సర్వేఽప్యేతే యజ్ఞవిదో యజ్ఞక్షపితకల్మషాః ।। 30**

మరికొందరు నియమితమైన ఆహారాన్ని స్వీకరిస్తూ ప్రాణవాయువులను ప్రాణాలకే అర్పిస్తున్నారు. యజ్ఞాలు తెలిసిన వీరంతా యజ్ఞాలతో పాపాలను హరింపచేసుకుంటున్నారు.

**యజ్ఞశిష్టామృతభుజో యాంతి బ్రహ్మ సనాతనమ్।**
**నాయం లోకోఽస్త్యయజ్ఞస్య కుతోఽన్యః కురుసత్తమ!।।31**

అర్జునా! యజ్ఞములందు మిగిలిన అమృతమును, అనగా అన్నాన్ని ఆహారంగా స్వీకరించేవారు, సనాతనమైన బ్రహ్మనే పొందుతారు. యజ్ఞం లేనిదే ఈ లోకమే లేదు. ఇక పైలోకాల మాటేమని చెప్పాలి?

**ఏవం బహువిధా యజ్ఞా వితతా బ్రహ్మణో ముఖే।**
**కర్మజాన్ విద్ధి తాన్ సర్వాన్ ఏవం జ్ఞాత్వా విమోక్ష్యసే।।32**

ఈ విధంగా అనేక విధాలైన యజ్ఞాలు వేదాలలో వివరించబడి ఉన్నాయి. ఇవన్నీ కర్మవల్ల పుట్టినవి

అని తెలుసుకుంటే నువ్వు సంసారబంధాల నుండి ముక్తుడవు అవుతావు.

**శ్రేయాన్ ద్రవ్యమయాద్యజ్ఞాత్ జ్ఞానయజ్ఞః పరంతప!।**
**సర్వం కర్మాఖిలం పార్థ! జ్ఞానే పరిసమాప్యతే।।33**

ద్రవ్యయజ్ఞం కంటె జ్ఞాన యజ్ఞం శ్రేష్ఠమైనది. సమస్త కాయిక, వాచిక, మానసిక కర్మలు, ఆ కర్మల ఫలితాలు జ్ఞానమందే లయిస్తున్నాయి.

**తద్విద్ధి ప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా।**
**ఉపదేక్ష్యంతి తే జ్ఞానం జ్ఞానినస్తత్త్వదర్శినః।। 34**

అలాంటి జ్ఞానాన్ని తత్త్వవేత్తలైన జ్ఞానులు నీకు ఉపదేశిస్తారు. వారికి వినయవిధేయతలతో నమస్కరించి, వారిని సేవించి, ప్రశ్నించి జ్ఞానాన్ని గ్రహించు.

**యద్ జ్ఞాత్వా న పునర్మోహమ్ ఏవం యాస్యసి పాండవ!।**
**యేన భూతాన్యశేషేణ ద్రక్ష్యస్యాత్మన్యథో మయి।।35**

అర్జునా! ఈ తత్త్వజ్ఞానాన్ని తెలుసుకుంటే నువ్వు మళ్ళీ ఇలాంటి వ్యామోహంలో పడవు. సమస్త ప్రాణులను నీలోను, నాలోను కూడా దర్శించగలవు.

**అపి చేదసి పాపేభ్యః సర్వేభ్యః పాపకృత్తమః।**
**సర్వం జ్ఞానప్లవేనైవ వృజినం సంతరిష్యసి।। 36**

అర్జునా! పాపులందరిలో అగ్రగణ్యుడవైనా జ్ఞానమనే పడవతో పాపసముద్రాన్ని దాటగలవు.

**యథైధాంసి సమిద్ధోఽగ్నిః భస్మసాత్కురుతేఽర్జున।**
**జ్ఞానాగ్నిః సర్వకర్మాణి భస్మసాత్కురుతే తథా।।37**

సమిధలను, కట్టెలను, అగ్ని భస్మం చేసినట్టుగా, జ్ఞానం అనే అగ్ని కర్మలన్నిటినీ భస్మం చేస్తోంది.

**న హి జ్ఞానేన సదృశం పవిత్రమిహ విద్యతే।**
**తత్స్వయం యోగసంసిద్ధః కాలేనాత్మని విందతి॥38**

జ్ఞానానికి సమమైన పవిత్ర వస్తువు ఇంకొకటి లేదు. ఆ జ్ఞానాన్ని యోగం సిద్ధించినవాడు చాలా కాలం తరువాత తనలో తానే పొందుతాడు.

**శ్రద్ధావాన్ లభతే జ్ఞానం తత్పరః సంయతేంద్రియః।**
**జ్ఞానం లబ్ధ్వా, పరాం శాంతిం-అచిరేణాధిగచ్ఛతి॥39**

శ్రద్ధకలవాడికి, ఇంద్రియ నిగ్రహం కలవాడికి, జ్ఞానం లభిస్తుంది. జ్ఞానవంతుడు సర్వోన్నత శాంతిని సత్వరమే పొందగలడు. అనగా మోక్షాన్ని పొందుతాడు.

**అజ్ఞశ్చాశ్రద్దధానశ్చ సంశయాత్మా వినశ్యతి।**
**నాయం లోకోऽస్తి న పరో న సుఖం సంశయాత్మనః॥40**

జ్ఞానం, శ్రద్ధ లేనివాడు, సంశయాత్ముడు నశించిపోతాడు. అలాంటివాడికి ఇహలోకంలోను, పరలోకంలోనూ కూడా సుఖం లేదు.

**యోగసన్న్యస్త కర్మాణం జ్ఞానసంఛిన్నసంశయమ్।**
**ఆత్మవంతం న కర్మాణి నిబధ్నంతి ధనంజయ!।।41**

అర్జునా! నిష్కామకర్మయోగంతో కర్మబంధాల్ని వదుల్చుకొని, జ్ఞానంతో సంశయాలు నివృత్తి చేసుకున్న ఆత్మజ్ఞానిని కర్మలు బంధించలేవు.

**తస్మాదజ్ఞానసంభూతం హృత్స్థం జ్ఞానాసినాऽత్మనః।**
**ఛిత్త్వైనం సంశయం యోగమ్ ఆతిష్ఠోత్తిష్ఠ భారత!।।42**

అర్జునా! అందువల్ల అజ్ఞానం వల్ల నీ హృదయంలో జనించిన సందేహాన్ని జ్ఞానమనే ఖడ్గంతో ఖండించి, నిష్కామ కర్మయోగాన్ని ఆచరించు. లేచి యుద్ధం చెయ్యి.

ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున
సంవాదే జ్ఞానయోగో నామ చతుర్థోऽధ్యాయః

✡ ✡ ✡

# శ్రీమద్భగవద్గీతా
# అథ పంచమోऽధ్యాయః
# కర్మసన్న్యాస యోగః

*అర్జున ఉవాచ:*

**సన్న్యాసం కర్మణాం కృష్ణ! పునర్యోగం చ శంససి।**
**యచ్ఛ్రేయ ఏతయోరేకం తన్మే బ్రూహి సునిశ్చితమ్॥1**

*అర్జునుడు ఇలా అడిగాడు:*

కృష్ణా! ఒక సారి కర్మలను వదిలిపెట్టమని చెపుతున్నావు. మళ్లీ కర్మను చేయమని చెపుతున్నావు. ఈ రెండింటిలో ఏది మంచిదో తేల్చి, నిశ్చయంగా చెప్పు- అని.

*శ్రీ భగవానువాచ:*

**సన్న్యాసః కర్మయోగశ్చ నిశ్శ్రేయసకరావుభౌ।**
**తయోస్తు కర్మసన్న్యాసాత్ కర్మయోగో విశిష్యతే॥2**

## శ్రీకృష్ణ భగవానుడు పలికాడు:

కర్మలను సంన్యసించటం, కర్మలను యోగంగా ఆచరించటం, ఈ రెండూ కూడా మోక్షాన్నే ఇస్తాయి. అయితే ఆ రెంటిలో కర్మసంన్యాసం కంటే కర్మయోగమే శ్రేష్ఠమైనది, విశేషమైనది.

**జ్ఞేయః స నిత్యసన్న్యాసీ యో న ద్వేష్టి న కాంక్షతి।**
**నిర్ద్వంద్వో హి మహాబాహో! సుఖం బంధాత్ ప్రముచ్యతే॥3**

ఒకటి ద్వేషించక, ఒకటి కోరక రాగద్వేషాలను జయించినవాడు కర్మ చేస్తున్నప్పటికి సన్న్యాసియే. అతడు సంసార బంధాల నుండి విముక్తుడవుతాడు.

**సాంఖ్యయోగౌ పృథగ్బాలాః ప్రవదంతి న పండితాః।**
**ఏకమప్యాస్థితః సమ్యగ్ ఉభయోర్విందతే ఫలమ్॥4**

సాంఖ్య యోగము, కర్మయోగము వేర్వేరు ఫలాలను యిస్తాయని తెలియనివారు మాత్రమే అంటారు. ఏ

ఒక్క మార్గాన్ని చక్కగా అవలంబించినా రెండింటి ఫలము లభిస్తుంది.

**యత్సాంఖ్యైః ప్రాప్యతే స్థానం తద్యోగైరపి గమ్యతే।**
**ఏకం సాంఖ్యం చ యోగం చ యః పశ్యతి స పశ్యతి॥5**

జ్ఞానయోగులు పొందే స్థానమే కర్మయోగులు కూడా పొందుతారు. జ్ఞానయోగ, కర్మయోగాల్ని ఒకటిగా ఎవడు చూస్తున్నాడో వాడే తత్త్వాన్ని తెలుసుకొన్నవాడు.

**సన్న్యాసస్తు మహాబాహో! దుఃఖమాప్తుమయోగతః।**
**యోగయుక్తో మునిర్బ్రహ్మ నచిరేణాధిగచ్ఛతి॥ 6**

కర్మయోగాన్ని అనుష్ఠించకుండా సంన్యాసము సాధ్యపడదు. నిష్కామకర్మ చేసే యోగి అచిరకాలంలోనే ముక్తిని పొందుతాడు.

యోగయుక్తో విశుద్ధాత్మా విజితాత్మా జితేంద్రియః।
సర్వభూతాత్మభూతాత్మా కుర్వన్నపి న లిప్యతే।। 7

నిష్కామ కర్మాచరణం కలిగి, మనస్సును, ఇంద్రియాలను జయించి, సర్వభూతాలలో ఉండే ఆత్మకు, తన ఆత్మకు ఏ భేదాన్ని చూడనివాడు కర్మలను ఆచరిస్తున్నప్పటికి అవి వాడికి అంటవు.

నైవ కించిత్ కరోమీతి
యుక్తో మన్యేత తత్త్వవిత్।
పశ్యన్ శృణ్వన్ స్పృశన్ జిఘ్రన్
అశ్నన్ గచ్ఛన్ స్వపన్ శ్వసన్।। 8

ప్రలపన్ విసృజన్ గృహ్ణన్ ఉన్మిషన్ నిమిషన్నపి।
ఇంద్రియాణీంద్రియార్థేషు వర్తంత ఇతి ధారయన్।।9

తత్త్వాన్ని తెలిసిన యోగి చూస్తున్నప్పుడు, వింటున్నప్పుడు, తాకుతున్నప్పుడు, వాసన

చూస్తున్నప్పుడు,తింటున్నప్పుడు, నడుస్తున్నప్పుడు, నిద్రిస్తున్నప్పుడు, శ్వాస క్రియలు చేస్తున్నప్పుడు, మాట్లాడుతున్నప్పుడు, పట్టుకున్నప్పుడు, వదులుతున్నప్పుడు, కనురెప్పలు తెరుస్తూ మూస్తూ ఉన్నప్పుడు - ఇంద్రియాలు విషయాలలో సంచరిస్తున్నాయని, తాను ఏమీ చేయటంలేదని భావిస్తాడు.

**బ్రహ్మణ్యాధాయ కర్మాణి సంగం త్యక్త్వా కరోతి యః।**
**లిప్యతే న స పాపేన పద్మపత్రమివాంభసా॥ 10**

బ్రహ్మయందే మనస్సును లగ్నం చేసి, 'బ్రహ్మకోసమే కర్మ చేస్తున్నాను' అనే సంపూర్ణమైన భావనతో మోక్షమనే కోరిక కూడా లేకుండా, ఎవరైతే కర్మ చేస్తున్నారో, అటువంటివారిని, నీటిబొట్టు తామరాకును అంటుకోలేనట్లుగా పాపాలు అంటుకోలేవు.

**కాయేన మనసా బుద్ధ్యా కేవలై రింద్రియైరపి।**
**యోగినః కర్మ కుర్వంతి సంగం త్యక్త్వాత్మశుద్ధయే।।11**

కర్మయోగులు ఆసక్తిని, అభిమానాన్ని వదిలి, నిస్సంగంగా కేవలం ఇంద్రియాలు, మనస్సు, బుద్ధి, శరీరాల ద్వారా అంతఃకరణ శుద్ధి కోసం కర్మలు ఆచరిస్తారు.

**యుక్తః కర్మఫలం త్యక్త్వా శాంతి మాప్నోతి నైష్ఠికీమ్।**
**అయుక్తః కామకారేణ ఫలే సక్తో నిబధ్యతే।। 12**

నిష్కామ కర్మయోగి కర్మఫలాన్ని వదిలిపెట్టి, శాశ్వతమైన శాంతిని పొందుతాడు. అలాగాక ఫలాపేక్షతో కర్మలు ఆచరించేవాడు కర్మబంధాలలో చిక్కుకొంటాడు.

**సర్వకర్మాణి మనసా సన్న్యస్యాస్తే సుఖం వశీ।**
**నవద్వారే పురే దేహీ నైవ కుర్వన్న కారయన్।।13**

మనస్సుతో అన్ని పనులు సన్న్యసించినవాడు, ఇంద్రియాలు ఆయా కార్యాలను నిర్వహిస్తున్నా, నిగ్రహం కలవాడు కనుక, తాను చేయటం లేదని తెలిసికొని నవద్వారాలతో కూడిన దేహంలో సుఖంగా వున్నాడు.

న కర్తృత్వం న కర్మాణి లోకస్య సృజతి ప్రభుః।
న కర్మఫలసంయోగం స్వభావస్తు ప్రవర్తతే॥ **14**

ప్రభువైన పరమాత్మ, జీవులకు కర్తృత్వాన్ని కానీ, కర్మలను కానీ, ఇవ్వటం లేదు. కర్మఫలాలతో సంయోగాన్ని కూడా ఇవ్వటం లేదు. ఆ విషయంలో ఆయనకు ఎటువంటి సంబంధమూ లేదు. ఆయా జీవికి సంబంధించిన జన్మస్వభావము అనగా ప్రకృతి పని చేసి, కర్మను, కర్మఫలాన్ని యిస్తోంది. అనగా ఎవరి కర్మకు వారే బాధ్యులు.

**నాదత్తే కస్యచిత్ పాపం న చైవ సుకృతం విభుః।**
**అజ్ఞానేనావృతం జ్ఞానం తేన ముహ్యంతి జంతవః।।15**

విభువైన పరమాత్మ ఎవరి పాపాన్ని కానీ, పుణ్యాన్ని కానీ, తీసుకోవటం లేదు. అజ్ఞానంతో జ్ఞానం కప్పివేయబడింది. అందువల్ల జీవులు మోహాన్ని పొందుతున్నారు. అన్ని అనర్థాలకూ మూలం అజ్ఞానం.

**జ్ఞానేన తు తదజ్ఞానం యేషాం నాశితమాత్మనః।**
**తేషామాదిత్యవత్ జ్ఞానం ప్రకాశయతి తత్పరమ్।।16**

ఎవరికి, ఆత్మకు సంబంధించిన అజ్ఞానం తొలగిపోతుందో, వారి జ్ఞానం సూర్యుడి లాగా ఆత్మవస్తువును ప్రకాశింప చేస్తోంది.

**తద్బుద్ధయస్తదాత్మానః తన్నిష్ఠాస్తత్పరాయణాః।**
**గచ్ఛంత్య పునరావృత్తిం జ్ఞాననిర్ధూతకల్మషాః।। 17**

అంతా భగవన్మయంగా భావిస్తూ ఆ పరమాత్మ మీదే మనస్సును, బుద్ధిని నిలిపినవాళ్ళు; ఆ పరమాత్మ మీదే నిష్ఠ, ఆసక్తి కలిగినవాళ్ళు, జ్ఞానంతో పాపాలను నశింపచేసుకొని పునరావృత్తిరహితమైన పరమగతిని పొందుతారు.

**విద్యావినయసంపన్నే బ్రాహ్మణే గవి హస్తిని।**
**శుని చైవ శ్వపాకే చ పండితా స్సమదర్శినః।। 18**

విద్యా వినయాలు గల బ్రహ్మజ్ఞాని లోనూ, గోవు లోనూ, ఏనుగు లోనూ, కుక్క లోనూ, కుక్క మాంసం తినే అల్పుడి లోనూ కూడా, సమంగా వ్యాపించి వున్న పరబ్రహ్మను పండితులు దర్శిస్తూ వుంటారు.

**ఇహైవ తైర్జితః సర్గో యేషాం సామ్యే స్థితం మనః।**
**నిర్దోషం హి సమం బ్రహ్మ తస్మాద్ బ్రహ్మణి తే స్థితాః।।19**

సర్వభూతాలను సమభావంతో దర్శించేవారు జీవించి వుండగానే జననమరణరూపమైన ఈ సంసారాన్ని

జయించిన వారవుతున్నారు. నిర్దోషమైన బ్రహ్మము సర్వత్రా సమంగా వుంటుంది. కనుక సమబుద్ధి కలిగిన జ్ఞానులు బ్రహ్మంలోనే నిలిచివుంటారు.

**న ప్రహృష్యేత్ ప్రియం ప్రాప్య**
**నోద్విజేత్ ప్రాప్య చాప్రియమ్।**
**స్థిరబుద్ధిరసమ్మూఢో**
**బ్రహ్మవిద్బ్రహ్మణి స్థితః।। 20**

స్థిరమైన బుద్ధి కలవాడు, మోహం లేనివాడు అయిన బ్రహ్మవేత్త ప్రియమైనది లభించినప్పుడు సంతోషించడు, అప్రియమైనది సంభవించినప్పుడు విచారించడు. నిరంతరం బ్రహ్మతత్పరుడై వుంటాడు.

**బాహ్యస్పర్శేష్వసక్తాత్మా విందత్యాత్మని యత్సుఖమ్।**
**స బ్రహ్మయోగయుక్తాత్మా సుఖమక్షయమశ్నుతే।।21**

ప్రాపంచిక విషయ సుఖాల మీద ఆసక్తి లేనివాడు ఆత్మ సుఖాన్ని పొందుతాడు.

బ్రహ్మనిష్ఠ కలిగిన అలాంటి యోగి అనంతమైన ఆనందాన్ని పొందుతాడు.

**యే హి సంస్పర్శజా భోగా దుఃఖయోనయ ఏవ తే।**
**అద్యంతవంతః కౌంతేయ! న తేషు రమతే బుధః।।22**

అర్జునా! విషయేంద్రియ సంయోగం వలన బాహ్యసుఖాలన్నీ దుఃఖహేతువులే. అద్యంతాలు కల అనగా అనిత్యాలైన ఆ సుఖాలను వివేకి ఆశించడు.

**శక్నోతీహైవ యః సోఢుం ప్రాక్శరీరవిమోక్షణాత్।**
**కామక్రోధోద్భవం వేగం స యుక్తః స సుఖీ నరః।।23**

ఎవరైతే ఈ శరీరం ఉండగానే, కామక్రోధాదుల వలన కలిగే ఉద్రేకాలను అదుపులో ఉంచుకోగలుగుతున్నాడో అతడే యోగి, అతడే సుఖవంతుడు.

**యోఽంతఃసుఖోఽంతరారామః తథాఽంతర్జ్యోతిరేవ యః।**
**స యోగీ బ్రహ్మనిర్వాణం బ్రహ్మభూతోఽధిగచ్ఛతి॥24**

ఆత్మలోనే ఆనందిస్తూ, ఆత్మలోనే క్రీడిస్తూ, ఆత్మలోనే ప్రకాశిస్తూ వుండే యోగి బ్రహ్మస్వరూపుడై బ్రహ్మానందాన్ని పొందుతాడు.

**లభంతే బ్రహ్మనిర్వాణమ్ ఋషయః క్షీణకల్మషాః।**
**ఛిన్నద్వైధా యతాత్మానః సర్వభూతహితే రతాః॥25**

సమస్త భూతాలను తమవలే చూసేవారు, పాపాలను నశింపచేసుకొన్నవారు, సంశయాలను పోగొట్టుకున్నవారు, నిశ్చలమైన మనస్సు కలవారు అయిన ఋషులు మోక్షాన్ని పొందుతున్నారు.

**కామక్రోధవియుక్తానాం యతీనాం యతచేతసామ్।**
**అభితో బ్రహ్మనిర్వాణం వర్తతే విదితాత్మనామ్॥ 26**

క్రామక్రోధాలను విడిచినవారు, మనస్సును జయించినవారు, ఆత్మజ్ఞానసంపన్నులు అయిన యతులకు అంతటా బ్రహ్మనిర్వాణ స్థితే గోచరిస్తుంది.

**స్పర్శాన్కృత్వా బహిర్బాహ్యాన్ చక్షుశ్చైవాంతరే భ్రువోః।**
**ప్రాణాపానౌ సమౌ కృత్వా నాసాభ్యంతరచారిణౌ।।27**

**యతేంద్రియ మనోబుద్ధి ర్మునిర్మోక్షపరాయణః।**
**విగతేచ్ఛా భయక్రోధో య స్సదా ముక్త ఏవ సః।।28**

బాహ్య విషయాల మీద ఆలోచనలను అరికట్టి, దృష్టిని భ్రూమధ్యంలో నిలిపి, ముక్కులోపల సంచరించే ప్రాణ, అపాన వాయువులను సమానం చేసి, ఇంద్రియాలను నిగ్రహించి, భయ క్రోధాదులను వదిలి, దేనియందు ఆసక్తిలేక, మోక్షాన్నే పరమగతిగా చేసికొన్న ఋషి ఎప్పుడూ ముక్తుడే.

**భోక్తారం యజ్ఞ తపసాం**

**సర్వలోక మహేశ్వరమ్।**

**సుహృదం సర్వభూతానాం**

**జ్ఞాత్వా మాం శాంతి మృచ్ఛతి॥ 29**

అర్జునా! ఎవరైతే నన్ను యజ్ఞాలకు, తపస్సులకు భోక్తగానూ, అన్ని లోకాలకు మహేశ్వరుడిగానూ, ప్రాణులందరకూ మిత్రుడిగానూ, తెలుసుకుంటారో, వారు శాంతిని పొందుతారు.

*ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు*

*బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున*

*సంవాదే కర్మసన్న్యాసయోగో నామ*

*పంచమోఽధ్యాయః॥*

# శ్రీమద్భగవద్గీతా
# అథ షష్ఠోఽధ్యాయః
# ఆత్మసంయమయోగః

*శ్రీ భగవానువాచ:*

**అనాశ్రితః కర్మఫలం కార్యం కర్మ కరోతియః।**
**స సన్న్యాసీ చ యోగీ చ న నిరగ్నిర్నచాక్రియః।। 1**

*శ్రీకృష్ణ భగవానుడు పలికాడు:*

చేయవలసిన కర్మను, దాని ఫలాన్ని కోరకుండా ఎవరు చేస్తున్నారో, అతడే సంన్యాసి. అతడే యోగి. అంతే గానీ యజ్ఞాలు చేయనంత మాత్రాన, ఇతర కర్మలు చేయనంత మాత్రాన, అతడు సంన్యాసి గానీ, యోగి గానీ కాజాలడు.

(అంటే తప్పించుకు తిరుగుతూ, కర్మల విషయంలో చెప్పిన విషయాన్ని సరిగ్గా అర్థం చేసుకోక, దైవిక కర్మలను మాత్రమే విడిచి పెట్టేవాడు శ్రేష్ఠుడు కాడు. జ్ఞానంతో కర్మత్యాగం చేసినవాడే శ్రేష్ఠుడు.)

**యం సన్న్యాసమితి ప్రాహుః యోగం తం విద్ధి పాండవ!।**
**న హ్యసన్న్యస్త సంకల్పో యోగీ భవతి కశ్చన।। 2**

అర్జునా! దేనిని సంన్యాసం అంటున్నారో, దాన్నే యోగమని కూడా తెలుసుకో. ఎందుకంటే సంకల్పాలను వదిలిపెట్టని వాళ్ళెవరూ యోగులు కాలేరు.

**ఆరురుక్షోర్మునేర్యోగం కర్మ కారణముచ్యతే।**
**యోగారూఢస్య తస్యైవ శమః కారణముచ్యతే।। 3**

మోక్షమును పొందుటకు ముముక్షువుకు నిష్కామకర్మమే మార్గము. మోక్షమును పొందినవాడికి శాంతియే కారణము.

**యదా హి నేంద్రియార్థేషు న కర్మస్వనుషజ్జతే।**
**సర్వసంకల్పసన్న్యాసీ యోగారూఢస్తదోచ్యతే।। 4**

విషయవస్తువులమీద, కర్మల మీద ఆసక్తి లేకుండా సర్వ సంకల్పాలను విడిచిపెట్టినవాడిని యోగారూఢుడు అంటారు.

**ఉద్ధరేదాత్మనాఽఽత్మానం నాత్మానమవసాదయేత్।**
**ఆత్మైవ హ్యాత్మనో బంధుః ఆత్మైవ రిపురాత్మనః।। 5**

ఎన్ని విన్నా, ఎన్ని చదివినా, సాధన చాలా అవసరం. సాధనతో తనను తనే ఉన్నతదశకు చేర్చుకోవాలి. అనగా యోగారూఢ స్థితికి చేర్చుకోవాలి. అంతేగానీ తనను తాను పతనం చేసుకోకూడదు. ఎందుకంటే తనకు తానే బంధువు. తనకు తానే శత్రువు.

**బంధురాత్మాఽత్మనస్తస్య యేనాత్మైవాత్మనా జితః।**
**అనాత్మనస్తు శత్రుత్వే వర్తేతాత్మైవ శత్రువత్॥ 6**

ఎవడి ఇంద్రియములు మనస్సుతో జయింపబడినవో అవి అతడికి బంధువుల వలె ఉద్ధరించును. ఎవడి ఇంద్రియములు జయింపబడలేదో అవి అతనిని శత్రువులవలె సాధించును

**జితాత్మనః ప్రశాంతస్య పరమాత్మా సమాహితః।**
**శీతోష్ణసుఖదుఃఖేషు తథా మానావమానయోః॥ 7**

శీతోష్ణాలు, సుఖదుఃఖాలు, మానావమానాలు మొదలైన ద్వంద్వాలకు చలించని, ఆత్మను స్వాధీనం చేసుకున్న పురుషుడి జ్ఞానంలో పరమాత్మ చక్కగా స్థితుడై వుంటాడు.

**జ్ఞానవిజ్ఞానతృప్తాత్మా కూటస్థో విజితేంద్రియః।**
**యుక్త ఇత్యుచ్యతే యోగీ సమలోష్టాశ్మ కాంచనః॥8**

శాస్త్రజ్ఞానం, అనుభవ జ్ఞానం కలిగి, ఇంద్రియాలను జయించినవాడు, మట్టిని, బంగారాన్ని సమంగా చూసేవాడు యోగి అని చెప్పబడతాడు.

**సుహృన్మిత్రార్యుదాసీన-మధ్యస్థద్వేష్యబంధుషు।।**
**సాధుష్వపి చ పాపేషు సమబుద్ధి ర్విశిష్యతే।। 9**

మంచివాళ్ళు, స్నేహితులు, శత్రువులు, ఉదాసీనులు, ద్వేషింపదగినవారు, బంధువులు, సాధువులు, పాపులు-అందరిపట్ల సమభావంతో ఉన్నవాడు విశిష్టుడు.

**యోగీ యుంజీత సతతమ్ ఆత్మానం రహసి స్థితః।**
**ఏకాకీ యతచిత్తాత్మా నిరాశీరపరిగ్రహః।। 10**

(యోగాభ్యాస క్రమాన్ని తెలుపుతున్నారు.)

ఏకాంతస్థలంలో ఒంటరిగా వుండి; మనస్సును, ఇంద్రియాలను నిగ్రహించి; ఆశలను వదిలి, దేనినీ పరిగ్రహించకుండా వుంటూ; మనస్సును ఆత్మలో లయం చేయాలి

శుచౌ దేశే ప్రతిష్ఠాప్య స్థిరమాసనమాత్మనః।
నాత్యుచ్ఛ్రితం నాతినీచం చైలాజినకుశోత్తరమ్।। 11

తత్రైకాగ్రం మనః కృత్వా యతచిత్తేంద్రియక్రియః।
ఉపవిశ్యాసనే యుంజ్యాత్ యోగమాత్మ విశుద్ధయే।।12

పరిశుభ్రమైన ప్రదేశంలో మరీ ఎత్తు కానిది, మరీ పొట్టిది కానిది అయిన ఆసనంపై వస్త్రము, కృష్ణాజినము, దర్భలు, వీటిని ఒకదానిపై ఒకటి పరిచి కూర్చొని చిత్తవృత్తిని, ఇంద్రియ వృత్తిని నిగ్రహించి, ఆత్మవిశుద్ధి కోసమే యోగం చేయాలి.

సమం కాయశిరోగ్రీవం ధారయన్నచలం స్థిరః।
సంప్రేక్ష్య నాసికాగ్రం స్వం దిశశ్చానవలోకయన్।।13

ప్రశాంతాత్మా విగతభీః బ్రహ్మచారివ్రతే స్థితః।
మనః సంయమ్య మచ్చిత్తో యుక్త ఆసీత మత్పరః।।14

శరీరము, కంఠం, శిరస్సు నిటారుగా, కదలకుండా స్థిరంగా వుంచి కూర్చుని, దిక్కులు చూడకుండా, ముక్కు కొన మీద దృష్టి నిలిపి, భయాన్నివదిలి, నిశ్చలంగా, స్థిరంగా వుండి, బ్రహ్మచర్యవ్రతం అవలంబించి, ఇంద్రియాలను మనస్సును అంతర్ముఖంచేసి ప్రశాంత హృదయంతో నా మీదే చిత్తం నిలిపి, నన్ను పొందాలనే లక్ష్యంతో ధ్యానం చేయాలి.

**యుంజన్నేవం సదాఽఽత్మానం యోగీ నియతమానసః।**
**శాంతిం నిర్వాణపరమాం మత్సంస్థామధిగచ్ఛతి।।15**

మనస్సును నిగ్రహించిన యోగి మనస్సును ఎల్లప్పుడూ ఆత్మధ్యానంలో నిలిపి నాలో వున్న మోక్షప్రదమైన పరమశాంతిని పొందుతున్నాడు.

**నాత్యశ్నతస్తు యోగోఽస్తి న చైకాంతమనశ్నతః।**
**న చాతిస్వప్నశీలస్య జాగ్రతో నైవ చార్జున!।। 16**

అర్జునా! యోగాభ్యాసకుడు ఎక్కువగా తినరాదు, అసలు తినకుండాను ఉండరాదు. ఎక్కువ నిద్రపోరాదు, ఎప్పుడూ మెలకువగానూ ఉండరాదు.

**యుక్తాహారవిహారస్య యుక్త చేష్టస్య కర్మసు!।**
**యుక్తస్వప్నావబోధస్య యోగో భవతి దుఃఖహా।।17**

ఎవరికైతే ఆహారము, విహారము, కర్మలు, నిద్ర, మెలకువ, అనేవి సరి అయిన పరిమాణంలో ఉంటాయో, అటువంటివారికే యోగము దుఃఖాలను పోగొడుతుంది. (యోగం చేస్తున్నానని స్వేచ్ఛగా ఉండేందుకు వీలులేదు. నిరంతరంగా యోగాన్ని నియమబద్ధంగా సాధన చేయాలి.)

**యదా వినియతం చిత్త మాత్మన్యేవావతిష్ఠతే।**
**నిస్స్పృహః సర్వకామేభ్యో యుక్త ఇత్యుచ్యతే తదా।।18**

సర్వ వాంఛలను విసర్జించి, మనస్సును నిగ్రహించి ఆత్మమీదే నిశ్చలంగా నిలిపినవాడిని యోగసిద్ధుడు అని చెపుతారు.

**యథా దీపో నివాతస్థో నేంగతే సోపమా స్మృతా।**
**యోగినో యతచిత్తస్య యుంజతో యోగమాత్మనః।।19**

గాలికదలని చోట ఎలాగైతే దీపము నిటారుగా, కదలకుండా ఉంటుందో, ఆత్మయోగంలో ఉన్న యోగి మనస్సు కూడా కదలకుండా ఉంటుంది.

**యత్రోపరమతే చిత్తం నిరుద్ధం యోగసేవయా।**
**యత్ర చైవాత్మనాఽఽత్మానంపశ్యన్నాత్మని తుష్యతి।।20**

ఏ స్థితిలో మనస్సు బాహ్యదృష్టికి దూరమై, శాంతిని పొందుతుందో, యోగి ఎక్కడ తనలో తాను ఆత్మస్వరూపాన్ని చూస్తూ ఆనందిస్తున్నాడో-

**సుఖమాత్యంతికం యత్తద్బుద్ధిగ్రాహ్యమతీంద్రియమ్।**
**వేత్తి యత్ర న చైవాయం స్థితశ్చలతి తత్త్వతః।। 21**

ఇంద్రియాలకు అందనిది, బుద్ధికి మాత్రమే గోచరమయ్యేది, అనంతమైనది అయిన ఆత్మసుఖాన్ని, యోగి, ఎక్కడ వుండి అనుభవిస్తూ, దాని నుండి చలించకుండా వుంటాడో

**యం లబ్ధ్వా చాపరం లాభం మన్యతే నాధికం తతః।**
**యస్మిన్ స్థితో న దుఃఖేన గురుణాఽపి విచాల్యతే।।22**

దేనిని పొందిన తర్వాత, దానికి మించిన లాభం వేరేదీ లేదని భావిస్తాడో, ఏ స్థితిలో స్థిరంగా నిలిచి దుర్భర దుస్సహమైన కష్టాలకు కూడా చలించడో

**తం విద్యాద్దుఃఖసంయోగవియోగం యోగసంజ్ఞితమ్।**
**స నిశ్చయేన యోక్తవ్యో యోగోఽనిర్విణ్ణచేతసా।।23**

దుఃఖస్పర్శలేని అటువంటి స్థితికి యోగమని పేరు. నిర్విచారమైన మనస్సుతో, పట్టుదలతో ఆ యోగాన్ని సాధించాలి.

**సంకల్పప్రభవాన్ కామాన్ త్యక్త్వా సర్వానశేషతః।**
**మనసైవేంద్రియగ్రామం వినియమ్య సమంతతః।।24**

సంకల్పం వల్ల కలిగే సకల వాంఛలను సంపూర్ణంగా వదిలివేయాలి. మనస్సును సాధనంగా చేసుకొని ఇంద్రియాలను విషయాల నుండి నిగ్రహించాలి.

**శనైః శనైరుపరమేత్ బుద్ధ్యా ధృతిగృహీతయా।**
**ఆత్మసంస్థం మనః కృత్వా న కించదపి చింతయేత్।।25**

ధైర్యంతో కూడిన బుద్ధితో మనస్సును క్రమంగా బాహ్యవిషయాల నుంచి మళ్ళించి ఆత్మ మీద నిలిపి శాంతిని పొందాలి. ఏ ఇతర చింతనలు చేయకూడదు.

**యతో యతో నిశ్చరతి మనశ్చంచల మస్థిరమ్।**
**తతస్తతో నియమ్యైతత్ ఆత్మన్యేవ వశం నయేత్॥26**

చంచలము, అస్థిరము అయిన మనస్సు, వేటివల్ల మాటిమాటికీ బయటకు పోతూ వుంటుందో, వాటినుండి మనస్సును నిగ్రహించి, ఆత్మ విషయంలోనూ (భగవంతుడి విషయంలోనూ) వుంచి, స్వాధీనం చేసుకుంటూ వుండాలి. (ఇది కొన్ని ఏళ్ళు సాధన చేయగా నిదానంగా సిద్ధించవచ్చు)

**ప్రశాంతమనసం హ్యేనం యోగినం సుఖముత్తమమ్।**
**ఉపైతి శాంతరజసం బ్రహ్మభూత మకల్మషమ్॥27**

రజోగుణం శమించినవాడు, దోషరహితుడు, ప్రశాంతమైన మనస్సు కలవాడు, బ్రహ్మస్వరూపుడు అయిన యోగికి పరమసుఖం లభిస్తుంది.

**యుంజన్నేవం సదాఽఽత్మానం యోగీ విగతకల్మషః।**
**సుఖేన బ్రహ్మసంస్పర్శమ్ అత్యంతం సుఖమశ్నుతే॥28**

పూర్వం చెప్పిన విధంగా తన మనస్సును నిరంతరం ఆత్మయందే లగ్నం చేసి, పాపరహితుడైన యోగి, అన్నింటికన్నా ఉత్తమమైన సుఖాన్ని సులభంగా పొందుతాడు.

**సర్వభూతస్థమాత్మానం సర్వభూతాని చాత్మని।**
**ఈక్షతే యోగయుక్తాత్మా సర్వత్ర సమదర్శనః।। 29**

అన్నిటిలోనూ సమంగా వుండే బ్రహ్మను దర్శించే శీలంగల యోగి తన ఆత్మను అన్ని భూతాలలోనూ, అన్ని భూతాలను తన ఆత్మలోనూ చూస్తాడు. (ఈ స్థితిని సాధించాలి.)

**యో మాం పశ్యతి సర్వత్ర సర్వం చ మయి పశ్యతి।**
**తస్యాహం న ప్రణశ్యామి స చ మే న ప్రణశ్యతి।।30**

సర్వభూతాలలో నన్ను, నాలో సర్వభూతాలను ఎవడు చూస్తాడో వాడికి నేను వేరుగా లేను. వాడు నాకు వేరుగా లేడు.

**సర్వభూతస్థితం యో మాం భజత్యేకత్వమాస్థితః।**
**సర్వథా వర్తమానోఽపి స యోగీ మయి వర్తతే।। 31**

సర్వభూతాలలోను వున్న నన్ను భేదభావం లేకుండా ఎవడు సేవిస్తాడో ఆ యోగి ఎలా ప్రవర్తించినా నాయందు వున్నవాడే.

**ఆత్మౌపమ్యేన సర్వత్ర సమం పశ్యతి యోఽర్జున!।**
**సుఖం వా యది వా దుఃఖం స యోగీ పరమో మతః।।32**

అర్జునా! సమస్త జీవుల సుఖదుఃఖాలను తన సుఖదుఃఖాలుగా ఎవడు చూస్తాడో ఆ యోగి, శ్రేష్ఠుడు.

***అర్జున ఉవాచ:***

**యోఽయం యోగస్త్వయా ప్రోక్తః**
**సామ్యేన మధుసూదన!।**
**ఏతస్యాహం న పశ్యామి**
**చంచలత్వాత్ స్థితిం స్థిరామ్।। 33**

**అర్జునుడన్నాడు :**

కృష్ణా! మనస్సు నిలకడలేనిది కావడం వలన, నువ్వు ఉపదేశించిన ఈ ఆత్మసంయమ యోగం స్థిరంగా నిలుస్తుందని నాకు అనిపించటం లేదు. దీనిని తెలుసుకోలేకపోతున్నాను.

**చంచలం హి మనః కృష్ణ! ప్రమాథి బలవద్దృఢమ్।**
**తస్యాహం నిగ్రహం మన్యే వాయోరివ సుదుష్కరమ్।।34**

కృష్ణా! చంచలము, బలవత్తరము, సంక్షోభకరము అయిన మనస్సును నిగ్రహించడం, గాలిని నిరోధించడంలా దుష్కరమని నేను భావిస్తున్నాను.

***శ్రీ భగవానువాచ:***

**అసంశయం మహాబాహో! మనో దుర్నిగ్రహం చలమ్।**
**అభ్యాసేన తు కౌంతేయ! వైరాగ్యేణ చ గృహ్యతే।।35**

ఓ మహాబాహూ! అర్జునా! మనస్సును నిగ్రహించడం చాలా కష్టం. మనస్సు చంచలమైనది అనే విషయంలో సందేహమే లేదు. అయితే అభ్యాసంతోనూ, వైరాగ్యంతోనూ, మనస్సును స్వాధీనం చేసుకోవచ్చు. (మనోనిగ్రహం సాధ్యం కానిది కాదు. అభ్యాసం అంటే ఒక చిత్తభూమిలో ఒకే విధమైన చిత్తవృత్తిని ఆవృత్తి చేస్తూ వుండటం, తిప్పుతూ వుండటం. వైరాగ్యమంటే ఈ లోకంలోనూ, పరలోకంలోనూ కనిపించీ, కనిపించని భోగాలలో దోషాన్ని చూడటాన్ని అభ్యసించి, భోగం కావాలి అనే కోరికను వదిలివేయటం.)

**అసంయతాత్మనా యోగో దుష్ప్రాప ఇతి మే మతిః।**
**వశ్యాత్మనా తు యతతా శక్యోఽవాప్తుముపాయతః॥36**

ఆత్మనిగ్రహం లేనివాడికి యోగం సిద్ధించడం కష్టమని నా అభిప్రాయం. చిత్తం స్వాధీనంలో ఉన్నవాడు ప్రయత్నిస్తే ఉపాయంతో సాధించవచ్చు.

**అర్జున ఉవాచ:**

**అయతిః శ్రద్ధయోపేతో యోగా చ్చలిత మానసః।**
**అప్రాప్య యోగసంసిద్ధిం కాం గతిం కృష్ణ! గచ్ఛతి।।37**

అర్జునుడన్నాడు :

కృష్ణా! యోగవిషయంలో శ్రద్ధ మాత్రం వుండి, ప్రయత్నం (సాధన) లేకుండా వుండేవాడి మనస్సు, యోగాన్ని వదిలి, ఇతర విషయాలవైపు మళ్ళితే, వాడికి యోగసిద్ధి లభించదు. అటువంటి వాడికి గతి ఏమిటి?

**కచ్చిన్నో భయవిభ్రష్టః ఛిన్నా భ్రమివ నశ్యతి।**
**అప్రతిష్ఠో మహాబాహో! విమూఢో బ్రహ్మణః పథి।।38**

మోక్షసాధనా మార్గంలో నిలకడలేనివాడు ఇహపరాలు రెంటికి భ్రష్టుడై చెదిరిన మేఘంలా అధోగతిపాలుకాడా?

**ఏతన్మే సంశయం కృష్ణ! ఛేత్తు మర్హస్యశేషతః।**
**త్వదన్యః సంశయస్యాస్య ఛేత్తా న హ్యుపపద్యతే।।39**

కృష్ణా! ఈ సంశయాన్ని నీవే తీర్చాలి. దీనిని సంపూర్ణంగా నివృత్తి చేయటానికి నువ్వే సమర్థుడివి. నిన్ను మించి వేరెవ్వరూ లేరు.

*శ్రీ భగవానువాచ:*

**పార్థ! నైవేహ నాముత్ర వినాశస్తస్య విద్యతే।**
**న హి కల్యాణకృత్ కశ్చిత్ దుర్గతిం తాత! గచ్ఛతి।।40**

**శ్రీకృష్ణ భగవానుడు పలికాడు:**

పార్థా! ఈ లోకంలో కానీ, పరలోకంలో కానీ, అటువంటి వాడికి వినాశం లేదు. నాయనా! అర్జునా! మంచిపనులు చేసిన వారెవరూ దుర్గతిని పొందరు.

(యోగాభ్యాసము ప్రారంభించి, నిలకడ లేక ఆ లక్ష్యాన్ని చేరకుండానే మరణించినప్పటికీ అటువంటి వారికి ఏవిధమైన దుర్గతి కలుగదనీ, మంచిపని చేసేవారికి ఎప్పుడూ సద్గతే కలుగుతుందనీ భగవంతుడు అభయమిచ్చాడు.)

**ప్రాప్య పుణ్యకృతాం లోకాన్ నుషిత్వా శాశ్వతీః సమాః।**
**శుచీనాం శ్రీమతాం గేహే యోగభ్రష్టోఽభిజాయతే।।41**

యోగభ్రష్టుడు ఉత్తమ లోకాలను పొంది, చిరకాలం అక్కడ భోగాలను అనుభవించి, అనంతరం

ఆచారము, ఐశ్వర్యము కలవారి ఇంట్లో జన్మిస్తాడు.

**అథవా యోగినామేవ కులే భవతి ధీమతామ్।**
**ఏతద్ధి దుర్లభతరం లోకే జన్మ యదీదృశమ్।। 42**

లేదా బుద్ధిమంతులైన యోగుల వంశంలో జన్మిస్తాడు. అలాంటి జన్మ యీ లోకంలో యెంతో దుర్లభము.

**తత్ర తం బుద్ధిసంయోగం లభతే పౌర్వదేహికమ్।**
**యతతే చ తతో భూయః సంసిద్ధౌ కురునందన।।43**

అర్జునా! అలా యోగుల కులంలో పుట్టినవాడు పూర్వ సంస్కార విశేషమైన యోగబుద్ధిని పొంది, ఆ స్థాయి నుండి తిరిగి సంపూర్ణయోగసిద్ధికి మరింత ప్రయత్నిస్తాడు.

**పూర్వాభ్యాసేన తేనైవ హ్రియతే హ్యవశోఽపి సః।**
**జిజ్ఞాసురపి యోగస్య శబ్దబ్రహ్మాతివర్తతే।। 44**

పూర్వజన్మలో చేసిన అభ్యాసాలు అతడ్ని బలంగా లాగి వేస్తాయి. యోగంయొక్క స్వరూపాన్ని తెలుసుకోవాలనే జిజ్ఞాస వున్నా చాలు, అటువంటివారు వేదోక్త కర్మానుష్ఠాన ఫలాన్ని అతిక్రమించి పైకి పోతారు.

**ప్రయత్నాద్యతమానస్తు యోగీ సంశుద్ధకిల్బిషః।**
**అనేకజన్మ సంసిద్ధః తతో యాతి పరాం గతిమ్।। 45**

పట్టుదలతో, దీక్షతో ప్రయత్నించే యోగి పాపాల నుండి విముక్తుడై, అనేక జన్మల నుండి చేస్తున్న అభ్యాసం చేత యోగసిద్ధిని పొంది, పరమగతియైన మోక్షాన్ని చేరుకుంటాడు.

**తపస్విభ్యోఽధికో యోగీ జ్ఞానిభ్యోఽపి మతోఽధికః।**
**కర్మిభ్యశ్చాధికో యోగీ తస్మాద్యోగీ భవార్జున!।। 46**

అర్జునా! తపస్వుల కన్నా, శాస్త్రజ్ఞానుల కన్నా, కర్మాచరణం చేసేవారి కన్నా, యోగి శ్రేష్ఠుడు. కనుక నువ్వు కూడా యోగివి (ఆత్మసంయమ యోగి) కా!

**యోగినామపి సర్వేషాం మద్గతేనాంతరాత్మనా!**
**శ్రద్ధావాన్ భజతే యో మాం స మే యుక్తతమో మతః॥47**

ఎవరైతే నాయందే లగ్నమైన అంతరాత్మతో కూడినవారై, శ్రద్ధకలవారై నన్ను భజిస్తారో, వారే యోగులందరిలోకీ శ్రేష్ఠులైన యోగులని నా అభిమతము.

**ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు**
**బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున**
**సంవాదే ఆత్మసంయమయోగో నామ**
**షష్ఠోఽధ్యాయః**

# శ్రీమద్భగవద్గీతా
# అథ సప్తమోఽధ్యాయః
# జ్ఞానవిజ్ఞానయోగః

*శ్రీభగవానువాచ:*

**మయ్యాసక్తమనాః పార్థ! యోగం యుంజన్ మదాశ్రయః।**
**అసంశయం సమగ్రం మాం యథా జ్ఞాస్యసి తచ్ఛృణు॥1**

*శ్రీకృష్ణ భగవానుడు పలికాడు:*

అర్జునా! మనస్సును నా మీదే లగ్నం చేసి, నన్నే ఆశ్రయించి, యోగాన్ని అభ్యసిస్తూ, సంశయాలకు తావు లేకుండా సమగ్రంగా నన్ను ఎలా తెలుకోగలవో వివరిస్తాను, విను.

**జ్ఞానం తేఽహం సవిజ్ఞానమ్ ఇదం వక్ష్యామ్యశేషతః।**
**యద్జ్ఞాత్వా నేహ భూయోఽన్యత్ జ్ఞాతవ్య మవశిష్యతే॥2**

అర్జునా! నీకు విజ్ఞాన సహితంగా, బ్రహ్మజ్ఞానాన్ని గురించి సంపూర్ణంగా చెపుతాను. దీనిని తెలిసికొన్న తర్వాత ఇక ఈ జగత్తులో తెలుసికోవలసినది యేదీ వుండదు.

(ఆ జ్ఞానాన్ని సాధించినట్లేతే దానిలోనే సమస్త లౌకిక, వైదిక విద్యలు, భూత-భవిష్యద్-వర్తమానాలు, సమస్త మంత్ర తంత్రాలు ఇమిడివున్నాయి. కనుక ఇంక తెలుసుకోవలసినది ఏదీ వుండదు. పై తరగతి చదివినవాడికి కింది తరగతుల జ్ఞానం తెలిసేవిధంగా బ్రహ్మజ్ఞాని సర్వజ్ఞుడిగా వుంటాడు.)

**మనుష్యాణాం సహస్రేషు కశ్చిద్యతతి సిద్ధయే।**
**యతతామపి సిద్ధానాం కశ్చిన్మాం వేత్తి తత్త్వతః।। 3**

వేలమందిలో ఒక్కడే సిద్ధికోసం ప్రయత్నిస్తున్నాడు. అలా ప్రయత్నించే సిద్ధులలో

కూడా ఒక్కడు మాత్రమే నన్ను యథార్థంగా తెలుసుకో గలుగుతున్నాడు.

**భూమిరాపోఽనలో వాయుః ఖం మనో బుద్ధిరేవ చ।**
**అహంకార ఇతీయం మే భిన్నా ప్రకృతిరష్టధా॥ 4**

భూమి, జలము, అగ్ని, వాయువు, ఆకాశము (పంచభూతాలు) మరియు మనస్సు, బుద్ధి, అహంకారము అని నా ప్రకృతి ఎనిమిది విధాలుగా వున్నది.

**అపరేయ మితస్త్వన్యాం ప్రకృతిం విద్ధి మే పరామ్।**
**జీవభూతాం మహాబాహో! యయేదం ధార్యతే జగత్॥5**

అర్జునా! ఇప్పుడు చెప్పింది అపర ప్రకృతి. ఇది అల్పమైనది. ఇది గాక జీవరూపమై సంపూర్ణమైన ఈ జగత్తునంతా ధరించే మరొక ప్రకృతి వుంది. అది ‘పరాప్రకృతి’.

(భగవంతుడికి రెండు ప్రకృతులున్నాయి. చేతన ప్రకృతి, అచేతన లేక జడ ప్రకృతి. చేతన ప్రకృతినే జీవప్రకృతి అని, లక్ష్మి అని అంటారు. ఈ చేతన ప్రకృతే అచేతన ప్రకృతికి ఆధారం.)

**ఏతద్యోనీని భూతాని సర్వాణీత్యుపధారయ।**
**అహం కృత్స్నస్య జగతః ప్రభవః ప్రలయస్తథా॥ 6**

సమస్త భూతాలకు రెండు విధములైన ఈ చేతన, అచేతన ప్రకృతులే కారణము. నేనే ఈ సమస్త ప్రపంచము యొక్క ఉత్పత్తికి, వినాశానికి కారణభూతుడిగా ఉన్నానని గ్రహించు.

**మత్తః పరతరం నాన్యత్ కించిదస్తి ధనంజయ!।**
**మయి సర్వమిదం ప్రోతం సూత్రే మణిగణా ఇవ॥ 7**

ఓ ధనంజయా! నాకన్నా గొప్పదేదీ లేదు.
దారంలో గుచ్చిన రత్నాల లాగా, అంతా నాలోనే అనుస్యూతంగా, అనుగతంగా, కూర్చబడి వుంది.

**రసోఽహమప్సు కౌంతేయ! ప్రభాఽస్మి శశిసూర్యయోః।**
**ప్రణవః సర్వవేదేషు శబ్దః ఖే పౌరుషం నృషు॥ 8**

ఓ కౌంతేయా! నీటిలో రుచిని నేనే.
సూర్యచంద్రులలోని వెలుగును నేనే.
వేదాలన్నింటిలో ఓంకారాన్ని నేనే. ఆకాశంలో
వున్న శబ్దగుణాన్ని నేనే. పురుషులలోని
పౌరుషాన్ని నేనే.

**పుణ్యో గంధః పృథివ్యాం చ తేజశ్చాస్మి విభావసౌ।**
**జీవనం సర్వభూతేషు తపశ్చాస్మి తపస్విషు॥ 9**

పృథివిలో గంధాన్ని నేనే. అగ్నిలో వేడిని నేనే.
జీవులలో ప్రాణాన్ని నేనే. తాపసులలో తపస్సుని
నేనే.

**బీజం మాం సర్వభూతానాం విద్ధి పార్థ! సనాతనమ్।**
**బుద్ధిర్బుద్ధిమతామస్మి తేజస్తేజస్వినామహమ్॥10**

పార్థా! అన్ని భూతాలకూ సనాతనమైన మూలకారణాన్ని నేనే-అని తెలుసుకో. తెలివిగలవారిలో తెలివిని నేనే. తేజస్సుగలవారిలో తేజస్సును నేనే.

**బలం బలవతాం చాహం కామరాగవివర్జితమ్।**
**ధర్మావిరుద్ధో భూతేషు కామోఽస్మి భరతర్షభ।। 11**

ఓ భరతశ్రేష్ఠా! బలవంతులలోని కామ రాగ రహితమైన బలాన్ని నేను. సమస్త ప్రాణులలో ధర్మవిరుద్ధంకాని కామాన్ని నేను.

**యే చైవ సాత్త్వికా భావా రాజసా స్తామసాశ్చయే।**
**మత్త ఏవేతి తాన్ విద్ధి న త్వహం తేషు తే మయి।।12**

సాత్త్వికి, రాజసిక, తామసిక భావాలన్ని నావల్లనే కలుగుతున్నాయని గ్రహించు. అయితే నేను వాటిలో లేను. అవి నాలో వున్నాయి.

**త్రిభిర్గుణమయైర్భావైః ఏభిః సర్వమిదం జగత్**
**మోహితం నాభిజానాతి మామేభ్యః పరమవ్యయమ్॥13**

ఈ త్రిగుణాల వికార స్వభావాల చేత ఈ ప్రపంచం అంతా భ్రాంతిలో (మోహంలో) పడి వాటికి అతీతుడను, నాశరహితుడను అయిన నన్ను తెలుసుకోలేకపోతోంది.

**దైవీ హ్యేషా గుణమయీ మమ మాయా దురత్యయా।**
**మామేవ యే ప్రపద్యంతే మాయామేతాం తరంతి తే॥14**

గుణమయమైన నా ఈ దేవమాయను ఎవరూ దాటలేరు. అయితే నన్నే ఎవరు శరణు పొందుతారో, వారు ఈ మాయను దాటగలరు.

**న మాం దుష్కృతినో మూఢాః ప్రపద్యంతే నరాధమాః।**
**మాయయాఽపహృతజ్ఞానా ఆసురం భావమాశ్రితాః॥15**

పాపము చేయువారు, మూఢులు, మాయచే జ్ఞానము నశించినవారు, రాక్షస స్వభావాన్ని (గుణాలను) ఆశ్రయించువారు నన్ను పొందుట లేదు.

**చతుర్విధా భజంతే మాం జనాః సుకృతినోऽర్జున!**
**ఆర్తో జిజ్ఞాసురర్థార్థీ జ్ఞానీ చ భరతర్షభ!।। 16**

కష్టములో ఉన్నవాడు (ఆర్తుడు), కోరికలు కలవాడు (సంపత్తు మొదలైన), జిజ్ఞాసువు(మోక్షాపేక్ష కలవాడు), జ్ఞాని - ఈ నాల్గు రకముల వారు భగవంతుని సేవించుచున్నారు.

**తేషాం జ్ఞానీ నిత్యయుక్త ఏక భక్తిర్విశిష్యతే।**
**ప్రియో హి జ్ఞానినోऽత్యర్థమ్ అహం స చ మమ ప్రియః।।17**

ఆ నలుగురిలో, నిరంతరం నాయందే మనస్సు లగ్నం చేసి, భక్తితో నన్ను భజించే జ్ఞాని అత్యుత్తముడు. అటువంటి (వాస్తవమైన నా తత్త్వాన్ని గ్రహించిన)

జ్ఞానికి నేను ఎక్కువ ప్రియుడిని. అతడే నాకు కూడా మిక్కిలి ఇష్టుడు.

**ఉదారాః సర్వ ఏవైతే జ్ఞానీ త్వాత్మైవ మే మతమ్।**
**ఆస్థితః స హి యుక్తాత్మా మామేవానుత్తమాం గతిమ్।।18**

వీరందరు (పైన తెలిపిన నలుగురు) ఉత్తములే. కాని వారిలో జ్ఞాని సాక్షాత్ నేనే అని నా అభిప్రాయము. ఎందువలనంటే అతడు నాయందే చిత్తము స్థిరముగా ఉంచి నన్నే శ్రేష్ఠమైన గతిగా నిశ్చయించి ఆశ్రయించియున్నాడు.

**బహూనాం జన్మనామంతే జ్ఞానవాన్ మాం ప్రపద్యతే।**
**వాసుదేవః సర్వమితి స మహాత్మా సుదుర్లభః।। 19**

అనేక జన్మలైన తరువాత జ్ఞాని అయి, "వాసుదేవుడే సమస్తము" అని నన్ను చేరుతారు. అలా చేరగల మహాత్ముడు దొరకడం చాలా కష్టం.

**కామైః తైః తైః హృతజ్ఞానాః ప్రపద్యంతేఽన్యదేవతాః।**
**తం తం నియమమాస్థాయ ప్రకృత్యా నియతాః స్వయా॥20**

తమ తమ సహజ స్వభావాలకు లోనై, నానావిధాలైన కోరికల వలన జ్ఞానం హరించుకుపోగా, కొందరు ఆయా నియమాలను పాటిస్తూ ఇతర దేవతలను ఆరాధిస్తారు.

**యోయో యాంయాంతనుం భక్తః శ్రద్ధయాఽర్చితుమిచ్ఛతి।**
**తస్య తస్యాచలాం శ్రద్ధాం తామేవ విదధామ్యహమ్॥21**

ఏ భక్తుడు ఏ దేవతామూర్తని పూజించాలని కోరుతున్నాడో, అతడికి ఆ దేవతామూర్తి మీదే అచంచలమైన భక్తిశ్రద్ధలను నేను కలిగిస్తాను.

**స తయా శ్రద్ధయా యుక్తః తస్యారాధన మీహతే।**
**లభతే చ తతః కామాన్ మయైవ విహితాన్ హి తాన్॥22**

అతడు శ్రద్ధాభక్తులతో ఆ రూపాన్ని ఆరాధించి, నేను అనుగ్రహించే కోరికలను ఆ రూపం ద్వారా పొందుతున్నాడు.

**అంతవత్తు ఫలం తేషాం తద్భవత్యల్పమేధసామ్।**
**దేవాన్ దేవయజో యాంతి మద్భక్తా యాంతి మామపి।।23**

అల్పబుద్ధులైన వారు పొందే ఫలాలు అశాశ్వతాలు. అన్య దేవతలను అర్చించేవారు ఆ దేవతలనే చేరుకుంటారు. నా భక్తులు మాత్రం నన్ను పొందుతారు.

**అవ్యక్తం వ్యక్తిమాపన్నం మన్యంతే మామబుద్ధయః।**
**పరం భావమజానంతో మమావ్యయమనుత్తమమ్।।24**

శాశ్వతము, పరమశ్రేష్ఠము, ఇంద్రియాలకు అగోచరము అయిన నా స్వరూపాన్ని తెలుసుకోలేక, అవివేకులు నన్ను, జననమరణ చక్రాలలో పరిభ్రమించే సాధారణ మానవమాత్రునిగా తలుస్తారు.

**నాహం ప్రకాశః సర్వస్య యోగమాయా సమావృతః।**
**మూఢోఽయం నాభిజానాతి లోకో మామజమవ్యయమ్।। 25**

యోగమాయచేత కప్పబడిన నేను అందరికీ గోచరించను. ఈ మూఢలోకం నన్ను జన్మ, మృత్యువులు లేనివాడిగా తెలుసుకోలేక పోతోంది.

**వేదాహం సమతీతాని వర్తమానాని చార్జున!।**
**భవిష్యాణి చ భూతాని మాం తు వేద న కశ్చన।।26**

గతించిన జీవులు, ప్రస్తుతం వున్న జీవులు, ఇక ముందు జన్మించబోయే జీవులందరు నాకు తెలుసు. కాని ఏ ఒక్కడికీ నేను తెలియను.

**ఇచ్ఛాద్వేష సముత్థేన ద్వంద్వమోహేన భారత!।**
**సర్వభూతాని సమ్మోహం సర్గే యాంతి పరంతప!।।27**

పరంతపా! పుట్టుకతోనే సమస్తభూతాలు, రాగద్వేషాదులవల్ల కలిగే ద్వంద్వాల మోహంలో పడి అజ్ఞానంలో మునిగిపోతున్నాయి.

**యేషాం త్వంతగతం పాపం జనానాం పుణ్యకర్మణామ్।**
**తే ద్వంద్వమోహనిర్ముక్తా భజంతే మాం దృఢవ్రతాః।।28**

పుణ్యకర్మలు చేసి తమ సకల పాపాలను పోగొట్టుకున్నవారు, సుఖ దుఃఖరూపమైన మోహాలనుండి విముక్తులై, దృఢమైన దీక్షతో నన్ను కొలుస్తారు.

**జరామరణ మోక్షాయ మామాశ్రిత్య యతంతి యే**
**తే బ్రహ్మ తద్విదుః కృత్స్నమధ్యాత్మం కర్మ చాఖిలమ్।।**
**29**

జరామరణాల నుండి విముక్తులు కావాలని ఎవరు నన్ను ఆశ్రయించి సాధన చేస్తారో, వారు సంపూర్ణంగా

బ్రహ్మతత్త్వాన్ని, ఆత్మస్వరూపాన్ని, సమస్త కర్మలనూ గ్రహించగలుగుతారు.

**సాధిభూతాధిదైవం మాం సాధియజ్ఞం చ యే విదుః।**
**ప్రయాణకాలేఽపి చ మాం తే విదుర్యుక్తచేతసః॥30**

అధిభూతము, అధిదైవము, అధియజ్ఞములతో కూడిన నన్ను తెలిసికొన్నవారు, మనస్సును వశంలో ఉంచుకొని, అంత్యకాలంలో కూడ నన్ను మరచిపోరు.

**ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు**
**బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున**
**సంవాదే జ్ఞాన విజ్ఞానయోగోనామ సప్తమోఽధ్యాయః**

✡ ✡ ✡

# శ్రీమద్భగవద్గీతా
# అథ అష్టమోఽధ్యాయః
# అక్షర పరబ్రహ్మయోగః

**అర్జున ఉవాచ:**

**కిం తద్బ్రహ్మ కిమధ్యాత్మం కిం కర్మ పురుషోత్తమ!।**
**అధిభూతం చ కిం ప్రోక్తమ్ అధిదైవం కిముచ్యతే।। 1**

అర్జునుడన్నాడు :

పురుషోత్తమా! బ్రహ్మమంటే ఏమిటి? అధ్యాత్మమంటే ఏమిటి? కర్మ అంటే ఏది? అధిభూతము, అధిదైవము అంటే ఏమిటి?

**అధియజ్ఞః కథం కోఽత్ర దేహేఽస్మిన్ మధుసూదన!।**
**ప్రయాణకాలే చ కథం జ్ఞేయోఽసి నియతాత్మభిః।। 2**

మధుసూదనా! ఈ శరీరంలో అధియజ్ఞుడు ఎవరు? ఎలావుంటాడు? మనో నిగ్రహం కలవారికి అంత్యకాలంలో నువ్వెలా తెలియబడతావు?

*శ్రీభగవానువాచ-*

**అక్షరం బ్రహ్మ పరమం స్వభావోఽధ్యాత్మముచ్యతే।**
**భూతభావోద్భవకరో విసర్గః కర్మ సంజ్ఞితః।। 3**

**అధిభూతం క్షరో భావః పురుషశ్చాధిదైవతమ్।**
**అధియజ్ఞోఽహమేవాత్ర దేహే దేహభృతాం వర!।। 4**

*శ్రీకృష్ణ భగవానుడు పలికాడు:*

ఓ అర్జునా! పరమము, శాశ్వతము, నాశరహితము అయినదే బ్రహ్మము. ఆ అక్షర పదార్థం యొక్క స్వభావమే (జీవాత్మ) అధ్యాత్మము. సమస్త జీవరాశుల ఉత్పత్తికి కారణమైన త్యాగపూర్వమైన

యజ్ఞరూపమైన కార్యమే కర్మ. నశించిపోయే పదార్థమే అధిభూతము. విరాట్పురుషుడు లేక హిరణ్యగర్భుడే అధిదైవము. ఈ దేహంలో అంతర్యామిగా వున్న నేనే అధియజ్ఞుడిని.

(7వ అధ్యాయం చివరలో భగవానుడు ఈ విషయాలను ప్రస్తావించాడు. అందుకే అర్జునుడు వాటిని గురించి సమగ్రంగా తెలుసుకోవాలని కృష్ణుని ప్రశ్నించాడు.)

**అంతకాలే చ మామేవ స్మరన్ ముక్త్వా కలేవరమ్।**
**యః ప్రయాతి స మద్భావం యాతి నాస్త్యత్ర సంశయః।।5**

ఎవడు మరణకాలమందు కూడ నన్నే స్మరిస్తూ దేహాన్ని విడచుచున్నాడో అతడు నన్నే పొందుచున్నాడు. సంశయము లేదు.

**యం యం వాఽపి స్మరన్ భావం త్యజత్యంతే కలేవరమ్।**
**తం తమేవైతి కౌంతేయ! సదా తద్భావభావితః।। 6**

ఓ అర్జునా! జీవి, ఏ భావాన్ని ఎప్పుడూ భావన చేస్తూ, స్మరణ చేస్తూ, మరణకాలంలో కూడా దాన్నే స్మరిస్తూ, శరీరాన్ని వదిలిపెడతాడో, దాన్నే మళ్ళీ పై జన్మలో పొందుతాడు.

**తస్మాత్ సర్వేషు కాలేషు మామనుస్మర యుధ్య చ।**
**మయ్యర్పిత మనోబుద్ధిః మామేవైష్యస్యసంశయమ్।।7**

అందువల్ల సర్వకాల, సర్వావస్థలలోనూ నన్నే స్మరిస్తూ, యుద్ధం చేయి. నాయందే మనోబుద్ధులను అర్పిస్తే నన్నే చేరగలవు. ఇందులో సందేహం లేదు.

(అంత్యకాలంలో భగవత్ చింతన చేసేవారు పరమాత్మనే పొందుతారు అని వెనుక శ్లోకంలో చెప్పారు. అలా చేయగలిగే సంస్కారం రావటం

కోసం జీవితమంతా దైవస్మరణ చేస్తూ వుండాలని ఇక్కడ చెప్తున్నారు. అందుకే ఈ శ్లోకంలో 'ఎల్లకాలమందు' అన్నారు.)

**అభ్యాసయోగయుక్తేన చేతసా నాన్యగామినా।**
**పరమం పురుషం దివ్యం యాతి పార్థానుచింతయన్॥8**

అభ్యాసమనే యోగంతో కూడి, వేరే ధ్యాస లేక నిరంతరం పరమపురుషుడి చింతననే చేసేవాడు ఆయననే పొందుతాడు.

**కవిం పురాణమనుశాసితారమ్**
**అణోరణీయాంసమనుస్మరేద్యః।**
**సర్వస్య ధాతారమచింత్యరూపమ్**
**ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్॥ 9**

కవి (సర్వజ్ఞుడు), పురాణపురుషుడు, శాసకుడు, సూక్ష్మరూపి, సర్వవ్యాపకుడు, సర్వాధారుడు,

అచింత్యరూపుడు, ఆదిత్యవర్ణుడు, మాయాతీతుడు మొదలైన సర్వోత్కృష్ట లక్షణాలు కల పరమాత్మను ఎవడు ధ్యానిస్తున్నాడో అతడు ఆ పరమాత్మనే పొందుతున్నాడు.

**ప్రయాణకాలే మనసాఽచలేన**
**భక్త్యా యుక్తో యోగబలేన చైవ।**
**భ్రువోర్మధ్యే ప్రాణమావేశ్య సమ్యక్**
**సతం పరం పురుషముపైతి దివ్యమ్॥ 10**

అటువంటి భక్తుడు ప్రాణం పోయే సమయంలో భక్తిభావంతో నిండిన నిశ్చలమైన మనస్సును కలిగి, యోగబలంతో ప్రాణాన్ని భృకుటి మధ్యంలో స్థిరంగా నిలిపి, ధ్యానిస్తూ, దివ్యస్వరూపుడైన ఆ పరమపురుషుణ్ణి పొందుతాడు.

**యదక్షరం వేదవిదో వదంతి**

**విశంతి యద్యతయో వీతరాగాః।**

**యదిచ్ఛంతో బ్రహ్మచర్యం చరంతి**

**తత్తే పదం సంగ్రహేణ ప్రవక్ష్యే॥ 11**

వేదవేత్తలు దేనిని 'నాశం లేనిది' అని చెపుతున్నారో, రాగరహితులైన సన్న్యాసులు దేనిని చేరుకుంటారో, దేనికోసమై జనులు బ్రహ్మచర్యాన్ని అనుష్ఠిస్తున్నారో ఆ పదాన్ని నీకు సంగ్రహంగా చెపుతాను విను.

**సర్వద్వారాణి సంయమ్య**

**మనో హృది నిరుధ్య చ।**

**మూర్ధ్న్యాధాయాత్మనః ప్రాణ-**

**మాస్థితో యోగధారణామ్॥ 12**

**ఓమిత్యేకాక్షరం బ్రహ్మ**
**వ్యాహరన్ మామనుస్మరన్।**
**యః ప్రయాతి త్యజన్ దేహం**
**స యాతి పరమాం గతిమ్॥ 13**

ఇంద్రియ ద్వారాలన్నిటినీ బాగా నిరోధించి, మనస్సును ఆత్మయందు నిలిపి, శిరస్సులో ప్రాణవాయువును నిలిపి, యోగనిష్ఠతో పరబ్రహ్మవాచకమైన ఓంకారాన్ని ఉచ్చరిస్తూ, నన్నే స్మరిస్తూ ఎవడు శరీరాన్ని వదులుతున్నాడో అతడు పరమగతియైన మోక్షాన్ని పొందుతున్నాడు.

**అనన్యచేతాః సతతం యో మాం స్మరతి నిత్యశః।**
**తస్యాహం సులభః పార్థ! నిత్యయుక్తస్య యోగినః॥14**

ఎవరు అనన్యచిత్తుడై నన్ను గూర్చి ప్రతి నిత్యం, నిరంతరం స్మరించుచున్నాడో అటువంటివాడికి నేను అతి సులభుడను.

**మాముపేత్య పునర్జన్మ దుఃఖాలయ మశాశ్వతమ్।**

**నాప్నువంతి మహాత్మానః సంసిద్ధిం పరమాం గతాః।।15**

నన్ను పొందే మహాత్ములు ఉత్తమగతిని పొందుతారు. అటువంటివారికి మళ్ళీ జన్మము లేదు. జన్మయే కదా దుఃఖానికి కారణము.

**ఆ బ్రహ్మభువనాల్లోకాః పునరావర్తినోఽర్జున!।**

**మాముపేత్య తు కౌంతేయ! పునర్జన్మ న విద్యతే।।16**

బ్రహ్మలోకము వరకు గల అన్ని లోకములకు తిరిగివచ్చు స్వభావము కలదు. నన్ను పొందినవారికి మరల జన్మ లేదు.

**సహస్రయుగ పర్యంతమ్ అహర్యద్బ్రహ్మణో విదుః।**

**రాత్రిం యుగ సహస్రాంతాం తేఽహోరాత్రవిదో జనాః।।17**

వేయి మహాయుగాలు బ్రహ్మదేవుడికి ఒక పగలు. అంతే కాలం ఆయనకు రాత్రి. ఇది తెలిసినవారు

అహోరాత్రుల తత్త్వం అంటే కాలతత్వం బాగా తెలిసినవారవుతున్నారు.

**అవ్యక్తాద్వ్యక్తయః సర్వాః ప్రభవంత్యహరాగమే।**
**రాత్ర్యాగమే ప్రలీయంతే తత్రైవావ్యక్త సంజ్ఞకే।।18**

చరాచర జీవలోకమంతా బ్రహ్మ యొక్క పగటికాలంలో అవ్యక్తం (ప్రకృతి) నుండి పుట్టి, రాత్రి కాగానే మళ్లీ ఆ అవ్యక్తంలోనే లీనమైపోతోంది.

**భూతగ్రామః స ఏవాయం భూత్వా భూత్వా ప్రలీయతే।**
**రాత్ర్యాగమేఽవశః పార్థ! ప్రభవత్యహరాగమే।। 19**

అర్జునా! ఈ ప్రాణి సమూహమే (పూర్వ కల్పాలలోని జీవులే) కర్మవశం వల్ల అనేక జన్మలు ఎత్తుతూ బ్రహ్మకు రాత్రి కాగానే లయమవుతోంది. తిరిగి బ్రహ్మదేవునికి పగలు కాగానే జనిస్తోంది.

**పరస్తస్మాత్తు భావోఽన్యోఽవ్యక్తోఽవ్యక్తాత్ సనాతనః।**
**యస్స సర్వేషు భూతేషు నశ్యత్సు న వినశ్యతి।।20**

ఆ అవ్యక్త ప్రకృతికన్న భిన్నమైనది, ఉత్తమమైనది, ఇంద్రియాలకు గోచరం కానిది, సనాతనమైనది అయిన మరొక భావం (పరమాత్మ వస్తువు) కలదు. సమస్త ప్రాణికోటి నశించినా అది నశించదు.

**అవ్యక్తోఽక్షర ఇత్యుక్తః తమాహుః పరమాం గతిమ్।**
**యం ప్రాప్య న నివర్తంతే తద్ధామ పరమం మమ।।21**

దేన్ని అవ్యక్తమనీ, అక్షరమనీ అంటారో, అదే జీవులందరికీ చిట్టచివరి గమ్యస్థానం. దాన్ని చేరినవారు తిరిగి రారు. అదే నా నిజమైన స్థానము.

**పురుషస్య పరః పార్థ! భక్త్యా లభ్యస్త్వనన్యయా।**
**యస్యాంతఃస్థాని భూతాని యేన సర్వమిదం తతమ్।।22**

ఎవడియందు ఈ లోకాలు కలవో, ఎవడు ఈ లోకాలన్నిటా వ్యాపించియున్నాడో ఆ పరమపురుషుడు అనన్య భక్తివలనే లభిస్తాడు.

**యత్ర కాలే త్వనావృత్తిమ్ ఆవృత్తిం చైవ యోగినః।**
**ప్రయాతా యాంతి తం కాలం వక్ష్యామి భరతర్షభ!।।23**

ఏ కాలంలో దేహత్యాగం చేసిన యోగులు తిరిగి జన్మించరో, ఏ కాలంలో దేహత్యాగం చేసినవారు మళ్ళీ జన్మిస్తారో ఆ కాలాన్ని చెపుతాను.

(సంపూర్ణమైన భక్తిగాని, జ్ఞానంగాని కలవాడికి తిరిగి జన్మలేదు. ఇవి తక్కువైనప్పుడే జన్మ కలుగుతుంది. కనుక ఈ రెండు వర్గాలవారు ఏయే కాలాల్లో మరణిస్తారో ఆ వివరాలను భగవానుడు తెలుపుతున్నాడు.)

**అగ్నిర్జ్యోతిరహ శ్శుక్లః షణ్మాసా ఉత్తరాయణమ్।**
**తత్ర ప్రయాతా గచ్ఛంతి బ్రహ్మ బ్రహ్మవిదో జనాః।।24**

అగ్ని, ప్రకాశము, పగలు, శుక్లపక్షము, ఉత్తరాయణం ఆరు నెలలు అనేవి ఏమార్గంలో కలవో ఆ మార్గంలో ప్రయాణించి బ్రహ్మవేత్తలైన జనులు బ్రహ్మను చేరుకుంటారు.

**ధూమో రాత్రిస్తథా కృష్ణః షణ్మాసా దక్షిణాయనమ్।**
**తత్ర చాంద్రమసం జ్యోతి ర్యోగీ ప్రాప్య నివర్తతే।।25**

పొగ, రాత్రి, కృష్ణపక్షము, ఆరునెలల దక్షిణాయణ కాలము, అనే మార్గంలో ప్రయాణించిన సకామకర్మ యోగి చంద్రుని ప్రకాశాన్ని పొంది తిరిగి జన్మించుచున్నాడు.

**శుక్లకృష్ణే గతీ హ్యేతే జగతః శాశ్వతే మతే।**
**ఏకయా యాత్యనావృతిమ్ అన్యయాఽఽవర్తతే పునః।।26**

ఈ శుక్ల, కృష్ణ మార్గాలు రెండూ జగత్తులో శాశ్వతమైనవి. మొదటి దానివల్ల జన్మరాహిత్యము, రెండవ దానివల్ల పునర్జన్మ కలుగుతున్నాయి.

**నైతే సృతీ పార్థ! జానన్ యోగీ ముహ్యాతి కశ్చన।**
**తస్మాత్ సర్వేషు కాలేషు యోగయుక్తో భవార్జున!।।27**

అర్జునా! ఈ రెండు మార్గాల తత్వాలను
గ్రహించిన యోగి ఇక మోహాన్ని పొందడు.
కనుక అర్జునా! నువ్వు సర్వకాల
సర్వావస్థలలోను యోగయుక్తుడవుకా!

**వేదేషు యజ్ఞేషు తపస్సు చైవ**
**దానేషు యత్పుణ్యఫలం ప్రదిష్టమ్।**
**అత్యేతి తత్సర్వమిదం విదిత్వా**
**యోగీ పరం స్థానముపైతి చాద్యమ్।। 28**

ఈ అక్షర పరబ్రహ్మ యోగాన్ని ఎరిగిన యోగి-వేదాధ్యయనం, యజ్ఞ-తపో-దానాదుల వలన ఏ పుణ్యఫలం లభిస్తుందో దానిని అతిక్రమించి, సనాతనమైన పరమపదాన్ని పొందుతాడు.

ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున
సంవాదే అక్షరపరబ్రహ్మయోగో నామ
అష్టమోఽధ్యాయః

# శ్రీమద్భగవద్గీతా
## అథ నవమోఽధ్యాయః
## రాజవిద్యారాజగుహ్యయోగః

(రాజవిద్య అంటే అన్నివిద్యలలోకి శ్రేష్ఠమైన విద్య. రాజ గుహ్యం అంటే పరమ రహస్యమైనది. అన్నిటికన్నా గొప్పదైన, అతి రహస్యమైన అధ్యాత్మబోధ చెప్పటం వలన ఈ అధ్యాయానికి రాజవిద్యా రాజగుహ్యయోగం అనే పేరు వచ్చింది.)

*శ్రీభగవానువాచ:*

**ఇదం తు తే గుహ్యతమం ప్రవక్ష్యామ్యనసూయవే।**
**జ్ఞానం విజ్ఞాన సహితం యద్జ్ఞాత్వా మోక్ష్యసేఽశుభాత్॥1**

*శ్రీకృష్ణ భగవానుడు పలికాడు:*

అర్జునా! దేనిని తెలిసికోవడంవల్ల అశుభకరమైన ఈ సంసారబంధాల నుండి విముక్తుడవుతావో,

అటువంటి అతి రహస్యమైన, అనుభవజ్ఞాన సహితమైన బ్రహ్మజ్ఞానాన్ని అసూయారహితుడవైన నీకు వివరంగా చెపుతాను.

**రాజవిద్యా రాజగుహ్యం పవిత్రమిదముత్తమమ్।**
**ప్రత్యక్షావగమం ధర్మ్యం సుసుఖం కర్తు మవ్యయమ్॥2**

ఈ బ్రహ్మవిద్య విద్యలన్నిటిలోకి అతి శ్రేష్ఠమైనది, అతి రహస్యమైనది, పరమ పవిత్రమైనది, సూటిగా తెలిసికోదగినది, ధర్మయుక్తమైనది, శాశ్వతమైనది, అనుష్ఠించటానికి సులభమైనది.

**అశ్రద్ధధానాః పురుషా ధర్మస్యాస్య పరంతప!।**
**అప్రాప్య మాం నివర్తంతే మృత్యుసంసారవర్త్మని॥3**

అర్జునా! ఈ ధర్మంలో శ్రద్ధ, విశ్వాసం లేని పురుషులు నన్ను పొందలేక మృత్యురూపమైన సంసారపథంలో పరిభ్రమిస్తూ వుంటారు.

**మయా తతమిదం సర్వం జగదవ్యక్తమూర్తినా।**

**మత్స్థాని సర్వభూతాని న చాహం తేష్వవస్థితః।। 4**

ఇంద్రియాలకు అగోచరమైన చైతన్యముచే సర్వవస్తువుల యందు నేను వ్యాపించియున్నాను. సమస్త ప్రాణికోట్లు నాయందేయున్నవి. నేను వానియందు లేను.

**న చ మత్స్థాని భూతాని పశ్య మే యోగమైశ్వరమ్।**

**భూతభృన్న చ భూతస్థో మమాత్మా భూతభావనః।।5**

ప్రాణికోట్లు కూడ నాలో లేవు. ఈశ్వర సంబంధమైన నా యోగశక్తిని చూడు. సమస్త భూతరాశిని నేనే పుట్టిస్తాను, పోషిస్తాను కాని, వాటిలో నేను వుండను. (అవి పరమాత్మకు ఆధారం కాదు)

(నీటిలో తరంగమున్నట్లు భగవానుడిలో

లోకమున్నది. నీటిలో తరంగం లేనట్లు

తోచేవిధంగా, భగవంతుడియందు లేనట్లుగా అనిపిస్తుంది. సృష్టికర్త తానే అయినప్పటికీ అహంకార మమకారాదులు లేని కారణంగా సృష్టికి సంబంధం లేదు. ఆత్మ వలన అన్నీ కలిగినట్లు తోచినా, ఆత్మ సాక్షి కనుక, వీటికి ఆత్మకు సంబంధము లేదు.)

**యథాఽఽకాశస్థితో నిత్యం వాయుః సర్వత్రగో మహాన్।**
**తథా సర్వాణి భూతాని మత్స్థానీత్యుపధారయ।। 6**

సర్వత్రా సంచరించే మహావాయువు ఏవిధంగా నిరంతరం ఆకాశంలో ఉంటుందో, అలాగే సర్వభూతాలు నాలో ఉన్నాయని తెలుసుకో.

**సర్వభూతాని కౌంతేయ! ప్రకృతిం యాంతి మామికామ్।**
**కల్పక్షయే పునస్తాని కల్పాదౌ విసృజామ్యహమ్।।7**

అర్జునా! సమస్త ప్రాణికోటి కల్పాంతంలో నా ప్రకృతిలో లీనమైవుంటారు. కల్ప ప్రారంభంలో నేనే మళ్ళీ వాటిని సృష్టి చేస్తున్నాను.

**ప్రకృతిం స్వామవష్టభ్య విసృజామి పునః పునః।**
**భూతగ్రామమిమం కృత్స్నమవశం ప్రకృతేర్వశాత్॥8**

తమ తమ కర్మలకు లోబడి, అస్వతంత్రమైనట్టి సమస్త జీవకోటిని నేను నా మాయను ధరించి మళ్ళీ మళ్ళీ సృజిస్తూ వుంటాను.

**న చ మాం తాని కర్మాణి నిబధ్నంతి ధనంజయ!।**
**ఉదాసీనవదాసీనమ్ అసక్తం తేషు కర్మసు॥ 9**

అర్జునా! ఆ సృష్ట్యాది కర్మలు నన్ను బంధించలేవు. ఆ కర్మలలో ఆసక్తి లేక నేను ఉదాసీనుడిగా ఉంటాను.

(అహంకార మమకారాలు లేనివాడికి వాడు చేసే ఏ కర్మలు అంటుకోవు. కనుక వాడు కర్మలు ఆచరించినా నైష్కర్మ్యసిద్ధినే పొందుతున్నాడు.)

**మయాఽధ్యక్షేణ ప్రకృతిః సూయతే సచరాచరమ్।**
**హేతునాఽనేన కౌంతేయ! జగద్విపరివర్తతే।। 10**

సాక్షిమాత్రుడైన నా అధ్యక్షతన ప్రకృతి ఈ చరాచరజగత్తుని సృష్టిస్తోంది. ఆ కారణం చేతనే జగత్తు తిరిగి తిరిగి ప్రవర్తిస్తోంది.

**అవజానంతి మాం మూఢా మానుషీం తను మా శ్రితమ్।**
**పరం భావమజానంతో మమ భూతమహేశ్వరమ్।।11**

నా యొక్క పరమతత్త్వాన్ని తెలుసుకోలేని అవివేకులు, సకల జీవరాశికి అధిపతి అయివుండి, మనుష్య దేహ ధారణ చేసిన నన్ను అవమానించుచున్నారు.

**మోఘాశా మోఘకర్మాణో మోఘజ్ఞానా విచేతసః।**
**రాక్షసీమాసురీం చైవ ప్రకృతిం మోహినీం శ్రితాః।।12**

వ్యర్థమైన ఆశలతో, కర్మలతో, అనవసమైన విపరీత జ్ఞానంతో కూడిన బుద్ధిహీనులైన అజ్ఞానులు రాక్షస సంబంధమైన స్వభావాన్ని ఆశ్రయిస్తున్నారు.

**మహాత్మానస్తు మాం పార్థ! దైవీం ప్రకృతి మాశ్రితాః।**
**భజంత్యనన్యమనసో జ్ఞాత్వా భూతాది మవ్యయమ్॥13**

దైవీ ప్రకృతిని ఆశ్రయించిన మహాత్ములు నన్ను, సకల ప్రాణులకు మూలకారణంగాను, నాశరహితుడిగాను తెలుసుకుని, నిశ్చల చిత్తంతో నిరంతరం నన్నే భజిస్తున్నారు.

**సతతం కీర్తయంతో మాం యతంతశ్చ దృఢవ్రతాః।**
**నమస్యంతశ్చ మాం భక్త్యా నిత్యయుక్తా ఉపాసతే॥14**

వారు దృఢ వ్రతనిష్ఠులై, నిరంతరం నన్నే కీర్తిస్తూ, నా కోసమే ప్రయత్నిస్తూ, భక్తితో నమస్కరిస్తూ, సదా నాయందే మనస్సు లగ్నం చేసి నన్నే ఉపాసిస్తున్నారు.

**జ్ఞానయజ్ఞేన చాప్యన్యే యజంతో మాముపాసతే।**
**ఏకత్వేన పృథక్త్వేన బహుధా విశ్వతోముఖమ్॥ 15**

మరికొందరు మహాత్ములు జ్ఞానయజ్ఞం ద్వారా అద్వైత భావంతో నన్ను ఆరాధిస్తారు. కొందరు విశ్వవ్యాపియైన నన్ను 'బ్రహ్మమే అనేకరూపాలలో వున్నదనే' ద్వైత భావనతో ఉపాసిస్తారు.

**అహం క్రతురహం యజ్ఞః**
**స్వధాఽహ మహమౌషధమ్।**
**మంత్రోఽహమహమేవాజ్య-**
**మహమగ్నిరహం హుతమ్॥ 16**

నేనే క్రతువుని, నేనే యజ్ఞాన్ని, పితృదేవతలకు అర్పించే ఆహుతిని నేనే, ఓషధులు నేనే, మంత్రము నేనే, ఆజ్యము నేనే, అగ్నిని నేనే, హోమము నేనే, ఆహూతి కూడా నేనే.

**పితాఽహమస్య జగతో మాతా ధాతా పితామహః।**
**వేద్యం పవిత్రమోంకార ఋక్సామ యజురేవ చ।।17**

ఈ జగత్తుకు తల్లి, తండ్రి, తాత నేనే. ఈ జగత్తును ధరించేది నేనే. కర్మఫలాలనిచ్చేది నేనే. తెలిసికొనదగిన వస్తువును నేనే. పవిత్రమైన పదార్థాన్ని నేనే. ప్రణవరూపమైన ఓంకారాన్ని నేనే. ఋగ్యజుస్సామవేదాలు నేనే.

**గతిర్భర్తా ప్రభుస్సాక్షీ నివాస శ్శరణం సుహృత్।**
**ప్రభవః ప్రలయః స్థానం నిధానం బీజమవ్యయమ్।।18**

ఈ జగత్తునకు గతి, పతి, ప్రభువు, సాక్షి, ప్రాణులకు నివాసస్థానము, అందరికీ శరణ్యము, ఆప్తుడు, సృష్టిస్థితిలయకర్త, నిక్షేపము, మూలకారణము నేనే అయివున్నాను.

**తపామ్యహమహం వర్షం నిగృహ్ణామ్యుత్సృజామి చ।**
**అమృతం చైవ మృత్యుశ్చ సదసచ్చాహమర్జున!।।19**

అర్జునా! తపింపచేసేది నేనే, వర్షం కురిపించేది నేనే, వర్షాన్ని ఆపుచేసేది నేనే. మరణాన్ని నేనే, మరణ రాహిత్యాన్ని (మోక్షాన్ని) నేనే. సత్-అసత్ వస్తువులు రెండూ నేనే.

**త్రైవిద్యా మాం సోమపాః పూతపాపా**
**యజ్ఞైరిష్ట్వా స్వర్గతిం ప్రార్థయంతే।**
**తే పుణ్యమాసాద్య సురేంద్రలోకమ్**
**అశ్నంతి దివ్యాన్ దివి దేవభోగాన్।। 20**

మూడు వేదాలను అధ్యయనం చేసినవారు, సోమరసపానం చేసినవారు, పాపరహితులు యజ్ఞాల ద్వారా నన్ను పూజించి, స్వర్గం కొరకై ప్రార్థిస్తున్నారు. వారు పుణ్యఫలమైన ఇంద్రలోకాన్ని పొంది అక్కడ దివ్యమైన భోగాలను అనుభవిస్తారు.

తే తం భుక్త్వా స్వర్గలోకం విశాలం
క్షీణే పుణ్యే మర్త్యలోకం విశంతి।
ఏవం త్రయీధర్మమనుప్రపన్నా
గతాగతం కామకామా లభంతే॥ 21

వారు విశాలమైన స్వర్గంలో భోగాల ననుభవించి, తమ పుణ్యం క్షీణించగానే తిరిగి మానవలోకంలో జన్మిస్తారు. ఇలా ఉత్తమ లోకాల భోగాలకై వేదోక్తమైన కర్మలను సకామంగా ఆచరించేవారు, స్వర్గ-మర్త్య లోకాలమధ్య రాకపోకలు సాగిస్తూ వుంటారు.

అనన్యాశ్చింతయంతో మాం
యే జనాః పర్యుపాసతే।
తేషాం నిత్యాభియుక్తానాం
యోగక్షేమం వహామ్యహమ్॥ 22

ఏ భక్తులు అనన్య చిత్తులై నన్ను ఉపాసన చేస్తున్నారో, అటువంటి పరమార్థ దర్శనశక్తికలవారి యోగక్షేమాల బాధ్యతను నేనే తీసుకున్నాను. (పొందని దానిని పొందటాన్ని యోగమనీ, పొందబడినదానిని రక్షించడాన్ని క్షేమమనీ అంటారు.)

**యేఽప్యన్యదేవతా భక్తా యజంతే శ్రద్ధయాన్వితాః।**
**తేఽపి మామేవ కౌంతేయ। యజంత్యవిధిపూర్వకమ్।।23**

అర్జునా! ఎవరు భక్తిశ్రద్ధలతో సకాములై ఇతర దేవతలను ఆరాధిస్తున్నారో వారు కూడ నన్ను ఆరాధించినట్లే. కాని వారి పూజలు విధిపూర్వకమైనవి కావు. క్రమం తప్పినవి.

**అహం హి సర్వయజ్ఞానాం భోక్తా చ ప్రభురేవ చ।**
**న తు మామభిజానంతి తత్త్వేనాతశ్చ్యవంతి తే।।24**

నేనే సకల యజ్ఞాలకి భోక్తని, యజమానిని. ఇతర దేవతలను ఆరాధించేవారు నా యీ యదార్థతత్త్వాన్ని తెలుసుకోలేక పతనమవుతున్నారు. (మళ్ళీ జన్మను పొందుతున్నారు)

**యాంతి దేవవ్రతా దేవాన్**
**పితౄన్ యాంతి పితృవ్రతాః।**
**భూతాని యాంతి భూతేజ్యా**
**యాంతి మద్యాజినోఽపిమామ్॥ 25**

దేవతలను ఆరాధించువారు దేవతలని, పితృదేవతలను ఆరాధించేవారు పితృదేవతలని, భూతములను ఆరాధించేవారు భూతములని, నన్ను ఆరాధించువారు నన్ను పొందుతున్నారు.

**పత్రం పుష్పం ఫలం తోయం**
**యో మే భక్త్యా ప్రయచ్ఛతి।**
**తదహం భక్త్యుపహృతం**
**అశ్నామి ప్రయతాత్మనః।। 26**

శుద్ధబుద్ధులైన భక్తులు భక్తిగా సమర్పించినది పత్రమైనా, పుష్పమైనా, ఫలమైనా, నీళ్ళైనా సరే, నేను దాన్ని స్వీకరిస్తున్నాను.

**యత్కరోషి యదశ్నాసి యజ్జుహోషి దదాసి యత్।**
**యత్తపస్యసి కౌంతేయ! తత్కురుష్వ మదర్పణమ్।।27**

ఏది తిన్నా, దేనిని హోమం చేసినా, దేన్ని దానం చేసినా, ఏ తపస్సు చేసినా, దాన్నంతా నాకే అర్పణ చేయి. (కృష్ణార్పణం, బ్రహ్మార్పణం, సద్గురు చరణారవిందార్పణం అనే భావం వుండాలి.)

**శుభాశుభఫలైరేవం మోక్ష్యసే కర్మబంధనైః।**

**సన్న్యాసయోగయుక్తాత్మా విముక్తో మాముపైష్యసి॥ 28**

ఈ విధంగా సంన్యాస యోగాన్ని అవలంబించి, (సమస్త కర్మలను నాకే అర్పించి) శుభాశుభఫల రూపమైన కర్మబంధనాల నుండి విడువబడి నన్ను పొందగలవు.

**సమోఽహం సర్వభూతేషు**

**న మే ద్వేష్యోఽస్తి న ప్రియః।**

**యే భజంతి తు మాం భక్త్యా**

**మయి తే తేషు చాప్యహమ్॥ 29**

నేను సమస్త ప్రాణులలోను సమంగా వున్నాను. ఒకరు ద్వేషించదగినవాడని, ఒకడు ప్రేమించదగినవాడని నాకు లేదు. అయితే ఎవరు నన్ను భక్తితో సేవిస్తారో వారు నాలో ఉంటారు, వారిలో నేను ఉంటాను.

**అపి చేత్ సుదురాచారో భజతే మామనన్యభాక్।**
**సాధురేవ స మంతవ్యః సమ్యగ్వ్యవసితో హి సః।।30**

మహా దురాచారవంతుడైనప్పటికీ, పాపాత్ముడైనప్పటికీ, అనన్యభక్తితో నన్ను సేవిస్తే, అతడు సత్పురుషుడే అవుతున్నాడు. ఎంతుకంటే అతడు స్థిరమైన మనోనిశ్చయము కలవాడు.

**క్షిప్రం భవతి ధర్మాత్మా శశ్వచ్ఛాంతిం నిగచ్ఛతి।**
**కౌంతేయ! ప్రతిజానీహి న మే భక్తః ప్రణశ్యతి।। 31**

అతడు (భగవంతుని ఆశ్రయించిన పాపాత్ముడు) త్వరలోనే ధర్మాత్ముడై శాశ్వతమైన శాంతిని పొందుతున్నాడు. అర్జునా! నా భక్తుడైనవాడు చెడడు అని ప్రతిజ్ఞ చెయ్యి.

**మాం హి పార్థ! వ్యపాశ్రిత్య**
**యేఽపి స్యుః పాపయోనయః।**
**స్త్రియో వైశ్యాస్తథా శూద్రాః**
**తేఽపి యాంతి పరాం గతిమ్।। 32**

స్త్రీలు కాని, వైశ్యులు కాని, శూద్రులు కాని, నీచజన్మము కలవారు కాని, నన్నాశ్రయించినవారు తప్పక ఉత్తమగతిని పొందుతారు.

**కిం పునర్బ్రాహ్మణాః పుణ్యా భక్తా రాజర్షయస్తథా।**
**అనిత్యమసుఖం లోక మిమం ప్రాప్య భజస్వ మామ్।।33**

ఇక పుణ్యాత్ములైన బ్రాహ్మణులు, భక్తులైన రాజర్షుల సంగతి చెప్పవలసిన పనిలేదు. కనుక అశాశ్వతమైన, దుఃఖమయమైన ఈ లోకంలో పుట్టిన నువ్వు నన్ను సేవించు.

**మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు।**
**మామేవైష్యసి యుక్త్వైవ మాత్మానం మత్పరాయణః॥ 34**

నాయందే మనస్సు కలవాడివి కమ్ము. నాయందే భక్తిని వుంచు. (నాగురించే ఆలోచించు). నన్ను గురించి హోమాది కర్మలు చేయి. నాకే నమస్కరించు. ఈ విధంగా యోగసాధన చేస్తుంటే నేనే అన్ని భూతాలకు పరమగతిననే నిశ్చయమైన బుద్ధికలవాడివై నాయందే చేరిపోతావు.

*ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు*
*బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున*
*సంవాదే రాజవిద్యా రాజగుహ్యయోగో నామ*
*నవమోఽధ్యాయః*

✡ ✡ ✡

# శ్రీమద్భగవద్గీతా
# అథ దశమోధ్యాయః
# విభూతియోగః

*శ్రీభగవానువాచ:*

**భూయ ఏవ మహాబాహో! శృణు మే పరమం వచః।**
**యత్తేఽహం ప్రీయమాణాయ వక్ష్యామి హితకామ్యయా।।1**

*శ్రీకృష్ణ భగవానుడు పలికాడు:*

ఓ మహాబాహూ! నా మాటలు విని సంతోషిస్తున్న నీకు మేలు కలగాలని, మళ్ళీ నేను చెపుతున్న శ్రేష్ఠమైన వాక్యాలను విను.

**న మే విదుః సురగణాః ప్రభవం న మహర్షయః।**
**అహమాదిర్హి దేవానాం మహర్షీణాం చ సర్వశః।। 2**

దేవగణాలకుగాని, మహర్షులకుగాని నా ఉత్పత్తిని (అవతార రహస్యాన్ని) గురించి

తెలియదు. ఎందుకంటే వారందరికన్న, అన్నివిధాల మొదటివాడను (కారణభూతుడను) నేనే.

**యో మామజమనాదిం చ వేత్తి లోకమహేశ్వరమ్।**
**అసంమూఢః స మర్త్యేషు సర్వపాపైః ప్రముచ్యతే॥3**

నేను పుట్టుకలేనివాడను, అనాదిగా వున్నవాడను; అని గ్రహించినవాడు జ్ఞానియై, సర్వపాపాలనుండి విముక్తి పొందుతున్నాడు.

**బుద్ధిర్ జ్ఞానమసమ్మోహః క్షమా సత్యం దమః శమః।**
**సుఖం దుఃఖం భవోఽభావో భయం చాభయమేవ చ॥4**

**అహింసా సమతా తుష్టిః తపో దానం యశోఽయశః।**
**భవంతి భావా భూతానాం మత్త ఏవ పృథగ్విధాః॥5**

బుద్ధి, జ్ఞానము, మోహరాహిత్యము, ఓర్పు, సత్యము, ఇంద్రియ నిగ్రహము, మనోనిగ్రహము,

సుఖదుఃఖాలు, ఉత్పత్తి, నాశము, భయాభయాలు, దయ, సమత్వము, సంతుష్టి, తపస్సు, దానము, కీర్తి, అపకీర్తి, సత్వ రజ స్తమోగుణ సంబంధములైన ఈ భావములన్నీ వారి వారి కర్మానుసారముగా ప్రాణులకు నా వలననే కలుగుచున్నవి.

(పైన చెప్పిన మంచి, చెడు గుణాలు, భావాలు భగవంతుడి వలననే కలుగుతున్నాయి. భగవంతుడు సాక్షిగా ఉంటు ఫలితాన్ని మాత్రం అందిస్తున్నాడు. జీవులు వారు చేసుకొన్న పూర్వ కర్మలకు అనుగుణంగానే ఫలితాన్ని పొందుతున్నారు. భగవంతుడికి ఏవిధమైన కర్తృత్వము లేదు.)

**మహర్షయః సప్త పూర్వే చత్వారో మనవస్తథా।**
**మద్భావా మానసా జాతా యేషాం లోక ఇమాః ప్రజాః।।6**

సృష్టి ప్రారంభంలో వున్న సప్త మహర్షులు, సనకాది మునులు, మనువులు నా సంకల్పం వల్ల నా మానస పుత్రులుగా పుట్టినవారే. ఈ ప్రపంచంలోని ప్రజలందరూ వారి సంతతే.

**ఏతాం విభూతిం యోగం చ మమ యో వేత్తి తత్త్వతః।**
**సోऽవికంపేన యోగేన యుజ్యతే నాత్ర సంశయః॥7**

నా యీ విభూతిని, యోగశక్తి తత్త్వాన్ని యదార్థంగ తెలుసుకొన్నవాడు నిశ్చలమైన యోగంలో స్థిరంగా వుంటాడు. ఇందులో సందేహంలోదు.

**అహం సర్వస్య ప్రభవో మత్తస్సర్వం ప్రవర్తతే।**
**ఇతి మత్వా భజంతే మాం బుధా భావసమన్వితాః॥8**

నేనే అన్నింటికి మూలకారణమని, నావల్లనే సమస్తము జరుగుతున్నదని గ్రహించిన వివేకవంతులు భక్తిభావంతో నన్ను సేవిస్తరు.

**మచ్చిత్తా మద్గత ప్రాణా బోధయంతః పరస్పరమ్।**
**కథయంతశ్చ మాం నిత్యం తుష్యంతి చ రమంతి చ॥9**

భక్తులు నాయందే మనస్సు కలవారై కన్ను, చెవి, మొదలైన ఇంద్రియాలను నాకు సంబంధించిన విషయాలలోనే ఉంచి, ఒకరికొకరు నాగురించి బోధించుకొంటూ, చెప్పుకుంటూ, తృప్తిని పొందుతూ ఆనందిస్తున్నారు.

**తేషాం సతతయుక్తానాం భజతాం ప్రీతిపూర్వకమ్।**
**దదామి బుద్ధియోగం తం యేన మాముపయాంతి తే॥10**

బాహ్యానికి సంబంధించిన కోరికలన్నిటినీ వదిలి, పరమప్రేమతో నన్ను భజిస్తూ, సేవిస్తూ వున్నవారికి, నేను బుద్ధియోగాన్ని అనగా సమ్యగ్దర్శన జ్ఞానాన్ని, నా తత్త్వవిషయ జ్ఞానాన్ని ఇస్తున్నాను. ఆ బుద్ధియోగంతో భక్తులు నన్నే చేరుతున్నారు.

**తేషామేవానుకంపార్థ మహమజ్ఞానజం తమః।**
**నాశయామ్యాత్మభావస్థో జ్ఞానదీపేన భాస్వతా।। 11**

ఎవరు నా మీద ప్రేమతో నన్ను భజిస్తారో నేను వారి మీద ప్రేమతో వారి బుద్ధిలో ప్రవేశించి జ్ఞానమనే దీపంతో అజ్ఞానాంధకారాన్ని నశింపచేస్తాను. వారికి జ్ఞానయోగాన్ని ప్రసాదిస్తాను

**అర్జున ఉవాచ:**

**పరం బ్రహ్మ పరం ధామ పవిత్రం పరమం భవాన్।**
**పురుషం శాశ్వతం దివ్య మాదిదేవమజం విభుమ్।।12**

**ఆహుస్త్వామ్ ఋషయః సర్వే దేవర్షిర్నారదస్తథా।**
**అసితో దేవలో వ్యాసః స్వయం చైవ బ్రవీషి మే।।13**

**అర్జునుడు చెపుతున్నడు:**

నువ్వు పరబ్రహ్మవని, పరంధాముడవని, పరమపావనుడవని, శాశ్వతుడవని,

దివ్యపురుషుడవని, ఆదిదేవుడవని, మూలకారణుడవని, పుట్టుకలేనివాడవని, అంతటా వ్యాపించియున్నవాడివని, ఋషులందరూ చెపుతున్నారు. దేవర్షి నారదుడు, అసితుడు, దేవలుడు, వ్యాసుడు ఇదే చెపుతున్నారు. స్వయంగా నువ్వు కూడ అలాగే చెపుతున్నావు.

**సర్వమేతద్ ఋతం మన్యే యన్మాం వదసి కేశవ!।**
**న హి తే భగవన్! వ్యక్తిం విదుర్దేవా న దానవాః।।14**

కేశవా! నువ్వు చెప్పేదంతా సత్యమని నేను విశ్వసిస్తున్నాను. నీయొక్క నిజస్వరూపాన్ని దేవతలుగాని, దానవులు గాని గ్రహించలేరు.

**స్వయమేవాత్మనాఽఽత్మానం వేత్థ త్వం పురుషోత్తమ!।**
**భూతభావన! భూతేశ! దేవ దేవ! జగత్పతే!।। 15**

ఓ పురుషోత్తమా! నువ్వు సమస్త భూతాలకు మూలకారణుడివి, జీవులందరకు అధిపతివి,

దేవదేవుడవు, జగత్తుకంతటికీ నాథుడవు. నిన్ను నువ్వే తెలుసుకుంటున్నావు. (నీ తత్త్వాన్ని గ్రహించటానికి ఇతరులకు అసాధ్యము)

**వక్తుమర్హస్యశేషేణ దివ్యా హ్యాత్మవిభూతయః।**
**యాభి ర్విభూతిభిర్లోకా నిమాంస్త్వం వ్యాప్య తిష్ఠసి।।16**

ఏ దివ్య విభూతివల్ల నువ్వు సకల లోకాలలో వ్యాపించి ఉన్నావో, ఆ విభూతి గురించి సంపూర్ణంగా వివరించడానికి నువ్వే తగినవాడవు.

**కథం విద్యామహం యోగిన్ త్వాం సదా పరిచింతయన్।**
**కేషు కేషు చ భావేషు చింత్యోఽసి భగవన్! మయా।।17**

ఓ యోగేశ్వరా! సదా ఏప్రకారంగా ధ్యానిస్తూ నేను నిన్ను తెలుసుకోగలను. ఓ ప్రభూ! ఏయే భావాలతో, ఏయే వస్తువులయందు నిన్ను ధ్యానించాలి.

**విస్తరేణాత్మనో యోగం విభూతిం చ జనార్దన!**
**భూయః కథయ తృప్తిర్హి శృణ్వతో నాస్తి మేఽమృతమ్॥18**

ఓ జనార్దనా! నీ యోగశక్తిని, నీ విభూతిని మరింత విస్తారంగా చెప్పు. ఎందుకంటే అమృతమయమైన నీ మాటలను ఎంతవిన్నా నాకు తృప్తి కలగటంలేదు.

*శ్రీభగవానువాచ:*

**హంత తే కథయిష్యామి దివ్యా హ్యాత్మవిభూతయః।**
**ప్రాధాన్యతః కురుశ్రేష్ఠ! నాస్త్యంతో విస్తరస్య మే॥19**

*శ్రీకృష్ణ భగవానుడు పలికాడు:*

అర్జునా! నా దివ్య విభూతులు అనంతమైనవి. వాటిలో ముఖ్యమైనవి ఇప్పుడు నీకు చెపుతాను.

**అహమాత్మా గుడాకేశ! సర్వభూతాశయస్థితః।**
**అహమాదిశ్చ మధ్యం చ భూతానామంత ఏవ చ॥20**

ఓ అర్జునా! నిద్రను గెలిచినవాడా! సర్వభూతాల హృదయంలో ఆత్మరూపంలో ఉన్నది నేనే. అన్ని భూతాలకూ ఆది, మధ్య, అంతాలు నేనే.

**ఆదిత్యానామహం విష్ణు ర్జ్యోతిషాం రవిరంశుమాన్।**
**మరీచిర్మరుతామస్మి నక్షత్రాణా మహం శశీ॥ 21**

నేను ఆదిత్యులో విష్ణువుని. ప్రకాశించేవాటిలో కిరణాలు గల సూర్యుడిని. మరుత్తులలో మరీచిని. నక్షత్రాలలో చంద్రుడిని.

(ద్వాదశాదిత్యులు - అర్యముడు, మిత్రుడు, అరుణుడు, అర్కుడు, భగుడు, ఇంద్రుడు, వివస్వంతుడు, పూషుడు, పర్జన్యుడు, త్వష్ట, విష్ణువు, ఆజఘన్యుడు.)

**వేదానాం సామవేదోఽస్మి దేవానామస్మి వాసవః।**
**ఇంద్రియాణాం మనశ్చాస్మి భూతానామస్మి చేతనా॥22**

వేదాలలో సామవేదాన్ని, దేవతలలో ఇంద్రుడిని, ఇంద్రియాలలో మనస్సును, ప్రాణాలలో చైతన్యాన్ని (తెలివిని) నేనే అయివున్నాను.

**రుద్రాణాం శంకరశ్చాస్మి విత్తేశో యక్షరక్షసామ్।**
**వసూనాం పావకశ్చాస్మి మేరుః శిఖరిణా మహమ్॥23**

నేను రుద్రులలో శంకరుడిని. యక్షరాక్షసులలో కుబేరుడిని, వసువులలో అగ్నిని, పర్వతాలలో మేరువుని అయివున్నాను.

(ఏకాదశ రుద్రులు - ఉగ్రుడు, సోముడు, శంకరుడు, మృగవ్యాధుడు, రంతిజుడు, భిక్షుకుడు, అహిర్బుధ్న్యుడు, కాపాలికేయుడు, భౌముడు, భిషకుడు.

అష్టవసువులు - వరుణుడు, వృషభుడు, నహుంషుడు, జయుడు, అనలుడు, విష్ణుడు, ప్రభానుడు, ప్రత్యూషడు)

**పురోధసాం చ ముఖ్యం మాం విద్ధి పార్థ! బృహస్పతిమ్।**
**సేనానీనామహం స్కందః సరసామస్మి సాగరః।।24**

అర్జునా! పురోహితులలో ప్రధానుడైన బృహస్పతిని నేనే. సేనానాయకులలో కుమారస్వామిని నేనే. సరస్సులలో సాగరాన్ని నేనే.

**మహర్షీణాం భృగురహం గిరామస్మ్యేకమక్షరమ్।**
**యజ్ఞానాం జపయజ్ఞోఽస్మి స్థావరాణాం హిమాలయః।।25**

మహర్షులలో భృగువును నేను. శబ్దాలలో ఏకాక్షరమైన ఓంకారాన్ని నేను. యజ్ఞాలలో జపయజ్ఞాన్ని నేను. స్థావరాలలో హిమాలయాన్ని నేను.

**అశ్వత్థః సర్వవృక్షాణాం దేవర్షీణాం చ నారదః।**
**గంధర్వాణాం చిత్రరథః సిద్ధానాం కపిలో మునిః।।26**

నేను వృక్షాలలో రావిచెట్టును. దేవర్షులలో నారదుడిని. గంధర్వులలో చిత్రరథుడిని. సిద్ధులలో కపిలమునిని.

(రావిచెట్టులో విద్యుచ్ఛక్తి అధికంగా వుందని, దాని గాలి ఆరోగ్యానికి మంచిదని ప్రకృతి శాస్త్రవేత్తలు చెపుతారు. సంతానం కోసం కూడ రావిచెట్టుకు పూజలు చేస్తారు. )

**ఉచ్చైఃశ్రవసమశ్వానాం విద్ధి మామమృతోద్భవమ్।**
**ఐరావతం గజేంద్రాణాం నరాణాం చ నరాధిపమ్।।27**

అశ్వాలలో క్షీరసముద్రం నుండి ఉద్భవించిన ఉచ్చైఃశ్రవాన్ని నేను. ఏనుగులలో శ్రేష్ఠమైన ఐరావతాన్ని నేను. ప్రజలలో రాజును నేను.

**ఆయుధానా మహం వజ్రం ధేనూనామస్మి కామధుక్।**
**ప్రజనశ్చాస్మి కందర్పః సర్పాణామస్మి వాసుకిః।।28**

నేను ఆయుధాలలో వజ్రాయుధాన్ని. గోవులలో కామధేనువుని. ప్రజలలో (ధర్మబద్ధమైన) ఉత్పత్తికి కారణమైన మన్మథుడిని నేను. సర్పాలలో వాసుకిని నేను.

**అనంతశ్చాస్మి నాగానాం వరుణో యాదసామహమ్।**
**పితౄణామర్యమా చాస్మి యమః సంయమతామహమ్॥29**

నాగులలో అనంతుడిని, జలచరాలకు అధిపతియైన వరుణుడిని, పితరులలో అర్యముడిని, శాసకులలో యముడిని అయివున్నాను.

**ప్రహ్లాదశ్చాస్మి దైత్యానాం కాలః కలయతామహమ్।**
**మృగాణాం చ మృగేంద్రోఽహం వైనతేయశ్చ పక్షిణామ్॥ 30**

నేను రాక్షసులలో ప్రహ్లాదుడిని. లెక్కలు కట్టేవారిలో కాలాన్ని. మృగాలలో సింహాన్ని, పక్షులలో గరుత్మంతుడిని.

**పవనః పవతామస్మి రామః శస్త్రభృతామహమ్।**
**ఝషాణాం మకరశ్చాస్మి స్రోతసామస్మి జాహ్నవీ।।31**

పవిత్రం చేసేవాటిలో వాయువును, శస్త్రధారులలో శ్రీరామచంద్రుడను, చేపలలో మొసలిని, నదులలో గంగానదిని నేనే అయివున్నాను.

**సర్గాణామాదిరంతశ్చ మధ్యం చైవాహమర్జున!।**
**అధ్యాత్మవిద్యా విద్యానాం వాదః ప్రవదతామహమ్।।32**

అర్జునా! సృష్టులన్నింటిలో ఆదిమధ్యాంతాలు (సృష్టి-స్థితి-లయాలు) నేనే. విద్యలలో అధ్యాత్మ విద్యను నేనే. వాదించేవారిలో వాదాన్ని నేనే.

(వాదమంటే తత్త్వనిర్ణయం కోసం నిష్పక్షపాతంగా చేసే వాదమని అర్థం.)

**అక్షరాణామకారోఽస్మి ద్వంద్వః సామాసికస్య చ।**
**అహమేవాక్షయః కాలో ధాతాఽహం విశ్వతోముఖః।।33**

అక్షరాలలో 'అ'కారాన్ని నేను. సమాసాలలలో ద్వంద్వ సమాసాన్ని నేను. నాశములేని మహాకాలాన్ని నేను. విశ్వతోముఖుడైన విరాట్పురుషుడిని నేను.

**మృత్యుః సర్వహరశ్చాహమ్ ఉద్భవశ్చ భవిష్యతామ్।**
**కీర్తిః శ్రీర్వాక్చ నారీణాం స్మృతిర్మేధా ధృతిః క్షమా॥34**

సర్వాన్నీ హరించే మృత్యువును నేను. భవిష్యత్తులో పుట్టబోయే సమస్త జీవుల పుట్టుక నేనే. స్త్రీలలో కల కీర్తి, సంపద, వాక్కు, స్మృతి, బుద్ధి, ధైర్యము, క్షమ అనే గుణాలు నేను.

**బృహత్సామ తథా సామ్నాం గాయత్రీ ఛందసామహమ్।**
**మాసానాం మార్గశీర్షోఽహమ్ ఋతూనాం కుసుమాకరః॥**
**35**

సామాలలో బృహత్సామాన్ని, ఛందస్సులలో గాయత్రి ఛందస్సును, మాసాలలో మార్గశిరమాసాన్ని, ఋతువులలో వసంత ఋతువుని నేనే.

**ద్యూతం ఛలయతామస్మి**
**తేజస్తేజస్వినామహమ్।**
**జయోఽస్మి వ్యవసాయోఽస్మి**
**సత్త్వం సత్త్వవతామహమ్।। 36**

వంచకులలో జూదాన్ని, తేజోవంతులలోని తేజస్సును, జయించేవారిలో జయాన్ని, ప్రయత్నశీలురలోని ప్రయత్నాన్ని, సాత్త్వికులలోని సత్త్వాన్ని నేనే అయివున్నాను.

(ఈ జగత్తులోని సమస్త పదార్థాలలోను అంతర్లీనంగా వ్యాపించి వున్నది, క్రియా రూపంగా వ్యక్తమయ్యేది భగవంతుడి చైతన్యమే అని చెప్పటానికే మంచి, చెడు రెండు స్వభావాలను చెప్పారు.)

**వృష్ణీనాం వాసుదేవోఽస్మి పాండవానాం ధనంజయః।**
**మునీనామప్యహం వ్యాసః కవీనా ముశనా కవిః॥37**

వృష్ణి వంశస్థులలో వాసుదేవుడను, పాండవులలో అర్జునుడను, మునులలో వేదవ్యాసుడను, కవులలో శుక్రాచార్యుడను నేనే అయివున్నాను.

**దండో దమయతామస్మి నీతిరస్మి జిగీషతామ్।**
**మౌనం చైవాస్మి గుహ్యానాం జ్ఞానం జ్ఞానవతామహమ్॥38**

శిక్షించేవారిలోని శిక్షను, జయించాలనే కోరిక కలవారినోని నీతిని, రహస్యాలలో మౌనాన్ని, జ్ఞానవంతులలోని జ్ఞానాన్ని నేనే.

**యచ్చాపి సర్వభూతానాం బీజం తదహమర్జున!।**
**న తదస్తి వినా యత్ స్యాత్ మయా భూతం చరాచరమ్॥39**

సమస్త ప్రాణికోటికి ఏది మూలకారణమో అది నేనే. ఈ చరాచర జగత్తులో నేను లేనిదంటూ ఏదీలేదు.

**నాంతోఽస్తి మమ దివ్యానాం విభూతీనాం పరంతప!।**
**ఏషతూద్దేశతః ప్రోక్తో విభూతేర్విస్తరో మయా।। 40**

అర్జునా! నా దివ్య విభూతులకు అంతము లేదు. వాటిలో కొన్ని సంక్షిప్తంగా నీకిప్పుడు వివరించాను.

**యద్యద్విభూతిమత్ సత్త్వం శ్రీమదూర్జితమేవ వా।**
**తత్తదేవావగచ్ఛ త్వం మమ తేజోంశ సంభవమ్।।41**

లోకంలో ఏ ఏ పదార్థము, విభూతి కలిగి వుందో, అనగా విశిష్టంగా వుందో, ఐశ్వర్యగుణ సంపన్నమై వుందో, ఉత్సాహం కలిగి వుందో, అది అంతా ఈశ్వరుడినైన నాతేజస్సుయొక్క అంశతోనే రూపొందిందని తెలుసుకో. (విశేషం కన్పించిన చోటల్లా భగవంతుడిని గుర్తించు.)

**అథవా బహునైతేన కిం జ్ఞాతేన తవార్జున!।**
**విష్టభ్యాహమిదం కృత్స్నమేకాంశేన స్థితో జగత్।।42**

ఇంతకంటే విస్తారంగా తెలుసుకోవటం వల్ల నీకు ఏంప్రయోజనము? సంపూర్ణమైన ఈ జగత్తు అంతటినీ నేను ఒక్క అంశతోనే ధరించివున్నాను.

ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున సంవాదే
విభూతియోగోనామ దశమోఽధ్యాయః

✡ ✡ ✡

# శ్రీమద్భగవద్గీతా
# అథ ఏకాదశోఽధ్యాయః
# విశ్వరూపసందర్శనయోగః

**అర్జున ఉవాచ:**

**మదనుగ్రహాయ పరమం గుహ్యమధ్యాత్మసంజ్ఞితమ్।**
**యత్త్వయోక్తం వచస్తేన మోహోఽయం విగతో మమ।।1**

**అర్జునుడు పలికాడు:**

కృష్ణా! నా మీద అనుగ్రహంతో అతి రహస్యమైన ఆత్మజ్ఞాన సంబంధమైన విషయాలను నాకుపదేశించావు. దానితో నా అజ్ఞానమంతా నశించింది.

**భవాప్యయౌ హి భూతానాం శ్రుతౌ విస్తరశో మయా।**
**త్వత్తః కమలపత్రాక్ష! మాహాత్మ్యమపి చావ్యయమ్।।2**

సమస్తభూతాల చావుపుట్టుకల గురించి, అఖండమైన నీ మహాత్మ్యాన్ని గురించి కూడ విస్తారంగా విన్నాను.

**ఏవమేతద్యథాఽఽత్థ త్వ మాత్మానం పరమేశ్వర!।**
**ద్రష్టుమిచ్ఛామి తే రూప మైశ్వరం పురుషోత్తమ!।।3**

పరమేశ్వరా! నిన్ను గురించి నువ్వు చెప్పినదంతా నిజమే అని విశ్వసిస్తున్నాను! ఈశ్వరసంబంధమైన నీ విశ్వరూపాన్ని సందర్శించాలని కోరుతున్నాను.

**మన్యసే యది తచ్ఛక్యం మయా ద్రష్టు మితి ప్రభో!।**
**యోగేశ్వర! తతో మే త్వం దర్శయాత్మాన మవ్యయమ్।।4**

ప్రభూ! ఆ నీ స్వరూపాన్ని చూడగల శక్తి, యోగ్యత నాకున్నాయని భావిస్తే, అవ్యయమైన నీ రూపాన్ని నాకు  చూపు.

శ్రీభగవానువాచ:

**పశ్యమే పార్థ! రూపాణి శతశోऽథ సహస్రశః।**
**నానావిధాని దివ్యాని నానావర్ణాకృతీని చ।। 5**

శ్రీకృష్ణ భగవానుడు పలికాడు:

పార్థా! నానా విధాలుగా, నానా విధాలైన రంగులతోనూ, ఆకారాలతోనూ, వందలకొద్దీ వేలకొద్దీ వున్న నా రూపాలను చూడు.

**పశ్యాదిత్యాన్ వసూన్ రుద్రా నశ్వినౌ మరుతస్తథా।**
**బహూన్యదృష్టపూర్వాణి పశ్యాశ్చర్యాణి భారత!।। 6**

అర్జునా! ఆదిత్యులను, వసువులను, రుద్రులను, అశ్వినులను, మరుత్తులను చూడు. అలాగే ఇంతకు ముందెప్పుడూ కనీవిని ఎరుగని అనేక అద్భుతాలను వీక్షించు.

**ఇహైక స్థం జగత్ కృత్స్నం పశ్యాద్య సచరాచరమ్।**

**మమ దేహే గుడాకేశ! యచ్చాన్యద్ద్రష్టు మిచ్ఛసి।।7**

సమస్త చరాచర జగత్తును ఈ నా శరీరంలో ఒకే చోట వున్నదానినిగా దర్శించు. అంతేగాక, ఇంకా దేనిని నువ్వు చూడాలనుకుంటున్నావో వాటన్నిటినీ దర్శించు.

**న తు మాం శక్యసే ద్రష్టుమ్ అనేనైవ స్వచక్షుషా।**

**దివ్యం దదామి తే చక్షుః పశ్య మే యోగమైశ్వరమ్।।8**

అర్జునా! నీ ఈ నేత్రాలతో నా విశ్వరూపాన్ని చూడలేవు. నీకు దివ్యదృష్టిని యిస్తున్నాను. ఈశ్వర సంబంధమైన నా యోగశక్తిని చూడు.

***సంజయ ఉవాచ:***

**ఏవముక్త్వా తతో రాజన్! మహాయోగేశ్వరో హరిః।**

**దర్శయామాస పార్థాయ పరమం రూపమైశ్వరమ్।।9**

**సంజయుడు అన్నాడు:**

ఓ రాజా! మహాయోగవిద్యకే ఈశ్వరుడైన శ్రీకృష్ణుడు ఈ విధంగా చెప్పి, అర్జునుడికి విశ్వరూపాన్ని చూపించాడు.

**అనేక వక్త్ర నయన మనేకాద్భుతదర్శనమ్।**
**అనేక దివ్యాభరణం దివ్యానేకోద్యతాయుధమ్।। 10**

**దివ్యమాల్యాంబరధరం దివ్యగంధానులేపనమ్।**
**సర్వాశ్చర్యమయం దేవమనంతం విశ్వతోముఖమ్।।11**

కృష్ణుడు, అనేక ముఖాలు, అనేక నేత్రాలు, అనేక అద్భుత దృశ్యాలు, దివ్యాభరణాలు, ఎక్కుపెట్టివున్న అనేక ఆయుధాలు, దివ్యమైన పుష్పహారాలు, దివ్యమైన వస్త్రాలు, దివ్యగంధానులేపనాలు కలిగిన, మహాశ్చర్యకరమైన దేదీప్యమానంగ ప్రకాశిస్తున్న, అనంతమైన, విశ్వతోముఖమైన (తన విశ్వరూపాన్ని అర్జునుడికి చూపాడు)

దివి సూర్యసహస్రస్య భవేద్యుగపదుత్థితా।
యది భాః సదృశీ సా స్యాద్భాసస్తస్య మహాత్మనః।।12

ఆకాశంలో ఒక్కసారిగా వేయిమంది సూర్యులు ఉదయిస్తే ఏర్పడే కాంతి ఆ మహాత్ముడి విశ్వరూప తేజస్సుకు సరిపోతుందేమో!

తత్రైకస్థం జగత్ కృత్స్నం ప్రవిభక్తమనేకధా।
అపశ్యద్దేవదేవస్య శరీరే పాండవస్తదా।। 13

అప్పుడు అర్జునుడు దేవదేవుడైన శ్రీకృష్ణుడి శరీరంలో ఒకేచోట అనేక విధాలుగా విభజించబడిన యావత్ప్రపంచాన్ని (శరీర భాగంలా) చూశాడు.

తతః స విస్మయావిష్టో హృష్టరోమా ధనంజయః।
ప్రణమ్య శిరసా దేవం కృతాంజలిరభాషత।। 14

అద్భుతమైన ఆ విశ్వరూపాన్ని చూసిన అర్జునుడు ఆశ్చర్యచకితుడై, గగుర్పాటు పొందిన శరీరంతో,

ఆ దేవుడికి శిరస్సు వంచి నమస్కరించి, అంజలి ఘటించి ఇలా అన్నాడు.

**అర్జున ఉవాచ :**

**పశ్యామి దేవాంస్తవ దేవ! దేహే**
**సర్వాంస్తథా భూత విశేష సంఘాన్ ।**
**బ్రహ్మాణమీశం కమలాసనస్థం**
**ఋషీంశ్చ సర్వానురగాంశ్చ దివ్యాన్॥ 15**

**అర్జునుడు అన్నాడు:**

ఓ దేవా! నీ దేహంలో దేవతలనూ, భూత సంఘాలను, కమలాసనుడైన బ్రహ్మను, ఋషులను, వాసుకి మొదలైన దివ్య సర్పాలను చూస్తున్నాను.

**అనేకబాహూదరవక్త్రనేత్రం**

**పశ్యామి త్వాం సర్వతోఽనంతరూపమ్।**

**నాంతం న మధ్యం న పునస్తవాదిం**

**పశ్యామి విశ్వేశ్వర! విశ్వరూప! ।। 16**

లెక్కలేని చేతులతోనూ, లెక్కలేనన్ని పొట్టలతోనూ, అనేక నేత్రాలతోనూ కూడిన నీ అనంత రూపాన్ని అన్నిటా చూస్తున్నాను. విశ్వేశ్వరా! విశ్వరూపా! నీ ఆదిమధ్యాంతాలను గుర్తించలేక పోతున్నాను.

**కిరీటినం గదినం చక్రిణం చ**

**తేజోరాశిం సర్వతో దీప్తిమంతమ్।**

**పశ్యామి త్వాం దుర్నిరీక్ష్యం సమంతాత్**

**దీప్తానలార్క ద్యుతిమప్రమేయమ్।। 17**

గద, చక్ర, కిరీటాలను ధరించిన, తేజఃపుంజంలా అంతటా వెలుగొందుతున్న నిన్ను దర్శిస్తున్నాను.

మండుతున్న సూర్యాగ్నుల వంటి కాంతి కలిగిన, అప్రమేయమైన నీ రూపం చూడటానికి సాధ్యం కాకుండావున్నది.

త్వమక్షరం పరమం వేదితవ్యం
త్వమస్య విశ్వస్య పరం నిధానమ్।
త్వమవ్యయః శాశ్వత ధర్మగోప్తా
సనాతనస్త్వం పురుషో మతో మే।। 18

నీవు అన్నింటికన్నా అధికుడివి, తెలుసుకోదగిన అక్షర పరబ్రహ్మవు, జగత్తునకు ఆశ్రయమైనవాడవు, నాశరహితుడవు, సనాతన ధర్మసంరక్షకుడవు, పురాణపురుషుడవు అని నేను భావిస్తున్నాను.

అనాదిమధ్యాంతమనంతవీర్యం
అనంతబాహుం శశిసూర్యనేత్రమ్।
పశ్యామి త్వాం దీప్తహుతాశవక్త్రం
స్వతేజసా విశ్వమిదం తపంతమ్।। 19

దేవా! ఆది మధ్యాంతరరహితునిగా, సూర్యచంద్రులే కన్నులుగా కలవానిగా, మండుచున్న అగ్నిహోత్రము వంటి ముఖము కలవానినిగ, తేజస్సు చేత ఈ ప్రపంచ మంతటిని తపింపచేయుచున్నవానినిగా నిన్ను చూచుచున్నాను.

ద్యావా పృథివ్యోరిదమంతరం హి
 వ్యాప్తం త్వయైకేన దిశశ్చ సర్వాః।
దృష్ట్వాద్భుతం రూపముగ్రం తవేదం
 లోకత్రయం ప్రవ్యథితం మహాత్మన్!।। **20**

మహాత్మా! భూవ్యాకాశాల మధ్య ఉన్న ఈ ప్రదేశము, అన్ని దిక్కులూ నీతో నిండివున్నాయి. అద్భుతము, అతిభయంకరము అయిన నీ యీ రూపాన్ని చూసి ముల్లోకాలు గడగడలాడుతున్నాయి.

అమీ హి త్వాం సురసంఘా విశంతి
కేచిద్భీతాః ప్రాంజలయో గృణంతి।
స్వస్తీత్యుక్త్వా మహర్షి సిద్ధసంఘాః
స్తువంతి త్వాం స్తుతిభిః పుష్కలాభిః।। 21

ఈ దేవతా సమూహాలు నీలో ప్రవేశిస్తున్నాయి. కొందరు భయంతో చేతులు జోడించి నిన్ను స్తుతిస్తున్నారు. మహర్షి సిద్ధ సమూహాలు మంగళవాక్యాలు పలుకుతూ సంపూర్ణమైన స్తోత్రాలతో నిన్ను పొగుడుతున్నారు.

రుద్రాదిత్యా వసవో యే చ సాధ్యా
విశ్వేఽశ్వినౌ మరుతశ్చోష్మపాశ్చ।
గంధర్వయక్షాసురసిద్ధసంఘా
వీక్షంతే త్వాం విస్మితాశ్చైవ సర్వే।। 22

రుద్రులు, ఆదిత్యులు, వసువులు, సాధ్యులు విశ్వేదేవతలు, అశ్వినీ దేవతలు, మరుత్తులు, పితృదేవతలు, గంధర్వులు, యక్షులు, సిద్ధులు, అసురులు - వీరంతా విస్మయంతో నిన్ను చూస్తున్నారు.

**రూపం మహత్తే బహువక్త్రనేత్రం**
**మహాబాహో! బహుబాహూరుపాదమ్।**
**బహూదరం బహుదంష్ట్రాకరాళం**
**దృష్ట్వా లోకాః ప్రవ్యథితాస్తథాఽహమ్॥ 23**

దేవా! అనేక ముఖాలతో, నేత్రాలతో, చేతులతో, తొడలతో, కాళ్ళతో, కడుపులతో, కోరలతో భయంకరంగా వున్న నీ రూపాన్ని చూసి లోకాలు తల్లడిల్లుతున్నాయి. నేను కూడ భయపడుతున్నాను.

నభఃస్పృశం దీప్తమనేకవర్ణం
వ్యాత్తాననం దీప్తవిశాలనేత్రమ్।
దృష్ట్వా హి త్వాం ప్రవ్యథితాంతరాత్మా
ధృతిం న విందామి శమం చ విష్ణో!।। 24

ఓ విష్ణూ! ఆకాశాన్ని అంటుతున్న, అనేక రంగులతో ప్రకాశిస్తున్న, తెరుచుకొనివున్న నోళ్ళు కలిగిన, ప్రజ్వలిస్తున్న విశాల నేత్రాలను కలిగిన నీ రూపాన్ని చూసి నా హృదయం భయపడుతోంది. ధైర్యం సడలింది. శాంతి దూరమైంది.

దంష్ట్రా కరాళాని చ తే ముఖాని
దృష్ట్వైవ కాలానలసన్నిభాని।
దిశో న జానే న లభే చ శర్మ
ప్రసీద దేవేశ! జగన్నివాస! ।। 25

ఓ జగన్నాథా! భయంకరమైన కోరలతో ప్రళయాగ్నిలా కనిపిస్తున్న నీ ముఖాలు చూసి నాకు దిక్కు తోచటం లేదు. మనస్సుకు స్థిమితం లేదు. దేవా! ప్రసన్నుడవు కమ్ము!

అమీచ త్వాం ధృతరాష్ట్రస్య పుత్రాః
సర్వే సహైవావనిపాలసంఘైః।
భీష్మో ద్రోణః సూతపుత్రస్తథాఽసౌ
సహాస్మదీయైరపి యోధముఖ్యైః।। 26

వక్త్రాణి తే త్వరమాణా విశంతి
దంష్ట్రాకరాళాని భయానకాని।
కేచిద్విలగ్నా దశనాంతరేషు
సందృశ్యంతే చూర్ణితైరుత్తమాంగైః।। 27

రాజసమూహాలతో కలిసి, ఈ ధృతరాష్ట్రుడి కుమారులు, భీష్మద్రోణులు, కర్ణుడు, అలాగే మన పక్షానికి చెందిన ప్రముఖ యోధులు - పదునైన కోరలతో భయంకరంగా వున్న నీ నోళ్ళలోకి త్వరత్వరగా ప్రవేశిస్తున్నారు. అందులో కొందరు నీ పళ్ళ సందులలో ఇరుక్కుని పొడిపొడి అయిన తలలతో కనుపిస్తున్నారు.

**యథా నదీనాం బహవోఽంబు వేగాః**
**సముద్రమేవాభిముఖా ద్రవంతి।**
**తథా తవామీ నరలోకవీరా**
**విశంతి వక్త్రాణ్యభివిజ్వలంతి॥ 28**

ఏవిధంగా నదీప్రవాహాలు సముద్రంవైపు వేగంగా పరుగెట్టి అందులో ప్రవేశిస్తాయో, అలాగే నరలోక వీరులంతా జ్వలిస్తున్న నీ నోళ్ళలోకి మహావేగంగా ప్రవేశిస్తున్నారు.

యథా ప్రదీప్తం జ్వలనం పతంగా
విశంతి నాశాయ సమృద్ధవేగాః।
తథైవ నాశాయ విశంతి లోకాః
తవాపి వక్త్రాణి సమృద్ధవేగాః।। 29

నశించడానికోసం మిడతలు వేగంగా మండుతున్న అగ్నిలో ఎలా ప్రవేశిస్తాయో, అలగే ఈ ప్రజలు నాశం కోసమే అతివేగంగా నీ నోళ్ళలోకి ప్రవేశిస్తున్నారు.

లేలిహ్యసే గ్రసమానః సమంతాత్
లోకాన్ సమగ్రాన్ వదనైర్జ్వలద్భిః।
తేజోఽభిరాపూర్య జగత్ సమగ్రం
భాసస్తవోగ్రాః ప్రతపంతి విష్ణో।। 30

విష్ణుమూర్తీ! మండుతున్న నీ నోళ్ళతో జనులందర్నీ అన్ని వైపుల నుండి మింగుతూ ఆస్వాదిస్తున్నావు. నీ ఉగ్రమైన తేజస్సులు అంతటా నిండి జగత్తును తపింపచేస్తున్నాయి.

**ఆఖ్యాహి మే కో భవానుగ్రరూపో**
**నమోఽస్తు తే దేవవర! ప్రసీద।**
**విజ్ఞాతు మిచ్ఛామి భవంతమాద్యం**
**న హి ప్రజానామి తవ ప్రవృత్తిమ్।। 31**

ఓ దేవశ్రేష్ఠుడా! ఉగ్రమైన రూపాన్ని ధరించిన నీవు ఎవరివి? నాకు తెలియచేయి. స్వామీ! నీకు నమస్కారం. నాకు ప్రసన్నుడివి కమ్ము. ఆద్యుడివైన నిన్ను నేను తెలుసుకోవాలని అనుకుంటున్నాను. నీ ప్రవృత్తిని నేను తెలుసుకోలేక పోతున్నాను.

శ్రీ భగవానువాచ:

కాలోఽస్మి లోకక్షయకృత్ ప్రవృద్ధో
లోకాన్ సమాహర్తుమిహ ప్రవృత్తః।
ఋతేఽపి త్వాం న భవిష్యంతి సర్వే
యేఽవస్థితాః ప్రత్యనీకేషు యోధాః।। 32

శ్రీకృష్ణ భగవానుడు పలికాడు:

లోకాలను నాశనం చేయటానికి, అనగా ప్రళయం చేయటానికి, ఉవ్వెత్తున లేచిన కాలాన్ని నేను. లోకాలను సంహరించాలని సంకల్పించి బయలుదేరాను. ఎవరిని చూసి "గెలుస్తానో, లేదో" అని సందేహిస్తున్నావో, అలాంటి భీష్మ, ద్రోణ, కర్ణాదులు నువ్వు లేకపోయినా ఇక మిగలరు. (నువ్వు నిమిత్తమాత్రుడివి. నేనే వారిని సంహరిస్తాను.)

తస్మాత్ త్వముత్తిష్ఠ యశో లభస్వ
జిత్వా శత్రూన్ భుంక్ష్వ రాజ్యం సమృద్ధమ్।
మయైవైతే నిహతాః పూర్వమేవ
నిమిత్తమాత్రం భవ సవ్యసాచిన్!।। 33

అర్జునా! నీవు లే. శత్రువులను జయించు. కీర్తిని సంపాదించు. రాజ్యాన్ని అభవించుము. వీరంతా ఇదివరకే నాచే చంపబడ్డారు. కనుక అర్జునా, నువ్వు నిమిత్తమాత్రుడివికా.

ద్రోణం చ భీష్మం చ జయద్రథం చ
కర్ణం తథాఽన్యానపి యోధవీరాన్।
మయా హతాంస్త్వం జహి మా వ్యథిష్ఠా
యుధ్యస్వ జేతాఽసి రణే సపత్నాన్।। 34

ఇదివరకే నాతో చంపబడిన ద్రోణుణ్ణీ, భీష్ముణ్ణి, సైంధవుడిని, కర్ణుడిని, అలాగే ఇతర యుద్ధవీరులను

నువ్వు చంపు. భయపడకు. యుద్ధం చెయ్యి. శత్రువులను గెలుస్తావు.

**సంజయ ఉవాచ**

ఏతచ్ఛ్రుత్వా వచనం కేశవస్య
కృతాంజలిర్వేపమానః కిరీటీ।
నమస్కృత్వా భూయ ఏవాహ కృష్ణం
సగద్గదం భీతభీతః ప్రణమ్య॥ **35**

***సంజయుడు పలికాడు:***

కృష్ణుడి మాటలు విని అర్జునుడు వణుకుతూ, చేతులు జోడించి నమస్కరించి, బాగా భయపడుతూ మళ్ళీ నమస్కారం చేస్తూ గద్గదస్వరంతో ఇలా అన్నాడు.

**అర్జున ఉవాచ**

**స్థానేహృషీకేశ! తవ ప్రకీర్త్యా**
**జగత్ప్రహృష్యతి అత్యనురజ్యతే చ**
**రక్షాంసి భీతాని దిశో ద్రవంతి**
**సర్వే నమస్యంతి చ సిద్ధసంఘాః।। 36**

**అర్జునుడు పలికాడు**

హృషీకేశా! నీ మహిమను కీర్తించటం ద్వారా ఈ జగత్తు ఆనందంతో, అనురాగంతో ఉప్పొంగుతోంది. రాక్షసులు భయపడి దిక్కులకు పరుగెడుతున్నారు. సిద్ధసమూహాలు నీకు నమస్కరిస్తున్నాయి. ఇది ఉచితమే కదా!

**కస్మాచ్చ తే న నమేరన్ మహాత్మన్!**
**గరీయసే బ్రహ్మణోఽప్యాదికర్త్రే।**
**అనంత! దేవేశ! జగన్నివాస!**
**త్వమక్షరం సదసత్ తత్పరం యత్।। 37**

మహాత్మా! అనంతరూపా! నీవు ఆదిదేవుడవు, జగత్తుకు ఆధారమైనవాడవు. సత్-అసత్‌లు నీవే. వాటికంటె పరమమైన అక్షరపరబ్రహ్మమూ నీవే. బ్రహ్మదేవుడికి కూడ మూలకారణుడవైన నీకు వారెలా నమస్కరించకుండా వుంటారు?

**త్వమాదిదేవః పురుషః పురాణః**
**త్వమస్య విశ్వస్య పరం నిధానమ్।**
**వేత్తాఽసి వేద్యం చ పరం చ ధామ**
**త్వయా తతం విశ్వమనంతరూప!।। 38**

కృష్ణా! అనంతరూపా! నీవు ఆదిదేవుడివి, పురాణపురుషుడివి, ప్రపంచానికి ఆధారభూతుడివి, సర్వజ్ఞుడివి, తెలియదనగివాడివి, ఈ జగత్తంతా నీచేత వ్యాపించబడి వుంది.

వాయుర్యమోఽగ్నిః వరుణ శ్శశాంకః
ప్రజాపతిస్త్వం ప్రపితామహశ్చ।
నమో నమస్తేఽస్తు సహస్రకృత్వః
పునశ్చ భూయోఽపి నమో నమస్తే।। 39

వాయువు, యముడు, అగ్ని, వరుణుడు, చంద్రుడు, బ్రహ్మదేవుడు, బ్రహ్మకు తండ్రి నీవే అయివున్నావు. నీకు వేలవేల నమస్కారాలు! మళ్ళీ మళ్ళీ నమస్కారాలు!

నమః పురస్తాదథ పృష్ఠతస్తే
నమోఽస్తు తే సర్వత ఏవ సర్వ।।
అనంతవీర్యామితవిక్రమస్త్వం
సర్వం సమాప్నోషి తతోఽసి సర్వః।। 40

నీకు ముందు నుండి నమస్కారము, వెనుక నుండి నమస్కారము. సర్వాత్ముడవైన నీకు అన్నిదిక్కుల నుండి నమస్కారము. అమితమైన సామర్థ్యము

కలవాడవు, అమిత పరాక్రమవంతుడవు. నువ్వు వ్యాపించని పదార్థమే లేదు.

**సఖేతి మత్వా ప్రసభం యదుక్తం**
**హే కృష్ణ! హే యాదవ! హే సఖేతి!।**
**అజానతా మహిమానం తవేదం**
**మయా ప్రమాదాత్ ప్రణయేన వాఽపి 41**

**యచ్చాపహాసార్థమసత్కృతోఽసి**
**విహారశయ్యాసన భోజనేషు।**
**ఏకోఽథవాఽప్యచ్యుత! తత్సమక్షం**
**తత్ క్షామయే త్వామహమప్రమేయమ్।। 42**

ఓ అచ్యుతా! నీ మహిమను తెలియక అజ్ఞానంతో స్నేహితుడిగా భావిస్తూ, పొరపాటున కాని, చనువుతో కాని 'ఓ కృష్ణా! యాదవా! సఖా!' అని నిన్ను తక్కువ చేస్తూ పలికినదానిని క్షమించు. ఓ

అప్రమేయా! ఆహార విహార సమయాలలో కాని, ఇతరుల ఎదుట కాని, ఏకాంతగా ఉన్నప్పుడు కాని, పరిహాసానికై చేసిన అపచారాన్ని క్షమించు.

**పితాఽసి లోకస్య చరాచరస్య**
**త్వమస్య పూజ్యశ్చ గురుర్గరీయాన్**
**న త్వత్సమోఽస్త్యభ్యధికః కుతోఽన్యో**
**లోకత్రయేఽప్యప్రతిమప్రభావ!॥ 43**

ఓ కృష్ణా! నీవు అన్ని లోకములకు తండ్రివి, గురువువి. నీతో సమానమైనవాడు లేడు, నీ కంటె ఇతరుడు లేడు. ఇక నిన్ను మించినవాడు ఎట్లుండగలడు? నీవు సాటిలేని ప్రభావము కలవాడివి.

**తస్మాత్ ప్రణమ్య ప్రణిధాయ కాయం**
**ప్రసాదయే త్వామహమీశమీడ్యమ్।**
**పితేవ పుత్రస్య సఖేవ సఖ్యుః**
**ప్రియః ప్రియాయార్హసి దేవ! సోఢుమ్॥ 44**

కనుక ఓ ప్రభూ! నీకు సాష్టాంగ నమస్కారం చేస్తూ ప్రసన్నుడవు కమ్మని ప్రార్థిస్తున్నాను. కుమారుడిని తండ్రి క్షమించునట్లు, స్నేహితుడిని స్నేహితుడు క్షమించునట్లు, ప్రియురాలినిప్రియుడు క్షమించునట్లు నా అపరాధాలను నువ్వు క్షమించు.

**అదృష్టపూర్వం హృషితోఽస్మి దృష్ట్వా**
**భయేన చ ప్రవ్యథితం మనో మే।**
**తదేవ మే దర్శయ దేవ! రూపం**
**ప్రసీద దేవేశ! జగన్నివాస!।। 45**

ముందెన్నడు చూడని ఈ విశ్వరూపాన్ని చూసి ఆనందించాను. కాని, భయంతో నా మనస్సు కలవరపడుతోంది. కనుక దేవా! ప్రసన్నుడవై పూర్వపు సౌమ్యరూపాన్నే నాకు చూపు.

కిరీటినం గదినం చక్రహస్తమ్
ఇచ్ఛామి త్వాం ద్రష్టుమహం తథైవ।
తేనైవ రూపేణ చతుర్భుజేన
సహస్రబాహో! భవ విశ్వమూర్తే!।। 46

మొదట లాగానే కిరీటం ధరించి, గదా చక్రాలను చేత ధరించిన నీ శాంతరూపాన్నే నేను చూడగోరుతున్నాను. ఓ సహస్రబాహువా! విశ్వమూర్తీ! చతుర్భుజాలు కల ఆ రూపంతోనే కనిపించు.

*శ్రీ భగవానువాచ:*

మయా ప్రసన్నేన తవార్జునేదం
రూపం పరం దర్శితమాత్మయోగాత్
తేజోమయం విశ్వమనంతమాద్యం
యన్మే త్వదన్యేన న దృష్టపూర్వమ్।। 47

శ్రీకృష్ణ భగవానుడు పలికాడు:

అర్జునా! ప్రసన్నుడినైన నేను తేజోమయము, అనంతము, ఆద్యము, అయిన ఈ గొప్ప విశ్వరూపాన్ని నా యోగమహిమతో నీకు చూపించాను. నా ఈ రూపాన్ని నువ్వు తప్ప మరెవరూ, ఇంతవరకూ చూడలేదు.

న వేదయజ్ఞాధ్యయనైర్న దానైః
న చ క్రియాభిర్న తపోభిరుగ్రైః।
ఏవంరూపః శక్య అహం నృలోకే
ద్రష్టుం త్వదన్యేన కురుప్రవీర!।। **48**

కురుశ్రేష్ఠ! నా యీ విశ్వరూపాన్ని మానవలోకంలో నువ్వు తప్ప వేరేవరూ చూసివుండలేదు. ఎందుకంటే, వేదాధ్యయనము వలన గాని, యజ్ఞయాగాదుల వలన గాని, దానాల వలనగాని, తీవ్రమైన తపస్సువల్ల గాని యీ రూపాన్ని చూడటానికి శక్యం కాదు.

మా తే వ్యథా మా చ విమూఢభావో
దృష్ట్వా రూపం ఘోరమీదృఙ్మమేదం
వ్యపేతభీః ప్రీతమనాః పునస్త్వం
తదేవ మే రూపమిదం ప్రపశ్య।। 49

*సంజయ ఉవాచ:*

ఇత్యర్జునం వాసుదేవస్తథోక్త్వా
స్వకం రూపం దర్శయామాస భూయః।
ఆశ్వాసయామాస చ భీతమేనం
భూత్వా పునః సౌమ్యవపుర్మహాత్మా।। 50

*సంజయుడు పలికాడు:*

ఇలా అర్జునుడితో పలికి వాసుదేవుడు తన పూర్వ రూపంతో దర్శనమిచ్చాడు. సౌమ్యరూపాన్ని ధరించి భయపడిన అర్జునుడిని ఓదార్చాడు.

**అర్జున ఉవాచ:**

**దృష్ట్వేదం మానుషం రూపం తవ సౌమ్యం జనార్దన!।**
**ఇదానీమస్మిసంవృత్తః సచేతాః ప్రకృతిం గతః।। 51**

**అర్జునుడు పలికాడు:**

కృష్ణా! సౌమ్యమైన నీ యీ మనుష్యరూపాన్ని చూసి, ఇప్పుడు నా మనస్సు కుదుటపడింది. నా సహజస్థితిని పొందాను.

***శ్రీ భగవానువాచ:***

**సుదుర్దర్శమిదం రూపం దృష్టవానసి యన్మమ।**
**దేవా అప్యస్య రూపస్య నిత్యం దర్శనకాంక్షిణః।।52**

***శ్రీకృష్ణ భగవానుడు పలికాడు:***

నువ్వు చూసిన నా విశ్వరూపం ఇతరులకు అత్యంత దుర్లభమైనది. దీనిని చూడాలని దేవతలు నిత్యమూ పరితపిస్తూవుంటారు.

**నాహం వేదైర్న తపసా న దానేన న చేజ్యయా।**
**శక్య ఏవం విధో ద్రష్టుం దృష్టవానసిమాం యథా।।53**

వేదాల వన గాని, తపస్సుల వలన గాని, యజ్ఞాల వలన గాని, దానాల వలన గాని నువ్వు చూసిన ఈ విశ్వరూపాన్ని దర్శించటం సాధ్యంకాదు.

**భక్త్యా త్వనన్యయా శక్య అహమేవంవిధోఽర్జున!।**
**జ్ఞాతుం ద్రష్టుం చ తత్త్వేన ప్రవేష్టుం చ పరంతప!।।54**

ఓ పరంతపా! అర్జునా! నా ఈ విశ్వ స్వరూపాన్ని శాస్త్రం ద్వారా తెలుసుకోవాలన్నా, స్వయంగా సాక్షాత్కరించుకోవాలన్నా, యథార్థంగా అనన్యమైన భక్తితో మాత్రమే తెలుసుకోటానికి, చూడటానికి, సాధ్యపడుతుంది. దానిలోకి ప్రవేశించాలన్నా అనన్యభక్తి ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది.

**మత్కర్మకృన్మత్పరమో మద్భక్త స్సంగవర్జితః।**
**నిర్వైరస్సర్వభూతేషు యస్స మామేతి పాండవ!।।55**

అర్జునా! నా కోసమే కర్మ చేసేవాడై, నేనే పరమగతిని అనే భావం కలవాడై, నన్నే భజించేవాడై, దేనిమీదా సంగం లేనివాడై, ఏ జీవిమీదా వైరం లేనివాడై వుండేవాడే నన్ను పొందగలడు.

ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున
సంవాదే విశ్వరూపసందర్శనయోగో నామ
ఏకాదశోఽధ్యాయః

✡ ✡ ✡

# శ్రీమద్భగవద్గీతా
# అథ ద్వాదశోఽధ్యాయః
# భక్తియోగః

**అర్జున ఉవాచ:**

**ఏవం సతతయుక్తా యే భక్తాస్త్వాం పర్యుపాసతే।**
**యే చాప్యక్షరమవ్యక్తం తేషాం కే యోగవిత్తమాః॥1**

**అర్జునుడు పలికాడు:**

ఇలా నిరంతరం నీ మీదే మనస్సు నిలిపి నిన్ను ఉపాసించే భక్తులు ఉత్తములా? అవ్యక్తమైన ఆత్మస్వరూపన్ని ధ్యానించేవారు ఉత్తములా?

(సగుణోపాసన శ్రేష్ఠమా? నిర్గుణోపాసన శ్రేష్ఠమా అని అర్జునుడి ప్రశ్న.)

*శ్రీ భగవానువాచ:*

**మయ్యావేశ్య మనో యే మాం నిత్యయుక్తా ఉపాసతే।**
**శ్రద్ధయా పరయోపేతాః తే మే యుక్తతమా మతాః॥2**

*శ్రీకృష్ణ భగవానుడు పలికాడు:*

ఎవరు నాలోనే మనస్సును వుంచి, నిత్యమూ యోగస్థులై ప్రశస్తమైన శ్రద్ధతో నన్ను ఉపాసిస్తున్నారో, వారే సర్వోత్తమ యోగులు అని నా అభిప్రాయము.

**యే త్వక్షరమనిర్దేశ్యం అవ్యక్తం పర్యుపాసతే।**
**సర్వత్రగ మచింత్యం చ కూటస్థమచలం ధ్రువమ్॥3**

**సన్నియమ్యేంద్రియగ్రామం సర్వత్ర సమబుద్ధయః।**
**తే ప్రాప్నువంతి మామేవ సర్వభూతహితే రతాః॥ 4**

అయితే నిర్దేశించి చెప్పటానికి వీలుకానిది, ఏ ప్రమాణం వల్లా వ్యక్తం కానిది, అంతటా వ్యాపించి

వున్నది, ఊహల కందనిది, కూటస్థమైనది, అనగా మాయకు అధిష్ఠానంగా వున్నది, అచలమైనది, ధ్రువమైనది, నిత్యమైనది, అయిన అక్షరతత్త్వాన్ని ఇంద్రియ నిగ్రహం కలిగి "అంతటా సమబుద్ధి కలిగి" "అన్ని భూతాల హితంలోనూ ప్రీతి కలిగి" ఎవరైతే ఉపాసన చేస్తున్నారో, వారు కూడా నన్నే పొందుతున్నారు.

**క్లేశోఽధికతరస్తేషా మవ్యక్తాసక్త చేతసామ్।**
**అవ్యక్తా హి గతిర్దుఃఖం దేహవద్భిరవాప్యతే॥ 5**

నిర్గుణ పరబ్రహ్మమందు ఆసక్తి కలిగి ఉపాసించువారికి ప్రయాస అధికముగా ఉండును. ఎందుకంటే దేహాభిమానము కలవారికి నిర్గుణ పరబ్రహ్మయందు మనస్సు నిలచుట కష్టము.

**యే తు సర్వాణి కర్మాణి మయి సన్న్యస్య మత్పరాః।**
**అనన్యేనైవ యోగేన మాం ధ్యాయంత ఉపాసతే।।6**

**తేషామహం సముద్ధర్తా మృత్యుసంసారసాగరాత్।**
**భవామి నచిరాత్ పార్థ! మయ్యావేశితచేతసామ్।। 7**

పార్థా! ఎవరైతే అన్ని కర్మఫలాలను నాయందే వదిలివేసి, నేనే ముఖ్యాతిముఖ్యుడనే భావం కలవారై, అనన్యమైన యోగంతో నన్ను ధ్యానిస్తూ, ఉపాసిస్తూ వుంటారో, అటువంటివారి మనస్సు నాయందే ప్రవేశించి వుంటుంది. అనగా ఏకాగ్రీకృతమై వుంటుంది. అటువంటివారిని నేను మృత్యువుతో కలిసి వున్న సంసారమనే సాగరం నుండి త్వరగా ఉద్ధరిస్తాను.

**మయ్యేవ మన ఆధత్స్వ మయి బుద్ధిం నివేశయ।**
**నివసిష్యసి మయ్యేవ అత ఊర్ధ్వం న సంశయః।। 8**

నీ మనస్సును, బుద్ధిని నాయందే స్థిరముగా ఉంచుము. పిమ్మట నాయందే నివసింతువు. సందేహము లేదు.

**అథ చిత్తం సమాధాతుం న శక్నోషి మయి స్థిరమ్।**
**అభ్యాసయోగేన తతో మామిచ్ఛాప్తుం ధనంజయ!।।9**

ఆ విధంగా మనస్సను నామీద నిలపటానికి నీకు శక్తి లేకపోతే, అభ్యాసయోగంతో నన్ను పొందటానికి ప్రయత్నించు.

ఏరకంగా అయినా మనస్సును భగవంతుడి మీద లగ్నం చేసి తీరవలసిందే. అది సాధ్యం కానప్పుడు క్రమంగా అభ్యాసం చేసి అయినా దాన్ని సాధించాలి

అని చెపుతున్నారు. క్రమం తప్పకుండా ఒకే పనిని ఒకే సమయంలే నిత్యం చేయటాన్ని అభ్యాసం అంటారు. దీనివల్ల దినదినాభివృద్ధి కనిపిస్తుంది.

**అభ్యాసేఽప్యసమర్థోఽసి మత్కర్మపరమో భవ।**
**మదర్థమపి కర్మాణి కుర్వన్ సిద్ధిమవాప్స్యసి।। 10**

అభ్యాసం చేయటానికి కూడ శక్తిలేకపోతే, నా సంబంధమైన కర్మలు చేయటంలో ఆసక్తిడివికా! నా కోసం కర్మలు చేసినప్పటికీ మోక్షాన్ని పొందుతావు.

**అథైతదప్యశక్తోఽసి కర్తుం మద్యోగమాశ్రితః।**
**సర్వకర్మఫలత్యాగం తతః కురు యతాత్మవాన్।। 11**

నా కొరకు సత్కర్మలు చేయుటానికి కూడ అసమర్థుడవైతే, మనోనిగ్రహంతో నువ్వు చేసే సమస్త కర్మల ఫలాలను త్యాగం చెయ్యి.

**శ్రేయో హి జ్ఞానమభ్యాసాత్ జ్ఞానాద్ధ్యానం విశిష్యతే।**
**ధ్యానాత్ కర్మఫలత్యాగః త్యాగాచ్ఛాంతిరనంతరమ్॥12**

యోగాభ్యాసము కన్నా జ్ఞానయోగము; జ్ఞానము కన్నా ధ్యానయోగము; దానికన్నా సర్వకర్మ ఫలత్యాగము గొప్పది. త్యాగానికి మోక్షమే ఫలము.

**అద్వేష్టా సర్వభూతానాం మైత్రః కరుణ ఏవ చ।**
**నిర్మమో నిరహంకారః సమదుఃఖసుఖః క్షమీ॥ 13**

అన్ని ప్రాణులయందు ద్వేషము లేక మైత్రీ భావంతో ప్రేమించువాడు, అన్ని ప్రాణులయందు దయ కలవాడు, అహంకార మమకారాలు లేనివాడు, సుఖదుఃఖములందు సమభావము కలవాడు, ఓర్పు కలవాడు, నాకు ఇష్టుడు.

**సంతుష్టః సతతం యోగీ యతాత్మా దృఢనిశ్చయః।**
**మయ్యర్పితమనోబుద్ధిః యో మద్భక్తస్స మే ప్రియః॥14**

ఎల్లప్పుడూ సంతృప్తితో ఉండువాడు, దృఢమైన నిశ్చయము కలవాడు, మనోబుద్ధులను నాకు అర్పించువాడు, నాయందు భక్తిగలవాడు నాకు ఇష్టుడు.

**యస్మాన్నోద్విజతే లోకో లోకాన్నోద్విజతే చ యః।**
**హర్షామర్షభయోద్వేగైర్ముక్తోయస్స చ మే ప్రియః।।15**

ఎవడివల్ల లోకానికి ఏ భయమూ వుండదో; ఎవడు లోకంవల్ల ఏవిధమైన భయాన్ని పొందడో; ఎవడు సంతోషము, అసూయ, భయము, ఉద్వేగము వీటికి వశం కాకుండావుంటాడో; వాడు నాకు ఇష్టుడు.

**అనపేక్షః శుచిర్దక్షః ఉదాసీనో గతవ్యథః।**
**సర్వారంభ పరిత్యాగీ యో మద్భక్తస్స మే ప్రియః।।16**

దేనిమీద అపేక్ష లేనివాడు, పవిత్రుడు, కార్యదక్షత కలవాడు, పక్షపాతం లేనివాడు, దుఃఖము లేనివాడు,

సమస్త కర్మలలోను కర్తృత్వభావన లేనివాడు నాకు ప్రియుడు.

**యో న హృష్యతి న ద్వేష్టి న శోచతి న కాంక్షతి।**
**శుభాశుభపరిత్యాగీ భక్తిమాన్ యస్స మే ప్రియః।।17**

ఎవరైతే తనకిష్టమైనది లభించినపుడు సంతోషించరో, ఇష్టం కానిది లభించినప్పుడు ద్వేషించరో, తనకిష్టమైనవారి వియోగంలో దుఃఖించరో, దొరకనిదాన్ని కోరరో, శుభకర్మనీ, అశుభకర్మనీ కూడా వదిలిపెట్టగలరో, ఎవరు భక్తి కలవారో, అటువంటివాళ్ళంటే నాకు చాలా ఇష్టము.

**సమశ్శత్రౌ చ మిత్రే చ తథా మానావమానయోః।**
**శీతోష్ణసుఖదుఃఖేషు సమస్సంగ వివర్జితః।। 18**

శత్రు మిత్రులయందు, మానావమానములయందు, శీతోష్ణ ములయందు, సుఖదుఃఖముల వంటి ద్వంద్వములందు సమభావముతో ఉండువాడు, రాగవర్జితుడు, నా భక్తుడు నాకు ఇష్టుడు.

**తుల్యనిందాస్తుతిర్మౌనీ సంతుష్టో యేన కేనచిత్।**
**అనికేతః స్థిరమతిః భక్తిమాన్ మే ప్రియో నరః।। 19**

ఇతరులు తనను నిందించినా, స్తుతించినా, సమానంగా వుండేవాడు, మాటను నిగ్రహించినవాడు, శరీర రక్షణ కోసం దొరికిన దానితో తృప్తిపడేవాడు, నియతమైన నివాసం లేనివాడు, అనగా ఎక్కడంటే అక్కడ సద్దుకుపోయి ఉండగలవాడు, పరమార్థ విషయంలో నిశ్చయమైన బుద్ధికలవాడు, ఈ గుణాలన్నీ వున్న వ్యక్తి నాకు చాలా ఇష్టుడు.

**యే తు ధర్మ్యామృతమిదం యథోక్తం పర్యుపాసతే।**
**శ్రద్ధధానా మత్పరమా భక్తాస్తేఽతీవ మే ప్రియాః॥20**

ఎవరైతే శ్రద్ధతో, నన్నే లక్ష్యంగా పెట్టుకొని, నేనింతవరకూ చెప్పిన అమృతరూపమైన ధర్మాన్ని పాటిస్తారో వారు నాకత్యంత ఇష్టులు.

*ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు*
*బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున సంవాదే*
*భక్తియోగో నామ ద్వాదశోఽధ్యాయః*

# శ్రీమద్భగవద్గీతా
# అథ త్రయోదశోऽధ్యాయః
# క్షేత్రక్షేత్రజ్ఞ విభాగయోగః

**అర్జున ఉవాచ:**

ప్రకృతిం పురుషం చైవ క్షేత్రం క్షేత్రజ్ఞ మేవ చ।
ఏతద్వేదితు మిచ్ఛామి జ్ఞానం జ్ఞేయంచ కేశవ!।। **1**

**అర్జునుడు పలికాడు:**

కృష్ణా! ప్రకృతిని, పురుషుడిని, క్షేత్రాన్ని, క్షేత్రజ్ఞుడిని, జ్ఞానాన్ని, జ్ఞేయాన్ని - వీటన్నిటి గురించి తెలుసుకోవాలని కోరుతున్నాను.

**శ్రీ భగవానువాచ:**

ఇదం శరీరం కౌంతేయ! క్షేత్రమిత్యభిధీయతే।
ఏతద్యో వేత్తి తం ప్రాహుః క్షేత్రజ్ఞ ఇతి తద్విదః।। **2**

**శ్రీకృష్ణ భగవానుడు పలికాడు:**

అర్జునా! ఈ శరీరాన్ని క్షేత్రమనీ, ఈ శరీరమే నేనని భావించే జీవాత్మను క్షేత్రజ్ఞుడనీ, తత్త్వవేత్తలు అంటారు.

**క్షేత్రజ్ఞం చాపి మాం విద్ధి సర్వక్షేత్రేషు భారత!**
**క్షేత్రక్షేత్రజ్ఞయోః జ్ఞానం యత్తద్ జ్ఞానం మతం మమ॥3**

అర్జునా! అన్ని క్షేత్రాలలోనూ వుండే క్షేత్రజ్ఞుడిని అనగా జీవాత్మను నేనే అని తెలుసుకో. క్షేత్రము, క్షేత్రజ్ఞులను గురించిన జ్ఞానమే, అనగా దేహము, ఆత్మలను గురించిన జ్ఞానమే నిజమైన జ్ఞానమని నా అభిప్రాయము.

**తత్క్షేత్రం యచ్చ యాదృక్చ యద్వికారి యతశ్చ యత్।**
**స చ యో యత్ప్రభావశ్చ తత్సమానేన మే శృణు॥4**

క్షేత్రమంటే ఏమిటి? అది ఎలాంటిది? ఎటువంటి వికారాలు కలది? ఎక్కడి నుండి వచ్చింది?

క్షేత్రజ్ఞుడంటే ఎవరు? అతడి ప్రభావము ఎలాంటిది అనే విషయాలను సంగ్రహంగా చెపుతాను.

**ఋషిభిర్బహుధా గీతం ఛందోభిర్వివిధైః పృథక్।**
**బ్రహ్మసూత్రపదైశ్చైవ హేతుమద్భిర్వినిశ్చితైః।। 5**

ఈ క్షేత్రక్షేత్రజ్ఞుల తత్త్వాన్ని ఋషులు అనేక విధాలుగా వివరించారు. వేదాలు వేరువేరు విభజనలతో వివరించాయి. బ్రహ్మసూత్రాలు హేతుబద్ధంగా, నిశ్చయాత్మకంగా ఈ స్వరూపాన్ని తెలిపాయి.

**మహాభూతాన్యహంకారో బుద్ధిరవ్యక్తమేవ చ।**
**ఇంద్రియాణి దశైకం చ పంచ చేంద్రియ గోచరాః।।6**

**ఇచ్ఛా ద్వేషః సుఖం దుఃఖం సంఘాతశ్చేతనా ధృతిః।**
**ఏతత్ క్షేత్రం సమాసేన సవికారముదాహృతమ్।। 7**

పంచమహాభూతాలు, అహంకారము, బుద్ధి, మూలప్రకృతి, పదకొండు ఇంద్రియాలు (జ్ఞానేంద్రియాలు 5, కర్మేంద్రియాలు 5, మనస్సు), ఐదు ఇంద్రియ విషయాలు (శబ్ద, స్పర్శ, రస, రూప, గంధాదులు), కోరిక, ద్వేషము, సుఖము, దుఃఖము, దేహేంద్రియాల సమదాయము, తెలివి, ధైర్యము అనే వికారాలతో కూడిన సముదాయాన్ని సంగ్రహంగా 'క్షేత్రము' అని చెపుతారు.

**అమానిత్వమదంభిత్వమ్ అహింసా క్షాంతిరార్జవమ్।**
**ఆచార్యోపాసనం శౌచం స్థైర్యమాత్మవినిగ్రహః।। 8**

**ఇంద్రియార్థేషు వైరాగ్యమ్ అనహంకార ఏవ చ।**
**జన్మమృత్యుజరావ్యాధి దుఃఖదోషానుదర్శనమ్।। 9**

ఆత్మస్తుతి చేసుకోకపోవటం, తన ఘనతను తనే ప్రకటన చేసుకోక పోవటం, ఏ ప్రాణికీ కూడా కష్టం కలిగించకుండా వుండటం, ఇతరులు తప్పు చేసినా వికారం పొందక పోవటం, సూటి అయిన స్వభావం కలిగి వుండటం, గురుసేవ చేయటం, శరీరాన్ని, మనస్సును శుభ్రంగా వుంచుకోవటం, స్థిరమైన బుద్ధి కలిగి వుండటం, సహజంగా అన్నివైపులకూ పరిగెత్తే మనస్సును, ఇంద్రియాలను నిగ్రహించుకోవటం, ఇంద్రియ విషయాలలో దోషాన్ని చూసి, వైరాగ్యభావనతో వుండటం, ''నేను'' ''నాది'' నేనే చేస్తున్నాను. నేను లేనిదే ఏమీ లేదు'' అనే అహంకారం లేకుండా వుండటము, పుట్టుకలోనూ, మృత్యువులోనూ, ముసలితనంలోనూ, వ్యాధులలోనూ కల దుఃఖాలను, దోషాలను, గుర్తించటం-వీటన్నిటినీ 'జ్ఞానం' అంటారు.

**అసక్తిరనభిష్వంగః పుత్రదారగృహాదిషు।**
**నిత్యం చ సమచిత్తత్వమ్ ఇష్టానిష్టోపపత్తిషు॥ 10**

భార్యా, పిల్లలు, భర్త, ఇల్లు, డబ్బు వంటి విషయాలలో అనగా బంధానికి కారణమైన విషయాలలో ప్రీతి లేకపోవటము, మనస్సుకు పెనవేసుకోకుండా వుండటము, ఇష్టమైనవి లభించినా, ఇష్టం కానివి లభించినా, నిత్యమూ సమబుద్ధి కలిగి వుండటము, (దీనిని ''జ్ఞానము'' అంటారు.)

**మయి చానన్యయోగేన భక్తిరవ్యభిచారిణీ।**
**వివిక్తదేశ సేవిత్వమ్ అరతిర్జనసంసది॥ 11**

**అధ్యాత్మజ్ఞాననిత్యత్వం తత్త్వజ్ఞానార్థదర్శనమ్।**
**ఏతద్జ్ఞానమితి ప్రోక్తమ్ అజ్ఞానం యదతోఽన్యథా॥12**

నాయందు, అనగా ఈశ్వరునియందు అనన్యమైన యోగంతో  చలనం లేని భక్తి కలిగి వుండటము, అరణ్యము, దేవాలయము, నదీతీరము వంటి ఏకాంత ప్రదేశాలలో వుండాలనే కోరిక కలిగి వుండటము, సంస్కారంలేని అజ్ఞానులైన జనం మధ్యలో వుండటానికి ఇష్టపడక పోవటము, అధ్యాత్మ జ్ఞానంలో నిత్యమైన ప్రీతి కలిగి వుండి, దాన్నే ఆలోచిస్తూ వుండటము, ఈ గుణాలను గూడా "జ్ఞానము" అంటారు. పైన చెప్పినవన్నీ జ్ఞానాన్ని కలిగిస్తాయి కనుక, వాటిని జ్ఞానం అంటారు. "అమానిత్వం - అని ప్రారంభించి, ఇప్పటిదాకా చెప్పిన విషయాలన్నిటికీ భిన్నమైనవాటినే "అజ్ఞానము" అంటారు.

**జ్ఞేయం యత్తత్ ప్రవక్ష్యామి**
**యద్ జ్ఞాత్వాఽమృతమశ్నుతే।**
**అనాదిమత్పరం బ్రహ్మ**
**న సత్తన్నాసదుచ్యతే।।** **13**

దేనిని తెలుసుకోవటం వల్ల జీవుడు మోక్షాన్ని పొందుతాడో, ఆ పరబ్రహ్మను గురించి చెపుతాను. అది అనాదియైనది. సత్తు అని గాని, అసత్తు అని గాని చెప్పటానికి వీలులేనిది.

**సర్వతః పాణిపాదం తత్ సర్వతోఽక్షిశిరోముఖమ్।**
**సర్వతః శ్రుతిమల్లోకే సర్వమావృత్య తిష్ఠతి।।** **14**

అది అంతటా చేతులు, కాళ్ళు కలిగి; అంతతా కళ్ళు, ముఖాలు కలిగి; అంతటా చెవులను కలిగి; లోకంలో సర్వాన్నీ ఆవరించుకొని వుంది.

**సర్వేంద్రియగుణాభాసం సర్వేంద్రియవివర్జితమ్।**
**అసక్తం సర్వభృచ్చైవ నిర్గుణం గుణభోక్తృ చ॥ 15**

ఆ బ్రహ్మము సమస్త ఇంద్రియాల గుణాలను ప్రకాశింపచేసేది అయినా సమస్త ఇంద్రియాలు లేనిది; దేనినీ అంటనిది అయినా అన్నింటికీ ఆధారమైనది; గుణరహితమైనది, గుణాలను అనుభవించేది

**బహిరంతశ్చ భూతానామ్ అచరం చరమేవ చ।**
**సూక్ష్మత్వాత్ తదవిజ్ఞేయం దూరస్థం చాంతికే చ తత్॥16**

అది సర్వప్రాణులకు లోపల, బయట వుండేది; కదలనిది, కదిలేది; అతి సూక్ష్మ మైనది కావడంవల్ల (అజ్ఞానులకు) తెలుసుకోవడానికి శక్యం కానిది; దూరంగానూ, దగ్గరగానూ వుండేది.

(అజ్ఞనావస్థలో చాలా దూరంగా వున్నట్లు అనిపించేది, జ్ఞానావస్థలో తానే అయినది ఆత్మ.)

**అవిభక్తం చ భూతేషు విభక్తమివ చ స్థితమ్।**
**భూతభర్తృ చ తద్ జ్ఞేయం గ్రసిష్ణు ప్రభవిష్ణు చ।।17**

(ఆ బ్రహ్మము) విభజనకు వీలులేకుండా అంతటా వ్యాపించినదైనా, జీవుల రూపంలో విభజింపబడినట్లు కనిపిస్తుంది. సృష్టి, స్థితి, సంహారాలను చేసేదిగా దానిని తెలుసుకోవాలి.

**జ్యోతిషామపి తజ్జ్యోతిః తమసః పరముచ్య తే।**
**జ్ఞానం జ్ఞేయం జ్ఞానగమ్యం హృది సర్వస్య విష్ఠితమ్।।18**

(ఆ బ్రహ్మము) ప్రకాశించే వస్తువులకు కూడా ప్రకాశాన్నిచ్చేది, అజ్ఞానాంధకారానికి అవతల ఉన్నది, అందరి హృదయములందు ఉన్నది, జ్ఞానము చేతనే తెలియదగినది, జ్ఞానస్వరూపమైనది, తెలియదగినది.

**ఇతి క్షేత్రం తథా జ్ఞానం జ్ఞేయం చోక్తం సమాసతః।**
**మద్భక్త ఏతద్విజ్ఞాయ మద్భావాయోపపద్యతే।। 19**

క్షేత్రము, జ్ఞానము, జ్ఞేయము అనేవాటి గురించి సంక్షిప్తంగా వివరించాను. ఈ తత్త్వాన్ని తెలిసికొన్న నా భక్తుడు నా భావాన్ని (మోక్షాన్ని) పొందుతాడు.

**ప్రకృతిం పురుషం చైవ విద్ధ్యనాదీ ఉభావపి।**
**వికారాంశ్చ గుణాంశ్చైవ విద్ధి ప్రకృతిసంభవాన్।।20**

ప్రకృతి, పురుషులు అనాదిగా వున్నారనీ; వికారాలు, గుణాలు ప్రకృతి నుండే ఏర్పడుతున్నాయనీ తెలుసుకో.

**కార్యకరణకర్తృత్వే హేతుః ప్రకృతిరుచ్యతే।**
**పురుషః సుఖదుఃఖానాం భోక్తృత్వే హేతురుచ్యతే।।21**

శరీరం ప్రకృతి వలన కలిగినది. జీవుడు అందులో సుఖుదుఃఖాలను అనుభవిస్తున్నాడు. క్షేత్రానికి ప్రకృతి కారణం. క్షేత్రంలో సుఖదుఃఖాలను అనుభవించటానికి పురుషుడు (జీవాత్మ) కారణం.

**పురుషః ప్రకృతిస్థో హి భుంక్తే ప్రకృతిజాన్ గుణాన్।**
**కారణం గుణసంగోఽస్య సదసద్యోని జన్మసు।। 22**

ప్రకృతిలో ఉండే పురుషుడు ఆ ప్రకృతివల్ల కలిగే గుణాలను అనుభవిస్తాడు. గుణసాంగత్యమే పురుషుడు ఉచ్చ, నీచ జన్మలను పొందటానికి కారణం.

**ఉపద్రష్టాఽనుమంతా చ భర్తా భోక్తా మహేశ్వరః।**
**పరమాత్మేతి చాప్యుక్తో దేహేఽస్మిన్ పురుషః పరః।।23**

ఈ శరీరంలోని పరమపురుషుడు సాక్షి అని, భర్త అని, భోక్త అని, మహేశ్వరుడని, పరమాత్మ అని చెప్పబడుతున్నాడు.

**య ఏవం వేత్తి పురుషం ప్రకృతిం చ గుణైస్సహ।**
**సర్వథా వర్తమానోఽపి న స భూయోఽభిజాయతే।।24**

ఎవడు ఈ విధంగా పుడుషుడిని, గుణాలతో కూడిన ప్రకృతి తత్త్వాన్ని తెలుసుకొంటాడో, అతడెలా జీవించినా పునర్జన్మ పొందడు.

**ధ్యానేనాత్మని పశ్యంతి కేచిదాత్మానమాత్మనా।**
**అన్యే సాంఖ్యేన యోగేన కర్మయోగేన చాపరే।।25**

కొందరు ధ్యానయెగం ద్వారా తమలోనే పరమాత్మను దర్శిస్తున్నారు. కొందరు జ్ఞానయోగం ద్వారాను, మరికొందరు కర్మయోగం ద్వారాను పరమాత్మను దర్శిస్తున్నారు.

**అన్యే త్వేవమజానంతః శ్రుత్వాఽన్యేభ్య ఉపాసతే।**
**తేఽపి చాతితరంత్యేవ మృత్యుం శ్రుతిపరాయణాః।।26**

ఈ మార్గాల ద్వారా పరమాత్మను తెలిసికోలేని కొందరు, తత్త్వజ్ఞానులైన ఇతరుల వాక్యాలపై విశ్వాసముంచి ఉపాసన చేస్తున్నారు. వారు కూడ మృత్యురూపమైన ఈ సంసారాన్నుండి తప్పక బయటపడతారు.

**యావత్సంజాయతే కించిత్ సత్త్వం స్థావరజంగమమ్।**
**క్షేత్రక్షేత్రజ్ఞ సంయోగాత్ తద్విద్ధి భరతర్షభ!।। 27**

అర్జునా! ఈ జగత్తులో స్థావరజంగమ రూపమైన ప్రాణికోటి ఏదైతే వుందో, అదంతా ప్రకృతి-పురుషుల కలయికవల్లనే పుడుతోందని గ్రహించు.

**సమం సర్వేషు భూతేషు తిష్ఠంతం పరమేశ్వరమ్।**
**వినశ్యత్స్వవినశ్యంతం యః పశ్యతి స పశ్యతి।।28**

అన్ని భూతాలలోనూ సమంగా వుంటూ, అవి నశించినా కూడా నశించకుండా వుండే పరమేశ్వరుడిని ఎవరు చూడగలరో, వారే చూపు వున్నవారు. (మిగతావారు చూస్తున్నా గుడ్డివారి కిందే లెక్క.)

**సమం పశ్యన్ హి సర్వత్ర సమవస్థితమీశ్వరమ్।**
**న హినస్త్యాత్మనాఽఽత్మానం తతో యాతి పరాం గతిమ్।।**
**29**

పరమాత్మను సమస్త ప్రాణులలోను సమంగా ఉన్నట్లుగా చూసేవాడు తన ఆత్మను తాను హింసించుకోడు. అందువలన అతడు పరమగతిని పొందుతాడు.

**ప్రకృత్యైవ చ కర్మాణి క్రియమాణాని సర్వశః।**
**యః పశ్యతి తథాఽత్మానమ్ అకర్తారం స పశ్యతి।।30**

అన్నివిధాలైన కర్మలు ప్రకృతి ద్వారానే జరుగుతున్నాయనీ ఆత్మ కర్తకాదనీ తెలుసుకొన్నవాడే సరిగా తెలిసినవాడు.

**యదా భూతపృథగ్భావమ్ ఏకస్థమనుపశ్యతి।**
**తత ఏవ చ విస్తారం బ్రహ్మ సంపద్యతే తదా।। 31**

వేర్వేరుగా కనిపించే సమస్త ప్రాణులు ఒకే పరమాత్మలో స్థితమై ఉన్నాయనీ, అక్కడ నుండే విస్తరిస్తున్నాయనీ గ్రహించిన మానవుడు బ్రహ్మాన్ని పొందుతాడు.

అనేకత్వము నందు ఏకత్వము, ఏకత్వము నుండి అనేకత్వము వచ్చినట్లుగా తెలిసికొన్నవాడు తానుకూడా బ్రహ్మమే అవుతున్నాడు.

**అనాదిత్వాన్నిర్గుణత్వాత్ పరమాత్మాఽయమవ్యయః।**
**శరీరస్థోఽపి కౌంతేయ! న కరోతి న లిప్యతే।। 32**

నాశరహితుడైన పరమాత్మ శరీరములందు ఉన్నప్పటికీ కారణరహితుడు, నిర్గుణుడు అవటం వలన, ఏ కర్మలకు కర్త కాడు. ఏ కర్మఫలము అతనినంటదు.

**యథా సర్వగతం సౌక్ష్మ్యాత్ ఆకాశం నోపలిప్యతే।**
**సర్వత్రావస్థితో దేహే తథాఽఽత్మా నోపలిప్యతే।। 33**

అంతటా వ్యాపించియున్నా, సూక్ష్మమైన ఆకాశం ఏవిధంగా దేనిచేతా అంటబడదో, అలాగే దేహమంతటా వ్యాపించి ఉన్నా ఆత్మ అంటబడదు.

**యథా ప్రకాశయత్యేకః కృత్స్నం లోకమిమం రవిః।**
**క్షేత్రం క్షేత్రీ తథా కృత్స్నం ప్రకాశయతి భారత॥34**

ఏవిధంగా సూర్యుడొక్కడే యావత్తు లోకాన్ని ప్రకాశింపచేస్తున్నాడో, అలాగే క్షేత్రజ్ఞుడైన పరమాత్మ యావత్తు క్షేత్రాన్నీ ప్రకాశింపచేస్తున్నాడు.

**క్షేత్రక్షేత్రజ్ఞయోరేవమ్ అంతరం జ్ఞానచక్షుషా।**
**భూతప్రకృతిమోక్షం చ యే విదుర్యాంతి తే పరమ్॥35**

ఈ విధంగా క్షేత్రక్షేత్రజ్ఞుల భేదాన్ని, భూతాలకు కారణమైన ప్రకృతి నుండి ముక్తి పొందే పద్ధతిని, జ్ఞానదృష్టితో ఎవరు తెలుసుకొంటారో వారు పరమపదాన్ని పొందుతారు.

ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున
సంవాదే క్షేత్రక్షేత్రజ్ఞవిభాగ యోగో నామ
త్రయోదశోఽధ్యాయః

# శ్రీమద్భగవద్గీతా
# అథ చతుర్దశోఽధ్యాయః
# గుణత్రయ విభాగయోగః

*శ్రీభగవానువాచ:*

**పరం భూయః ప్రవక్ష్యామి జ్ఞానానాం జ్ఞానముత్తమమ్।**
**యద్ జ్ఞాత్వా మునయస్సర్వే పరాం సిద్ధిమితో గతాః।।1**

*శ్రీకృష్ణ భగవానుడు పలికాడు:*

దేనిని తెలుసుకోవటంవల్ల మునులందరు సంసారబంధాలనుండి విముక్తులై మోక్షాన్ని పొందారో, అలాంటి ఉత్కృష్టమైన, జ్ఞానాలలోకెల్లా ఉత్తమమైన జ్ఞానాన్ని నీకు మళ్ళీ చెపుతాను.

**ఇదం జ్ఞానముపాశ్రిత్య మమ సాధర్మ్యమాగతాః।**
**సర్గేఽపి నోపజాయంతే ప్రళయే న వ్యథంతి చ।। 2**

ఈ జ్ఞానాన్ని ఆశ్రయించి నా స్వరూపాన్ని పొందినవాళ్ళు సృష్టి సమయంలో జన్మించరు, ప్రళయం సంభవించినప్పుడు నాశం పొందరు.

**మమ యోనిర్మహద్బ్రహ్మ తస్మిన్ గర్భం దధామ్యహమ్।**
**సంభవః సర్వభూతానాం తతో భవతి భారత॥ 3**

అర్జునా! గొప్పదైన మూలప్రకృతి నాకు యోని (జీవోత్పత్తి స్థానము). అందులో నేను చైతన్యరూపమైన సృష్టిబీజన్ని ఉంచుతున్నందువల్ల సమస్త ప్రాణులు పుడుతున్నాయి.

**సర్వయోనిషు కౌంతేయ! మూర్తయః సంభవంతి యాః।**
**తాసాం బ్రహ్మ మహద్యోనిః అహం బీజప్రదః పితా॥4**

సమస్త జాతులలోను ఏయే శరీరాలు ఆవిర్భవిస్తున్నాయో వాటన్నింటికి మూలప్రకృతే తల్లి. బీజాన్ని యిచ్చే తండ్రిని నేను.

**సత్త్వం రజస్తమ ఇతి గుణాః ప్రకృతి సంభవాః।**
**నిబధ్నంతి మహాబాహో! దేహే దేహినమవ్యయమ్॥5**

ఓ మహాబాహూ! అర్జునా! ప్రకృతివల్ల సంభవించే సత్త్వము, రజస్సు, తమస్సు అనే ఈ మూడు గుణాలు, దేహంలో చేరి అవ్యయుడైన దేహిని అనగా, ఆత్మను బంధిస్తున్నట్టుగా కన్పిస్తున్నాయి.

**తత్ర సత్త్వం నిర్మలత్వాత్ ప్రకాశకమనామయమ్।**
**సుఖసంగేన బధ్నాతి జ్ఞానసంగేన చానఘ!॥ 6**

వాటిలో సత్త్వగుణము నిర్మలమైనది కావటం వలన అది ప్రకాశంతో కూడినది, బాధలు లేనిది. కాని అది సుఖం మీద, జ్ఞానం మీద ఆసక్తిని కలుగచేసి జీవుడిని బంధిస్తోంది.

**రజో రాగాత్మకం విద్ధి తృష్ణాసంగసముద్భవమ్।**
**తన్నిబధ్నాతి కౌంతేయ! కర్మసంగేన దేహినమ్॥ 7**

రజోగుణం రాగపూరితమైనది. తృష్ణను ఆసక్తిని కలిగిస్తుంది. కర్మలయందు, కర్మఫలాలయందు ఆసక్తిని కలిగించి అది ఆత్మను బంధిస్తుంది.

**తమస్త్వజ్ఞానజం విద్ధి మోహనం సర్వదేహినామ్।**
**ప్రమాదాలస్యనిద్రాభిః తన్నిబధ్నాతి భారత!।। 8**

ఇక అజ్ఞానం వల్ల జనించే తమోగుణం జీవులందరినీ మోహంలో పడేస్తుంది. పరాకు, బద్ధకం, నిద్రలతో ఆత్మను శరీరంలో బంధిస్తుంది.

**సత్త్వం సుఖే సంజయతి రజః కర్మణి భారత!।**
**జ్ఞానమావృత్య తు తమః ప్రమాదే సంజయత్యుత।।9**

ఆ గుణాలలో సత్త్వగుణము, సుఖవిషయంలో సంగాన్ని కలిగిస్తుంది. రజస్సు కర్మలలో సంగాన్ని కలిగిస్తుంది. తమస్సు జ్ఞానాన్ని ఆవరించి ప్రమాదంలో అనగా కర్తవ్య విస్మరణలో సంగాన్ని కలిగిస్తుంది.

**రజస్తమశ్చాభిభూయ సత్త్వం భవతి భారత!।**
**రజఃసత్త్వం తమశ్చైవ తమఃసత్త్వం రజస్తథా।। 10**

రజస్తమో గుణాలను అణిచి సత్త్వగుణం వృద్ధి చెందుతుంది. సత్త్వ, తమో గుణాలను అణిచి రజోగుణం వృద్ధి చెందుతుంది. అలాగే సత్త్వ, రజోగుణాలను అణిచి తమోగుణం వృద్ధి చెందుతుంది.

**సర్వద్వారేషు దేహేఽస్మిన్ ప్రకాశ ఉపజాయతే।**
**జ్ఞానం యదా తదా విద్యాత్ వివృద్ధం సత్త్వమిత్యుత।।11**

శరీరంలోని అన్ని ఇంద్రియాల నుండి ప్రకాశరూపమైన జ్ఞానం ప్రసరిస్తున్నప్పుడు సత్త్వగుణం వృద్ధిపొందిందని తెలుసుకోవాలి.

**లోభః ప్రవృత్తి రారంభః కర్మణామశ మః స్పృహా।**
**రజస్యేతాని జాయంతే వివృద్ధే భరతర్షభ!।। 12**

రజోగుణం వృద్ధిచెందుతున్నప్పుడు లోభము, కామ్యకర్మలమీద ఆసక్తి, అశాంతి, ఆశ అనే లక్షణాలు కలుగుతాయి.

**అప్రకాశోఽప్రవృత్తిశ్చ ప్రమాదో మోహ ఏవ చ।**
**తమస్యేతాని జాయంతే వివృద్ధే కురునందన!।। 13**

తమస్సు వృద్ధిపొందుతున్నప్పుడు అధిక నిద్ర, అధిక మోహము, సోమరితనము, విపరీతార్థము చేసికోవటము, అజ్ఞానము, అజాగ్రత్త, స్తబ్ధత్వము వంటివి కలుగుతాయి.

**యదా సత్త్వే ప్రవృద్ధే తు ప్రలయం యాతి దేహభృత్।**
**తదోత్తమవిదాం లోకాన్ అమలాన్ ప్రతిపద్యతే।। 14**

సత్త్వగుణం అధికంగా వున్నప్పుడు మరణించేవాడు, పుణ్యాత్ములు పొందే సర్వాది ఉత్తమలోకాలను పొందుతాడు.

**రజసి ప్రలయం గత్వా కర్మసంగిషు జాయతే।**
**తథా ప్రలీనస్తమసి మూఢయోనిషు జాయతే।। 15**

రజోగుణ ప్రధానుడుగా మరణించేవాడు కర్మాసక్తులైన మానవులలో జన్మిస్తాడు. తమోగుణం వృద్ధి చెందినప్పుడు మరణించే మానవుడు పామరులకు గాని, పశుపక్ష్యాది నీచ యోనులలోగాని జన్మిస్తాడు.

**కర్మణః సుకృతస్యాహుః సాత్త్వికం నిర్మలం ఫలమ్।**
**రజసస్తు ఫలం దుఃఖమ్ అజ్ఞానం తమసః ఫలమ్।।16**

సత్కర్మల ఫలితంగా సత్త్వగుణ సంబంధమైన నిర్మల సుఖము, జ్ఞానము; రజోగుణ కర్మలకు దుఃఖము, తామస కర్మల వల్ల అజ్ఞానము కలుగుతాయి.

**సత్త్వాత్ సంజాయతే జ్ఞానం రజసో లోభ ఏవ చ।**
**ప్రమాదమోహౌ తమసో భవతోఽజ్ఞానమేవ చ।। 17**

సత్వగుణంవల్ల జ్ఞానము, రజోగుణంవల్ల లోభము, తమస్సువల్ల అజాగ్రత, అజ్ఞానము, మోహము కలుగుతాయి.

**ఊర్ధ్వం గచ్ఛంతి సత్త్వస్థా మధ్యే తిష్ఠంతి రాజసాః।**
**జఘన్యగుణవృత్తిస్థా అధో గచ్ఛంతి తామసాః।। 18**

సత్త్వగుణం ప్రధానంగా కలవారు ఊర్ధ్వలోకాలను అనగా దేవలోకాలను పొందుతారు. రజోగుణం కలవారు మనుష్యులై పుడతారు. అనగా మధ్యలో వుంటారు. తమోగుణవంతులు పశువులు, పక్షులు, మొదలైన క్షుద్రజంతువులుగా పుడతారు. అనగా అధోగతికి పోతారు.

**నాన్యం గుణేభ్యః కర్తారం యదా ద్రష్టాఽనుపశ్యతి।**
**గుణేభ్యశ్చ పరం వేత్తి మద్భావం సోఽధిగచ్ఛతి॥19**

కర్మలన్నిటికీ గుణాలు తప్ప వేరే కర్తలేదని గుర్తించి, గుణాలకు అతీతమైనదాన్ని (బ్రహ్మాన్ని) తెలుసుకొన్న వివేకి మోక్షాన్ని పొందుతున్నాడు.

**గుణానేతానతీత్య త్రీన్ దేహీ దేహసముద్భవాన్।**
**జన్మమృత్యుజరాదుఃఖైః విముక్తోఽమృతమశ్నుతే॥20**

శరీర ఉత్పత్తికి కారణమైన ఈ మూడు గుణాలను అధిగమించినవాడు చావుపుట్టుకలు, ముసలితనం, దుఃఖం - వీటినుండి విముక్తుడై అమృతపదాన్ని (మోక్షాన్ని) పొందుతాడు.

**అర్జున ఉవాచ:**

**కైర్లింగైస్ త్రీన్ గుణానేతాన్ అతీతో భవతి ప్రభో!।**
**కిమాచారః కథం చైతాన్ త్రీన్ గుణానతివర్తతే॥ 21**

**అర్జునుడు పలికాడు:**

ప్రభూ! ఈ మూడు గుణాలను దాటినవాడి లక్షణాలు ఏమిటి? అతడి ప్రవర్తన ఎలావుంటుంది? త్రిగుణాలను అతడు ఎలా దాటగలుగుతాడు?

**శ్రీభగవానువాచ:**

**ప్రకాశం చ ప్రవృత్తిం చ మోహమేవ చ పాండవ!।**
**న ద్వేష్టి సంప్రవృత్తాని న నివృత్తాని కాంక్షతి।। 22**

**శ్రీకృష్ణ భగవానుడు పలికాడు:**

అర్జునా! (గుణాతీతుడు తటస్థుడు కనుక) సత్త్వగుణసంబంధమైన ప్రకాశముగాని, (సుఖము), రజోగుణ సంబంధమైన కార్యప్రవృత్తిగాని, తమోగుణ సంబంధమైన మోహముగాని ఏర్పడినప్పుడు ద్వేషించడు; పోయినప్పుడు వాటిని ఆక్షాంక్షించడు

**ఉదాసీనవదాసీనో గుణైర్యో న విచాల్యతే।**

**గుణా వర్తంత ఇత్యేవ యోఽవతిష్ఠతి నేంగతే।। 23**

(గుణాతీతుడు) ఉదాసీనుడై వుంటూ, సర్వకార్యాలలోనూ గుణాలే ప్రవర్తిస్తున్నాయని గ్రహించి, గుణాల వల్ల ఏమాత్రము చలించక, స్థిరచిత్తుడై వుంటాడు.

**సమదుఃఖసుఖః స్వస్థః సమలోష్టాశ్మకాంచనః।**

**తుల్యప్రియాప్రియో ధీరః తుల్యనిందాత్మసంస్తుతిః।।24**

సుఖ-దుఃఖాను, మట్టి-బంగారాలను; ప్రియాప్రియాలను, నిందాస్తుతులను ఎవడు సమానంగా చూస్తాడో (అతడు గుణాతీతుడు)

**మానావమానయోస్తుల్యః తుల్యో మిత్రారిపక్షయోః।**

**సర్వారంభ పరిత్యాగీ గుణాతీతః స ఉచ్యతే।। 25**

మానావమానములయందు, శత్రుమిత్రులయందు సమదృష్టి కలవాడు, సమస్త కర్మలను త్యజించినవాడు, (కర్తృత్వబుద్ధిని వదిలినవాడు) గుణాతీతుడని చెప్పబడును.

(సమస్త కార్యాలను త్యజించినవాడు అంటే నిరంతరం బ్రహ్మనిష్ఠలో ఉన్నవాడు అని చెప్పవచ్చు. లేదా కర్మలను వదిలినవాడు అని కాక, కర్మఫలాన్ని త్యాగం చేసినవాడనీ, కర్తృత్వ బుద్ధిని వదిలినవాడని చెప్పవచ్చు. ఎందుకంటే ఒక కార్యాన్ని ఫలాపేక్ష లేకుండా చేసినా, దాని వలన మానావమానములు, శత్రుమిత్రులు కలుగవచ్చు. అప్పుడే సమత్వబుద్ధితో ఉండాలి. ఏ కార్యాలు చేయనివాడికి సమత్వచిత్తము లభించదు. అతడు స్తబ్ధుడిగా ఉంటున్నాడు.)

**మాం చ యోఽవ్యభిచారేణ భక్తియోగేన సేవతే।**

**స గుణాన్ సమతీత్యైతాన్ బ్రహ్మభూయాయ కల్పతే॥26**

నిశ్చలమైన భక్తితో ఎవరైతే నన్ను సేవిస్తున్నారో, ఉపాసిస్తున్నారో, వారు ఈ గుణాలను దాటి, బ్రహ్మభావం కలవారు అవటానికి అనగా, నాలో చేరటానికి సమర్థులవుతున్నారు.

**బ్రహ్మణో హి ప్రతిష్ఠాఽహమ్ అమృతస్యావ్యయస్య చ।**

**శాశ్వతస్య చ ధర్మస్య సుఖస్యైకాంతికస్య చ॥ 27**

ఎందువల్లనంటే, నాశరహితము, నిర్వికారము, శాశ్వత ధర్మస్వరూపము, అఖండ ఆనందస్వరూపము అయిన బ్రహ్మనికి నేనే ఆధారము.

**ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు**

**బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున**

**సంవాదే గుణత్రయవిభాగ యోగో నామ**

**చతుర్దశోఽధ్యాయః**

# శ్రీమద్భగవద్గీతా
# అథ పంచదశోఽధ్యాయః
# పురుషోత్తమప్రాప్తియోగః

*శ్రీభగవానువాచ:*

**ఊర్ధ్వమూలమధశ్శాకమ్ అశ్వత్థం ప్రాహురవ్యయమ్।**
**ఛందాంసి యస్య పర్ణాని యస్తం వేద స వేదవిత్॥1**

*శ్రీకృష్ణ భగవానుడు పలికాడు:*

పై భాగంలో వేళ్లు కలిగి, కింది వైపుకు కొమ్మలు కలిగిన రావిచెట్టు ఒకటి, అవ్యయంగా వుందని పెద్దలు చెపుతున్నారు. దాని ఆకులే వేదాలు. ఇలాంటి వృక్షాన్ని ఎవరు తెలుసుకుంటారో వారే వేదవేత్తలు.

(సంసారమనే అశ్వత్థవృక్షము కాలరూపమైనది.) మాయామయమైన సంసారవృక్షానికి మహత్తు, అహంకారము, తన్మాత్రలు, మొదలైనవి కింద వుండే శాఖలు. మాయే మూలము. సంసార వృక్షాన్ని రక్షించేవి వేదాలనే ఆకులు-అని ఇక్కడ సంకేతాల అంతరార్థం.

**అధశ్చోర్ధ్వం ప్రసృతాస్తస్య శాఖా**
**గుణప్రవృద్ధా విషయప్రవాలాః।**
**అధశ్చమూలాన్యనుసంతతాని**
**కర్మానుబంధీని మనుష్యలోకే॥ 2**

ఆ సంసార వృక్షపు కొమ్మలు గుణాలతో వృద్ధిపొందుతూ, విషయసుఖాలనే చిగుళ్ళను కలిగి, క్రిందికీ, పైకి విస్తరించుకొని వున్నాయి. దాని వేళ్ళు క్రిందకు బాగా పాతుకొని వుండి, మనుష్యలోకం అంతా వ్యాపించి కర్మలతో బంధిస్తాయి.

న రూపమస్యేహ తథోపలభ్యతే
నాంతో న చాదిర్న చ సంప్రతిష్ఠా।
అశ్వత్థమేనం సువిరూఢమూలమ్
అసంగశస్త్రేణ దృఢేన ఛిత్వా।। 3

ఈ సంసారవృక్ష స్వరూపం ఆ ప్రకారంగా(వెనుక శ్లోకంలో చెప్పిన విధంగా) కనుపించదు. దాని ఆదిమధ్యాంతాలు ఎవరికీ కనుపించవు. బలంగా పాతుకుపోయిన వేళ్ళతో వున్న ఈ అశ్వత్థ వృక్షాన్ని అసంగమనే బలమైన ఆయుధంతో ఛేదించి,

తతః పదం తత్పరిమార్గితవ్యం
యస్మిన్ గతా న నివర్తంతి భూయః।
తమేవ చాద్యం పురుషం ప్రపద్యే
యతః ప్రవృత్తిః ప్రసృతా పురాణీ।। 4

ఆ తరువాత, ఏ స్థానాన్ని పొందినవారు తిరిగి వెనుకకురారో (పునర్జన్మ వుండదో) ఆ పరమపదాన్ని వెదకాలి. (దానికై) ఎవరి నుండి అనాదియైన ఈ సంసార వృక్షం వ్యాప్తిచెందిందో అట్టి ఆదిపురుషుడైన పరమాత్మను శరణు పొందాలి.

(ఈ సమస్త బ్రహ్మాండంలో ఏ లోకానికి వెళ్ళినా కాలానుగుణంగా మళ్ళీ వెనక్కి తిరిగి రావలసిందే, జన్మ తీసుకోవలసిందే. ఆత్మ పదాన్ని, మోక్షాన్ని పొందినవారికి మాత్రమే తిరిగి జన్మ ఉండదు. భగవంతుడిని ఆశ్రయించి ఆ శాశ్వతపదాన్ని పొందటానికి ప్రయత్నించాలి.)

**నిర్మానమోహా జితసంగదోషా**
**అధ్యాత్మనిత్యా వినివృత్తకామాః।**
**ద్వంద్వైర్విముక్తాః సుఖదుఃఖసంజ్ఞైః**
**గచ్ఛంత్యమూఢాః పదమవ్యయం తత్** 5

అభిమానము , అవివేకము లేనివారు; సంగాన్ని జయించిన వారు, ఆత్మజ్ఞానతత్పరులు, విషయవాంఛల్ని త్యజించినవారు, సుఖదుఃఖాలనే ద్వంద్వాలకు అతీతులు అయిన జ్ఞానులు శాశ్వతమైన ఆ బ్రహ్మపదాన్ని పొందుతున్నారు.

**న తద్భాసయతే సూర్యో న శశాంకో న పావకః।**
**యద్గత్వా న నివర్తంతే తద్ధామ పరమం మమ।। 6**

ఆ పరమపదాన్ని, పరమాత్మ స్థానాన్ని, సూర్యుడు, చంద్రుడు, అగ్ని కూడా ప్రకాశింప చేయలేరు. ఏ స్థానాన్ని చేరినవారికి మళ్ళీ తిరిగి రావటం అనేది లేదో, అదే నా స్థానము.

**మమైవాంశో జీవలోకే జీవభూత స్సనాతనః।**
**మనఃషష్ఠానీంద్రియాణి ప్రకృతిస్థాని కర్షతి।। 7**

నాయొక్క శాశ్వతమైన ఒక అంశమే జీవలోకంలో జీవాత్మగా వుంటూ ప్రకృతిలోని పంచ జ్ఞానేంద్రియాలను, మనస్సును ఆకర్షిస్తుంది.

**శరీరం యదవాప్నోతి యచ్చాప్యుత్క్రామతీశ్వరః।**
**గృహీత్వైతాని సంయాతి వాయుర్గంధానివాశయాత్।।8**

పూలలోని వాసనను వాయువు ఏవిధంగా తీసుకొనిపోతుందో అదేవిధంగా, జీవాత్మ దేహాన్ని ధరించేటప్పుడూ, విడిచిపెట్టేడప్పుడూ పంచేంద్రియాలను, మనస్సునూ తీసుకొని పోతాడు.

**శ్రోత్రం చక్షుః స్పర్శనం చ రసనం ఘ్రాణమేవ చ।**
**అధిష్ఠాయ మనశ్చాయం విషయానుపసేవతే।। 9**

చెవి, కన్ను, చర్మము, నాలుక, ముక్కు అనే జ్ఞానేంద్రియాలను, మనస్సునూ ఆశ్రయించి జీవుడు విషయాలను అనుభవిస్తాడు.

**ఉత్క్రామంతం స్థితం వాఽపి భుంజానం వా గుణాన్వితమ్।**
**విమూఢా నానుపశ్యన్తి పశ్యంతి జ్ఞానచక్షుషః।। 10**

శరీరం నుండి నిష్క్రమిస్తున్నప్పుడు గానీ, శరీరంలో ఉన్నప్పుడు గానీ, విషయాలను అనుభవిస్తున్నప్పుడుగానీ, గుణాలతో ఉన్నప్పుడు గానీ, ఈ జీవాత్మను మూఢులు చూడలేరు. జ్ఞానులు మాత్రమే చూడగలరు (తెలిసికొనగలరు)

**యతంతో యోగినశ్చైనం పశ్యంత్యాత్మ న్యవస్థితమ్।**
**యతంతోఽప్యకృతాత్మానో నైనం పశ్యంత్యచేతసః।।11**

ప్రయత్నం చేస్తున్న యోగులు తమలోని ఆత్మను దర్శిస్తారు. చిత్తశుద్ధిలేని ఎంతగా ప్రయత్నించినా ఆత్మను తెలసుకోలేరు.

**యదాదిత్యగతం తేజో జగద్భాసయతేఽఖిలమ్।**

**యచ్చన్ద్రమసి యచ్చాగ్నౌ తత్తేజో విద్ధి మామకమ్।।12**

లోకములకు చల్లదనము, కాంతినిచ్చు చంద్రుడు, వేడినిచ్చు అగ్ని, వేడి వెలుగులనిచ్చు సూర్యుడు, వీరియందలి గుణములు నావై యున్నవి. వారికి నేనిచ్చిన తేజస్సే.

(భగవంతుని శక్తి వలననే సూర్యచంద్రులు, అగ్ని, వాయువు, యముడు వీరంతా వారి వారి కార్యములు నిర్వహిస్తున్నారు.)

**గామావిశ్య చ భూతాని ధారయామ్యహమోజసా।**

**పుష్ణామి చౌషధీః సర్వాః సోమో భూత్వా రసాత్మకః।।13**

నేను భూమిలో ప్రవేశించి శక్తితో సమస్త ప్రాణికోటిని ధరిస్తున్నాను. ఓషధుల రూపంగా చంద్రుని ద్వారా ఆహారమిచ్చుచున్నాను.

**అహం వైశ్వానరో భూత్వా ప్రాణినాం దేహమాశ్రితః।**
**ప్రాణాపానసమాయుక్తః పచామ్యన్నం చతుర్విధమ్।।14**

నేను వైశ్వానరాగ్నినై, జీవుల దేహాన్ని ఆశ్రయించి, ప్రాణాపానాలతో కలిసిన వాడినై, భక్ష్య, భోజ్య, లేహ్య, చోష్యాలనే నాలుగు విధాలైన అన్నాన్ని అరిగింప చేస్తున్నాను.

భక్ష్యాలు - పండ్లతో కొరకబడేవి. వడలు, గారెలు మొదలైనవి.

భోజ్యాలు - నాలుకచే నమలబడేవి. అన్నము, కూరలు మొదలైనవి.

చోష్యములు - త్రాగదగినవి, జుర్రదగినవి. క్షీరాన్నము, మజ్జిగ, మొదలైనవి.

లేహ్యాలు - పచ్చడుల వంటివి.

**సర్వస్య చాహం హృది సన్నివిష్టో**
**మత్తః స్మృతిర్ జ్ఞానమపోహనం చ।**
**వేదైశ్చ సర్వైరహమేవ వేద్యో**
**వేదాంతకృద్వేదవిదేవ చాహమ్॥ 15**

నేను ప్రతి జీవి హృదయంలోనూ వున్నాను. నావల్లనే అందరికీ స్మృతి, జ్ఞానము, వాటి మరుపు, సంభవిస్తున్నాయి. అనగా జరిగిపోయిన విషయాలను గుర్తు తెచ్చుకొనే శక్తి, కొత్త విషయాలను తెలుసుకొనే శక్తి, ఈ రెండూ సమసి పోవటం కూడా నావల్లే జరుగుతాయి. అన్ని వేదాలవల్లా తెలుసుకోదగినవాడిని నేనే. వేదాంత సంప్రదాయకర్తను నేనే. వేదార్థాన్ని తెలుసుకుంటున్న వారందరూ నేనే.

**ద్వావిమౌ పురుషౌ లోకే క్షరశ్చాక్షర ఏవ చ।**
**క్షర స్సర్వాణి భూతాని కూటస్థోఽక్షర ఉచ్యతే॥ 16**

ఈ జగత్తులో క్షరుడనీ, అక్షరుడనీ ఇద్దరు పురుషులున్నారు. నశించే సమస్త ప్రాణుల దేహాలు క్షరుడనీ, మార్పులేని జీవాత్మను అక్షరుడనీ అంటారు.

**ఉత్తమః పురుషస్త్వన్యః పరమాత్మే త్యుదాహృతః।**
**యో లోకత్రయమావిశ్య బిభర్త్యవ్యయ ఈశ్వరః।।17**

వీరిద్దరికన్నా ఉత్తముడైన పురుషుడు వేరే ఉన్నాడు. అతడే నాశరహితుడైన ఈశ్వరుడు, పరమాత్మ. అతడు ముల్లోకాలలోను వ్యాపించి వాటిని భరించి పోషిస్తాడు.

**యస్మాత్ క్షరమతీతోఽహమ్ అక్షరాదపి చోత్తమః।**
**అతోఽస్మి లోకే వేదే చ ప్రథితః పురుషోత్తమః।। 18**

నేను క్షరుడిని మించినవాడినీ, అక్షరుడికంటే ఉత్తముడిని అవటంవల్ల లోకంలోనూ, వేదాలలోనూ పురుషోత్తముడని ప్రసిద్ధిచెందాను.

**యో మామేవ మసమ్మూఢో జానాతి పురుషోత్తమమ్।**
**స సర్వవిద్భజతి మాం సర్వభావేన భారత॥ 19**

అజ్ఞానం లేకుండా ఈ విధంగా నన్ను పురుషోత్తముడిగా తెలుసుకొనేవాడు, సర్వమూ తెలిసినవాడై అన్నివిధాలా నన్నే ఆరాధిస్తాడు.

**ఇతి గుహ్యతమం శాస్త్ర-మిదముక్తం మయాఽనఘ!**
**ఏతద్బుద్ధ్వా బుద్ధిమాన్ స్యాత్ కృతకృత్యశ్చ భారత॥20**

పాపరహితుడైవైన అర్జునా! అతిరహస్యమైన ఈ శాస్త్రాన్ని నీకు చెప్పాను. దీనిని చక్కగా తెలుసుకొన్నవాడు బుద్ధిమంతుడూ, కృతార్థుడు అవుతాడు.

ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున
సంవాదే పురుషోత్తమప్రాప్తియోగో నామ
పంచదశోఽధ్యాయః

# శ్రీమద్భగవద్గీతా
# అథ షోడశోఽధ్యాయః
# దైవాసురసంపద్విభాగయోగః

*శ్రీభగవానువాచ:*

**అభయం సత్త్వసంశుద్ధిః జ్ఞానయోగవ్యవస్థితిః।**
**దానం దమశ్చ యజ్ఞశ్చ స్వాధ్యాయస్తప ఆర్జవమ్।।1**

**అహింసా సత్యమక్రోధః త్యాగః శాంతిరపైశునమ్।**
**దయా భూతేష్వలోలుప్త్వం మార్దవం హ్రీరచాపలమ్।।2**

**తేజః క్షమా ధృతిశ్శౌచం అద్రోహో నాతిమానితా।**
**భవంతి సంపదం దైవీం అభిజాతస్య భారత!।। 3**

*శ్రీకృష్ణ భగవానుడు పలికాడు:*

ఓ అర్జునా! భయం లేకపోవటము, మనశ్శుద్ధి, శాస్త్రాలనుండి, సద్గురువు నుండి, ఆత్మను గురించి

తెలుసుకోవటం, అలా తెలుసుకున్నదాన్ని అనుభవానికి తెచ్చుకోవటం, ఆ అనుభవంలోనే వుండటము, దానము, ఇంద్రియనిగ్రహము, యజ్ఞము, స్వాధ్యాయము, తపస్సు, ఋజుస్వభావము, అనగా సూటితనము, అహింసా, సత్యము, అక్రోధము, త్యాగము, శాంతి, ఇతరుల తప్పులను ఎన్నకపోవటము, భూతదయ, ఇంద్రియ విషయాలలో ఆసక్తి లేకపోవటము, మృదు స్వభావము, బిడియము, చిత్తచాపల్యం లేకపోవటము, తేజస్సు, ఓర్పు గుణము, ధీరత్వము, శుచిత్వము, అద్రోహము, దురభిమానము లేకపోవటము, అనే ఈ గుణాలు దైవీ సంపదతో పుట్టినవాడిలో వుంటాయి. అసుర సంపదతో జన్మించినవాడు దీనికి విరుద్ధంగా వుంటాడు.

**దంభో దర్పోఽభిమానశ్చ క్రోధః పారుష్యమేవ చ।**

**అజ్ఞానం చాభిజాతస్య పార్థ! సంపదమాసురీమ్।। 4**

దంభము, గర్వము, దురహంకారము, క్రోధము, కఠినత్వము, అజ్ఞానము - ఇవి అసురీ సంపదతో పుట్టినవాడి లక్షణాలు.

**దైవీ సంపద్విమోక్షాయ నిబంధాయాసురీ మతా।**

**మా శుచస్సంపదం దైవీమ్ అభిజాతోఽసి పాండవ!।।5**

దైవసంపద వలన మోక్షము, అసురసంపద వలన సంసారబంధము కలుగుతాయి. అర్జునా! విచారించకు, నువ్వు దైవీసంపదతోనే జన్మించావు.

**ద్వౌ భూతసర్గౌ లోకేఽస్మిన్ దైవ ఆసుర ఏవ చ।**

**దైవో విస్తరశః ప్రోక్తః ఆసురం పార్థ! మే శృణు।। 6**

ఈ లోకంలో ప్రాణుల సృష్టి దైవమనీ, అసురమనీ రెండు రకాలు. దైవ సంపద గురించి విస్తారంగా

చెప్పాను. ఇక అసుర లక్షణాలు కలవారి గురించి చెపుతాను విను.

**ప్రవృత్తిం చ నివృత్తిం చ జనా న విదురా సురాః।**
**న శౌచం నాపి చాచారో న సత్యం తేషు విద్యతే।। 7**

అసుర స్వభావం కలిగినవాళ్లకు 'ఇది ధర్మం, దీనిని ఆచరించాలనీ, ఇది అధర్మం దీన్ని చేయకూద'నీ ఉండవు. వాళ్ళలో శుచిత్వం, ఆచారము, సత్యము వుండవు.

**అసత్యమప్రతిష్ఠం తే జగదాహు రనీశ్వరమ్।**
**అపరస్పరసంభూతం కిమన్యత్ కామహైతుకమ్।। 8**

రాక్షసాంశ సంభూతులు ఈ జగత్తు అసత్యమనీ, ఆధారం లేనిదనీ, దైవం అనేది లేనేలేదని, స్త్రీపురుష పరస్పర సంబంధము వల్లనే సృష్టి ఏర్పడుతోందని, కామమే జగత్తుకు కారణమని అంటారు.

**ఏతాం దృష్టిమవష్టభ్య నష్టాత్మానోఽల్పబుద్ధయః।**
**ప్రభవంత్యుగ్రకర్మాణః క్షయాయ జగతోఽహితాః॥ 9**

ఈ రకమైన అజ్ఞానదృష్టిని పట్టుకుని వేలాడే నాస్తికులు, మందబుద్ధులు, ఘోరకృత్యాలు ఆచరించేవారు ప్రపంచానికి శత్రువులై లోకనాశనం కోసం పుడతారు.

**కామమాశ్రిత్య దుష్పూరం దంభమానమదాన్వితాః।**
**మోహాద్గృహీత్వాసద్గ్రాహాన్ ప్రవర్తంతేఽశుచివ్రతాః॥10**

వారు తనివితీరని కామంతో, అంతులేని కోరికలతో నిండినవారై, ఆడంబరం, మదం, దురభిమానం అనే దుర్గుణాలతో నిండి, అవివేకం వల్ల అసత్యమైనవాటినే పట్టుకొని, దురాచారులై ప్రవర్తిస్తూ వుంటారు.

**చింతామపరిమేయాం చ ప్రళయాంతాముపాశ్రితాః।**
**కామోపభోగపరమాః ఏతావదితి నిశ్చితాః॥ 11**

మరణించేవరకూ వారు అంతులేని చింతలలో మునిగివుంటారు. కామభోగాలు అనుభవించటమే జీవిత పరమావధిగా భావిస్తారు.

**ఆశాపాశశతైర్బద్ధాః కామక్రోధపరాయణాః।**
**ఈహంతే కామభోగార్థమ్ అన్యాయేనార్థసంచయాన్।। 12**

వారి ఆశలకు అంతులేదు. ఆశాపాశాలలలో చిక్కుకొని, కామక్రోధాలకు వశులై, తమ కోర్కెలను తీర్చుకోవటానికి అధర్మమార్గంలోనైనా సంపదను సాధించాలనుకుంటారు.

**ఇదమద్య మయా లబ్ధమ్ ఇమం ప్రాప్స్యే మనోరథమ్।**
**ఇదమస్తీదమపి మే భవిష్యతి పునర్ధనమ్।। 13**

ఈ రోజు నాకిది లభించింది. ఈ కోరికను తీర్చుకొంటను. నా కింత సంపద వుంది. ఇంకా యింత సంపాదించబోతున్నాను

**అసౌ మయా హతః శత్రుః హనిష్యే చాపరానపి।**
**ఈశ్వరోఽహమహం భోగీ సిద్ధోఽహం బలవాన్ సుఖీ।।14**

ఈ శత్రువుని చంపాను, మిగిలినవారిని కూడా సంహరిస్తాను. నేనే ప్రభువుని, భోగిని, అనుకొన్న కార్యం సాధించగల సమర్థుడిని, బలవంతుడిని, సుఖవంతుడిని.

**ఆఢ్యోఽభిజనవానస్మి కోఽన్యోఽస్తి సదృశో మయా।**
**యక్ష్యే దాస్యామి మోదిష్యే ఇత్యజ్ఞానవిమోహితాః।।15**

**అనేకచిత్తవిభ్రాంతాః మోహజాలసమావృతాః।**
**ప్రసక్తాః కామభోగేషు పతంతి నరకేఽశుచౌ।। 16**

నేనింత ధనవంతుడిని, ఈ వంశములో పుట్టినవాడిని, నాకెవరూ సాటిరారు, పెద్ద యజ్ఞములు చేస్తాను, దానాలు చేస్తాను, యథేచ్ఛగా ఆనందము అనుభవిస్తాను, అని అనేక విధాలుగా ఆలోచిస్తూ,

అజ్ఞాన మోహితులై, భ్రాంతచిత్తులై ప్రవర్తిస్తూ వుంటారు. వీరు విషయభోగాలలోనే ఆసక్తులై అపవిత్రమైన నరకంలో పడుతున్నారు.

**ఆత్మసంభావితాః స్తబ్ధా ధనమానమదాన్వితాః।**
**యజంతే నామయజ్ఞైస్తే దంభేనా విధిపూర్వకమ్।।17**

తమను తాము గొప్పగా భావించుకుంటూ, వినయవిధేయతలు లేకుండా, ధనమద గర్వంతో, వారు శాస్త్రవిరుద్ధంగా ఆడంబరంగా కేవలం పేరు కోసమై యజ్ఞాలు చేస్తారు.

**అహంకారం బలం దర్పం కామం క్రోధం చ సంశ్రితాః।**
**మామాత్మపరదేహేషు ప్రద్విషంతోఽభ్యసూయకాః।।18**

అహంకారము, బలము, గర్వము కలవారై, కామక్రోధాలను ఆశ్రయించుకొని, అసూయాపరులై, తమలోనూ, ఇతరులలోనూ సుస్థిరుడై వున్న నన్ను ద్వేషిస్తారు (తిరస్కరిస్తారు).

(ఈ లక్షణాలు కలవారిని ఆసురీ ప్రవృత్తి కలవారుగా గుర్తించవచ్చు.)

**తానహం ద్విషతః క్రూరాన్ సంసారేషు నరాధమాన్।**
**క్షిపామ్యజస్రమశుభాన్ ఆసురీష్వేవ యోనిషు॥19**

అలా ద్వేషపూరితులు, పాపాత్ములు, క్రూరులు అయిన నరాధముల్ని మాటిమాటికి ఈ సంసారంలో ఆసురీ యోనుల్లోనే పడేస్తాను.

**ఆసురీం యోనిమాపన్నా మూఢా జన్మని జన్మని।**
**మామప్రాప్యైవ కౌంతేయ తతో యాంత్యధమాం గతిమ్॥ 20**

ఆసురీ జన్మను పొందిన ఆ మూఢులు, ఏ జన్మలోనూ నన్ను పొందలేక, అంతకంతకూ అధోగతి పాలవుతూ (నీచ జన్మనలను పొందుతూ) వుంటారు.

త్రివిధం నరకస్యేదం ద్వారం నాశనమాత్మనః|
కామఃక్రోధస్తథాలోభః తస్మాదేతత్త్రయం త్యజేత్||21

కామ, క్రోధ, లోభాలనే మూడూ, నరకానికి దారులు. ఆత్మనాశానికి కారణాలు. అందువల్ల ఈ మూడిటిని వదలాలి.

ఏతైర్విముక్తః కౌంతేయ తమోద్వారైస్ త్రిభిర్నరః|
ఆచరత్యాత్మనశ్శ్రేయః తతో యాతి పరాం గతిమ్||22

కౌంతేయా! ఈ మూడు నరక ద్వారాల నుండి విడుదల పొందినవాడు( ఆ దుర్గుణాలను వదిలినవాడు) శ్రేయస్సును కలిగించే సత్కర్మలను ఆచరిస్తూ పరమగతిని పొందుతాడు.

యశ్శాస్త్రవిధి ముత్సృజ్య వర్తతే కామకారతః|
న స సిద్ధిమవాప్నోతి న సుఖం న పరాం గతిమ్||23

ఎవడైతే శాస్త్రోక్త విధానాన్ని వదిలిపెట్టి కామప్రేరణకు లోబడి నడుచుకుంటాడో, అతడు సిద్ధిని పొందడు, సుఖాన్నీ పొందడు. ఉత్తమగతిని కూడా పొందడు.

తస్మాచ్ఛాస్త్రం ప్రమాణం తే కార్యాకార్యవ్యవస్థితౌ।
జ్ఞాత్వా శాస్త్రవిధానోక్తం కర్మ కర్తుమిహార్హసి॥ **24**

అందువల్ల ఏది చేయవచ్చో, ఏది చేయరాదో, నిర్ణయించే వ్యవస్థ విషయంలో నీకు శాస్త్రమే ప్రమాణము. నీవు శాస్త్రంలో చెప్పినదాన్ని సరిగ్గా తెలుసుకుని కర్మను ఆచరించాలి.

ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీకృష్ణార్జునసంవాదే
దైవాసురసంపద్విభాగయోగో నామ
షోడశోఽధ్యాయః

# శ్రీమద్భగవద్గీతా
# అథ సప్తదశోఽధ్యాయః
# శ్రద్ధాత్రయవిభాగయోగః

**అర్జున ఉవాచ:**

**యే శాస్త్రవిధిముత్సృజ్య యజంతే శ్రద్ధయాన్వితాః।**
**తేషాం నిష్ఠా తు కా కృష్ణ సత్త్వమాహో రజస్తమః॥ 1**

కృష్ణా! శాస్త్రోక్త విధానాన్ని విడిచిపెట్టినప్పటికీ శ్రద్ధతో పూజాదులు చేసేవారి ప్రవృత్తి ఎలాంటిది? సాత్త్వికమా? రాజసికమా? తామసికమా?

**శ్రీ భగవానువాచ-**

**త్రివిధా భవతి శ్రద్ధా దేహినాం సా స్వభావజా।**
**సాత్త్వికీ రాజసీ చైవ తామసీ చేతి తాం శృణు॥ 2**

**శ్రీకృష్ణ భగవానుడు పలికాడు:**

శ్రద్ధ అనగా నిష్ఠ. అది జీవులకు సహజసిద్ధంగా ఏర్పడుతూ వుంటుంది. కానీ అది పూర్వజన్మ సంస్కారాన్ని బట్టి సాత్త్వికీ, రాజసీ, తామసీ అని మూడు రకాలుగా ఏర్పడుతూ వుంటుంది. దానిని గురించి చెపుతాను విను.

**సత్త్వానురూపా సర్వస్య శ్రద్ధా భవతి భారత!।**
**శ్రద్ధామయోఽయం పురుషో యో యచ్ఛ్రద్ధః స ఏవ సః॥3**

ప్రతివారికి వారివారి స్వభావాన్ని అనుసరించి శ్రద్ధ కలుగుతుంది. ప్రతివ్యక్తికీ ఏదోవొక శ్రద్ధ వుండే వుంటుంది. ఎవడికి ఎలాంటి శ్రద్ధ వుంటుందో వాడు అలాంటివాడే అవుతాడు.

**యజంతే సాత్త్వికా దేవాన్ యక్షరక్షాంసి రాజసాః।**
**ప్రేతాన్ భూతగణాంశ్చాన్యే యజంతే తామసా జనాః॥4**

సాత్త్వికశ్రద్ధకలవారు దేవతలను పూజిస్తారు. రాజస శ్రద్ధకలవారు యక్షులను, రాక్షసులను పూజిస్తారు. తామస శ్రద్ధకలవారు భూతప్రేతాలను పూజిస్తారు.

**అశాస్త్రవిహితం ఘోరం తప్యంతే యే తపో జనాః।**
**దంభాహంకార సంయుక్తాః కామరాగబలాన్వితాః।।5**
**కర్శయంత శ్శరీరస్థం భూతగ్రామమచేతసః।**
**మాం చైవాంతశ్శరీరస్థం తాన్ విద్ధ్యాసురనిశ్చయాన్।।6**

దంభము అహంకారము కలవారు, కామబలగర్వితులైనవారు అవివేకంతో శాస్త్రవిరుద్ధమైన ఘోరతపస్సులు చేస్తూ, తమ శరీరంలో వున్న పంచభూతాలనే (జీవము) కాక అంతర్యామిగా వున్న నన్ను కూడా పీడిస్తూవుంటారు. అలాంటివారిని ఆసుర స్వభావం కలవారుగా తెలుసుకో.

**ఆహారస్త్వపి సర్వస్య త్రివిధో భవతి ప్రియః।**
**యజ్ఞస్తపస్తథా దానం తేషాం భేదమిమం శృణు॥7**

మనుష్యుల స్వభావాన్ని అనుసరించి వారికి ఇష్టమైన ఆహారం మూడు విధాలుగా వుంది. అలాగే మానవులు ఆచరించే యజ్ఞాలు, తపస్సులు, దానాలు కూడ మూడు విధాలుగా వున్నాయి. ఆ భేదాలను వివరిస్తాను, విను.

**ఆయుస్సత్త్వబలారోగ్య సుఖప్రీతి వివర్ధనాః।**
**రస్యాః స్నిగ్ధాః స్థిరా హృద్యా ఆహారాస్సాత్త్వికప్రియాః॥8**

ఆయుస్సు, బుద్ధిబలము, శరీరబలము, ఆరోగ్యము, సుఖము, సంతోషము - వీటిని వృద్ధిచేసేవి; రసమూ, చమురూ కలిగినవి; కడుపులో చాలాకాలం వుండేవి; మనస్సును ఆకర్షించేవి అయిన ఆహార పదార్థాలు సాత్త్వికులకు ప్రీతికరమైనవి.

**కట్వామ్లలవణాత్యుష్ణ తీక్ష్ణరూక్షవిదాహినః।**
**ఆహారా రాజసస్యేష్టా దుఃఖశోకామయప్రదాః।। 9**

చేదు, పులుపు, ఉప్పు, వేడి, కారం అన్నింటినీ ఎక్కువగా కలిగి, చమురు లేకుండా పొడిపొడిగా వుండేవి, అధిక దాహాన్ని కలిగించేవి, శరీరానికీ మనస్సుకూ బాధ కలిగించేవి, రోగాన్ని కలిగించేవి అయిన ఆహార పదార్థాలు రాజసిసికులకు ఇష్టం.

**యాతయామం గతరసం పూతి పర్యుషితం చ యత్।**
**ఉచ్ఛిష్టమపి చామేధ్యం భోజనం తామసప్రియమ్।।10**

వండిన తరువాత ఒక జాము (3గంటలు) గడిచినది, సారము నశించినది, దుర్గంధము కలది, పాచిపోయినది, ఒకరు తినగా మిగిలినది (ఎంగిలి), అశుద్ధమైది అగు ఆహారము తమోగుణము కలవారికి ఇష్టమైనది అగును.

**అఫలాకాంక్షిభిర్యజ్ఞో విధిదృష్టో య ఇజ్యతే।**

**యష్టవ్యమేవేతి మనః సమాధాయ స సాత్త్వికః।।11**

యజ్ఞం చేయటం తమ కర్తవ్యంగా భావిస్తూ, ఫలాపేక్షలేకుండా శాస్త్రసమ్మతంగా చేసే యజ్ఞాన్ని సాత్త్వికయజ్ఞమంటారు.

**అభిసంధాయ తు ఫలం దంభార్థమపి చైవ యత్।**

**ఇజ్యతే భరతశ్రేష్ఠ! తం యజ్ఞం విద్ధి రాజసమ్।। 12**

ఫలాన్ని ఆశించో, ఆడంబరం కోసమో చేసే యజ్ఞం రాజసిక యజ్ఞమని తెలుసుకో.

**విధిహీనమసృష్టాన్నం మంత్రహీనమదక్షిణమ్।**

**శ్రద్ధావిరహితం యజ్ఞం తామసం పరిచక్షతే।। 13**

అశాస్త్రీయంగా అన్నదానం లేకుండా, మంత్రాలు లేకుండా దక్షిణలివ్వకుండా, శ్రద్ధలేకుండా ఆచరించే యజ్ఞాన్ని తామస యజ్ఞం అంటారు.

**దేవద్విజగురుప్రాజ్ఞ-పూజనం శౌచమార్జవమ్।**
**బ్రహ్మచర్య మహింసా చ శారీరం తప ఉచ్యతే।।14**

దేవతలను, ద్విజులను, గురువులను, ప్రాజ్ఞులను పూజించటవము, శుచిత్వవము, సూటితనవము, బ్రహ్మచర్యము, అహింసా, వీటిని శరీరంతో చేసే తపస్సు అంటారు.

**అనుద్వేగకరం వాక్యం సత్యం ప్రియహితం చ యత్।**
**స్వాధ్యాయాభ్యసనం చైవవాఙ్మయమ్ తప ఉచ్యతే।।15**

ఉద్వేగాన్ని కలిగించకుండా వుంటూ సత్యము, ప్రియము, హితము, అయిన వాక్కును, స్వాధ్యాయాభ్యాసాన్ని, వాక్కుతో చేసే తపస్సు అంటారు.

**మనఃప్రసాద సౌమ్యత్వం మౌనమాత్మవినిగ్రహః।**
**భావసంశుద్ధిరిత్యేతత్ తపో మానస ముచ్యతే।। 16**

మనశ్శాంతి, సౌమ్యత, మౌనము, మనో నిగ్రహము, భావశుద్ధి, వీటిని మనస్సుతో చేసే తపస్సు అంటారు.

**శ్రద్ధయా పరయా తప్తం తపస్తత్ త్రివిధం నరైః।**
**అఫలాకాంక్షిభిర్యుక్తైః సాత్త్వికం పరిచక్షతే॥ 17**

ఈ మూడురకాలైన తపస్సు శ్రద్ధతో, నిర్మలమైన చిత్తంతో ఫలాపేక్ష లేకుండా, చేసినప్పుడు దానిని సాత్త్వికమైన తపస్సు అంటారు.

**సత్కారమానపూజార్థం తపో దంభేన చైవ యత్।**
**క్రియతే తదిహ ప్రోక్తం రాజసం చలమధ్రువమ్॥ 18**

సత్కారాల కోసమో, సన్మానాలకోసమో, పూజలందుకోవడం కోసమో ఆడంబరంగా చేసే తపస్సు నిలకడ లేనిది, అస్థిరమైనది. అలాంటి తపస్సును రాజస తపస్సు అంటారు.

**మూఢగ్రాహేణాత్మనో యత్ పీడయా క్రియతే తపః।**
**పరస్యోత్సాదనార్థం వా తత్తామస ముదాహృతమ్॥19**

మొండి పట్టుదలతో తనను తాను హింసించుకొంటూ చేసేవి గాని, లేక ఇతరులకు బాధాకరంగా పరిణమించేవి గాని అయిన తపస్సులు తాసమ తపస్సులు.

**దాతవ్యమితి యద్దానం దీయతేఽనుపకారిణే।**
**దేశే కాలే చ పాత్రే చ తద్దానం సాత్త్వికం స్మృతమ్॥20**

దానం చేయడం నా కర్తవ్యం అనే భావంతో తిరిగి ప్రత్యుపకారం చేయలేనివాడికి దేశకాలపాత్రలను గమనించి చేసే దానం సాత్త్వికదానం.

**యత్తు ప్రత్యుపకారార్థం ఫలముద్దిశ్య వా పునః**
**దీయతే చ పరిక్లిష్టం తద్దానం రాజసం స్మృతమ్॥21**

ప్రత్యుపకారాన్ని ఆశించి కాని, ఫలాపేక్షతో కాని, బలవంతంతోగాని, బాధతోగాని చేసే దానం రాజస దానం.

**అదేశకాలే యద్దానమ్ అపాత్రేభ్యశ్చ దీయతే।**
**అసత్కృతమవజ్ఞాతం తత్తామస ముదాహృతమ్।।22**

అపాత్రుడికి తగని సమయంలో, తగనిచోట, అగౌరవంతో అవమానిస్తూ యిచ్చేది తామసిక దానం.

**ఓం తత్సదితి నిర్దేశో బ్రహ్మణస్త్రివిధః స్మృతః।**
**బ్రాహ్మణాస్తేన వేదాశ్చ యజ్ఞాశ్చ విహితాః పురా।।23**

ఓమ్, తత్, సత్ అనే మూడు పేర్లు పరబ్రహ్మకు నిర్దేశించబడ్డాయి. దానినుండే పూర్వం బ్రాహ్మణులు, వేదాలు, యజ్ఞాలు ఏర్పడ్డాయి.

**తస్మాదోమిత్యుదాహృత్య యజ్ఞ దానతపఃక్రియాః।**
**ప్రవర్తంతే విధానోక్తాః సతతం బ్రహ్మవాదినామ్।। 24**

అందువల్లనే వేదవేత్తలు శాస్త్రోక్తమైన యజ్ఞ, దాన, తపస్సు లన్నిటినీ ఎల్లప్పుడూ 'ఓమ్' అని పలికి ప్రారంభిస్తారు.

**తదిత్యనభిసంధాయ ఫలం యజ్ఞతపఃక్రియాః।**
**దానక్రియాశ్చ వివిధాః క్రియంతే మోక్షకాంక్షిభిః॥25**

మోక్షాన్ని కోరేవారు 'తత్' అనే శబ్దాన్ని ఉచ్చరించి, ఫలపేక్ష లేకుండా యజ్ఞ, దాన, తపస్సులను ఆచరిస్తారు.

**సద్భావే సాధుభావే చ సదిత్యేతత్ప్రయుజ్యతే।**
**ప్రశస్తే కర్మణి తథా సచ్ఛబ్దః పార్థ! యుజ్యతే॥ 26**

'కలదు' అనే అర్థంలోనూ 'శ్రేష్ఠము' అనే అర్థంలోనూ 'సత్' అనే పరబ్రహ్మ నామాన్ని ప్రయోగిస్తారు. అలాగే శుభకార్యాలలో కూడా ఈ పదాన్ని ఉపయోగిస్తారు.

**యజ్ఞే తపసి దానే చ స్థితి స్సదితి చోచ్యతే।**
**కర్మ చైవ తదర్థీయం సదిత్యేవాభిధీయతే।। 27**

యజ్ఞ, దాన, తపస్సులలోని నిష్ఠను సత్ అని అంటారు. పరమాత్మ ప్రీతికోసం చేసే కర్మలను కూడా సత్ అనే చెపుతారు.

**అశ్రద్ధయా హుతం దత్తం తపస్తప్తం కృతం చ యత్।**
**అసదిత్యుచ్యతే పార్థ! న చ తత్ప్రేత్య నో ఇహ।।28**

హోమము, దానము, తపస్సు మరియు యే యితర కర్మ అయినా శ్రద్ధ లేకుండా చేసేది 'అసత్' అని చెప్పబడుతుంది. అలాంటి కర్మలవల్ల ఇహపరలోకాలలో ఏఫలితమూ వుండదు.

(శ్రద్ధతో చేసే శాస్త్రోక్త కర్మ శ్రేష్ఠమైనది. శాస్త్రము తెలియకపోయినా శ్రద్ధతో చేస్తే అది కూడా

శ్రేయస్కరమే. కాని, శాస్త్రోక్తమైన కర్మనైనా అశ్రద్ధతో చేస్తే ఫలాన్నివ్వదు.)

**ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు**
**బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే**
**శ్రీకృష్ణార్జున సంవాదే**
**శ్రద్ధాత్రయవిభాగయోగో నామ సప్తదశోఽధ్యాయః**

✡ ✡ ✡

# శ్రీమద్భగవద్గీతా
# అథ అష్టాదశోఽధ్యాయః
# మోక్షసన్న్యాసయోగః

**అర్జున ఉవాచ:**

సన్న్యాసస్య మహాబాహో! తత్త్వమిచ్ఛామి వేదితుమ్।
త్యాగస్య చ హృషీకేశ! పృథక్ కేశినిషూదన!।। 1

**అర్జునుడు పలికాడు:**

ఓ మహాబాహూ! హృషీకేశా! సంన్యాసం, త్యాగం - వీటి స్వరూపాలను విడివిడిగా తెలుసుకోవాలని కోరుతున్నాను.

*శ్రీ భగవానువాచ:*

కామ్యానాం కర్మణాం న్యాసం సన్న్యాసం కవయో విదుః।
సర్వకర్మఫలత్యాగం ప్రాహుస్త్యాగం విచక్షణాః।। 2

**శ్రీకృష్ణ భగవానుడు పలికాడు:**

కామ్యకర్మలను వదిలివేయటాన్ని జ్ఞానులు సంన్యాసమంటారు. అన్ని రకాల కర్మల ఫలాన్ని వదిలిపెట్టటాన్ని త్యాగమని వివేకజ్ఞానులు అంటారు.

**త్యాజ్యం దోషవదిత్యేకే కర్మ ప్రాహుర్మనీషిణః।**
**యజ్ఞదానతపఃకర్మ న త్యాజ్యమితి చాపరే।। 3**

కర్మలన్నీ దోషయుక్తాలు కనుక సమస్త కర్మలను వదిలిపెట్టాలని కొందరు విద్వాంసులు చెపుతారు. యజ్ఞం, తపస్సు, దానం అనే కర్మలను వదలరాదని కొందరంటారు.

**నిశ్చయం శృణు మే తత్ర త్యాగే భరతసత్తమ!।**
**త్యాగో హి పురుషవ్యాఘ్ర! త్రివిధ స్సంప్రకీర్తితః। 4**

అర్జునా! కర్మత్యాగం విషయంలో నా నిర్ణయాన్ని విను. ఈ త్యాగం మూడు విధాలు.

**యజ్ఞదానతపః కర్మ న త్యాజ్యం కార్యమేవ తత్।**
**యజ్ఞో దానం తపశ్చైవ పావనాని మనీషిణామ్॥ 5**

యజ్ఞం, దానం, తపస్సులను ఆచరించి తీరవలసినదే. బుద్ధిమంతులకు చిత్తశుద్ధిని చేకూర్చేవి ఈ కర్మలే.

**ఏతాన్యపి తు కర్మాణి సంగం త్యక్త్వా ఫలాని చ।**
**కర్తవ్యానీతి మే పార్థ! నిశ్చితం మతముత్తమమ్॥ 6**

అర్జునా! అయితే ఈ కర్మలను కూడా; సంగాన్ని, ఫలాసక్తిని వదిలి ఆచరించాలని ఉత్తమము, నిశ్చితము అయిన నా అభిప్రాయము.

**నియతస్య తు సన్న్యాసః కర్మణో నోపపద్యతే।**
**మోహాత్తస్య పరిత్యాగః తామసః పరికీర్తితః॥ 7**

శాస్త్రవిహితమైన కర్మలను విడిచిపెట్టరాదు. అవివేకంతో వాటిని త్యజించటాన్ని తామస త్యాగము అంటారు.

**దుఃఖమిత్యేవ యత్కర్మ కాయక్లేశభయాత్ త్యజేత్।**
**స కృత్వా రాజసం త్యాగం నైవ త్యాగఫలం లభేత్।।8**

దుఃఖం కలుగుతుందననో, శరీరానికి శ్రమ కలుగుతుందనో కర్తవ్య కర్మలను వదిలేస్తే, అది రాజస త్యాగము అవుతుంది. దానివల్ల ఎలాంటి ఫలమూ లభించదు.

**కార్యమిత్యేవ యత్కర్మ నియతం క్రియతేఽర్జున! 9**
**సంగం త్యక్త్వా ఫలం చైవ స త్యాగః సాత్త్వికో మతః।।**

అర్జునా! శాస్త్రవిధి ప్రకారం 'ఇది కర్తవ్యం' అనే ఏకైక కారణంవల్ల ఆ పనిమీద సంగం లేకుండా, దానివల్ల కలగబోయే ఫలంమీద కూడా సంగం లేకుండా, కర్మను ఆచరిస్తే, అది సాత్త్విక త్యాగం అవుతుంది.

**న ద్వేష్ట్యకుశలం కర్మ కుశలే నానుషజ్జతే।**

**త్యాగీ సత్త్వసమావిష్టో మేధావీ ఛిన్నసంశయః।। 10**

సత్వగుణసంపన్నుడు, బుద్ధిమంతుడు, సంశయరహితుడు అయిన త్యాగి కామ్యము, దుఃఖకరము అయిన కర్మలను ద్వేషించడు; శుభప్రదము, సుఖకరము అయిన కర్మలను అభిమానించడు.

**న హి దేహభృతా శక్యం త్యక్తుం కర్మాణ్యశేషతః।**

**యస్తు కర్మఫలత్యాగీ స త్యాగీత్యభిధీయతే।। 11**

కర్మలను పూర్తిగా విడిచిపెట్టడం దేహధారులకు సాధ్యంకాదు. కనుక, కర్మఫలాలను విడిచిపెట్టినవాడే నిజమైన త్యాగి.

**అనిష్టమిష్టం మిశ్రం చ త్రివిధం కర్మణః ఫలమ్।**

**భవత్యత్యాగినాం ప్రేత్య న తు సన్న్యాసినాం క్వచిత్।।12**

కర్మఫల త్యాగం చేయని మనుష్యులకు, మరణానంతరం - మంచి ఫలము, చెడు ఫలము, మిశ్రమ ఫలము అనే మూడు విధాలైన కర్మఫలాలు లభిస్తాయి. కర్మఫలాలను విడిచిన సంన్యాసులకు ఇవేవీ వుండవు.

**పంచైతాని మహాబాహో! కారణాని నిబోధ మే।**
**సాంఖ్యే కృతాంతే ప్రోక్తాని సిద్ధయే సర్వకర్మణామ్॥13**

అర్జునా! ఏ కర్మలైనా సిద్ధించాలంటే, సాంఖ్యశాస్త్రం ఐదు కారణాలను చెప్పింది. వాటిని గురించి విను.

**అధిష్ఠానం తథా కర్తా కరణం చ పృథగ్విధమ్।**
**వివిధాశ్చ పృథక్ చేష్టా దైవం చైవాత్ర పంచమమ్॥14**

కర్మలు సిద్ధించటానికి, 1. శరీరము 2. కర్త 3. వివిధ కరణాలు 4. నానావిధ చేష్టలు 5. దైవము అనేవి కారణాలు.

(కరణాలు అంటే సాధనాలు లేక ఇంద్రియాలు. అవి-పంచ జ్ఞానేంద్రియాలు, పంచ కర్మేంద్రియాలు, మనస్సు, బుద్ధి. ఈ ఇంద్రియాల వ్యాపారాలే నానావిధమైన చేష్టలు.)

**శరీరవాఙ్మనోభిర్యత్ కర్మ ప్రారభతే నరః।**
**న్యాయ్యం వా విపరీతం వా పంచైతే తస్య హేతవః।।15**

మానవుడు శరీరము, మనస్సు, వాక్కులతో చేసే ఏ మంచి పనికైనా, చెడు పనికైనా కారణాలు ఈ ఐదే.

**తత్రైవం సతి కర్తారమ్ ఆత్మానం కేవలం తు యః।**
**పశ్యత్యకృత బుద్ధిత్వాత్ న స పశ్యతి దుర్మతిః।। 16**

విషయం యిలా వుండగా బుద్ధిహీనుడై, కర్మలన్నిటికీ తానే (ఆత్మే) కర్త అని భావించే అవివేకి, కర్మస్వరూపాన్ని, ఆత్మస్వరూపాన్ని సరిగా గ్రహించలేడు.

**యస్య నాహంకృతో భావో బుద్ధిర్యస్య న లిప్యతే।**
**హత్వాపి స ఇమాన్ లోకాన్-నహంతి న నిబధ్యతే।।17**

ఎవడికి అహంకార భావం లేదో, ఎవడి బుద్ధి ఈ కర్మవల్ల "నేను నరకానికి వెళతాను, స్వర్గానికి పోతాను" అని అంటుకొని వుండదో, అటువంటివాడు ఈ లోకాలన్నిటినీ సంహరించినా హంతకుడు కాడు. వాడు ఆ కర్మచేత బంధింపబడడు.

**జ్ఞానం జ్ఞేయం పరిజ్ఞాతా త్రివిధా కర్మచోదనా।**
**కరణం కర్మ కర్తేతి త్రివిధః కర్మసంగ్రహః।। 18**

తెలివి, తెలియదగిన వస్తువు, తెలుసుకునేవాడు- ఈ మూడు కర్మను ప్రేరేపించేవి. అలాగే కరణము, కర్త, క్రియ అనే మూడూ కర్మను నిర్వహించేవి.

**జ్ఞానం కర్మ చ కర్తా చ త్రిధైవ గుణభేదతః।**
**ప్రోచ్యతే గుణసంఖ్యానే యథావచ్ఛృణు తాన్యపి।।19**

సత్త్వాది గుణభేదాన్ని బట్టి, జ్ఞానం, కర్త, కర్మ అనేవాటిని సాంఖ్యశాస్త్రం మూడేసి విధాలుగా విభజించింది. వాటిని గురించి చెపుతాను విను.

**సర్వభూతేషు యేనైకం భావమవ్యయమీక్షతే।**
**అవిభక్తం విభక్తేషు తద్జ్ఞానం విద్ధి సాత్త్వికమ్॥ 20**

వేర్వేరుగా విభజించబడి వున్న సమస్త చరాచర ప్రాణులలోనూ, నాశరహితమైన ఒకే ఆత్మవస్తువు అవిభక్తంగా వున్నదని గుర్తించేవాడి జ్ఞానం సాత్త్వికజ్ఞానం.

**పృథక్త్వేన తు యద్జ్ఞానం నానాభావాన్ పృథగ్విధాన్।**
**వేత్తి సర్వేషు భూతేషు తద్జ్ఞానం విద్ధి రాజసమ్॥21**

వేరువేరుగా కనుపించే సమస్తభూతాలలోనూ వేరు వేరు జీవుళ్ళు ఉన్నారని భావించేవాడి జ్ఞానం రాజసిక జ్ఞానం.

**యత్తు కృత్స్నవదేకస్మిన్ కార్యే సక్తమహైతుకమ్।**
**అతత్త్వార్థవదల్పం చ తత్తామసముదాహృతమ్।। 22**

తత్త్వాన్ని తెలుసుకోకుండా, తగిన కారణం లేకుండా, ఏదో ఒక వస్తువు మీద గాని, పని మీద గాని ఆసక్తి కలిగి అదే సమస్తమూ అని భావించేవాడి జ్ఞానం తామస జ్ఞానం.

**నియతం సంగరహితమ్ అరాగద్వేషతః కృతమ్।**
**అఫలప్రేప్సునా కర్మ యత్తత్ సాత్త్వికముచ్యతే।। 23**

సంగభావం లేకుండా, ఫలాపేక్ష లేకుండా, రాగద్వేషాలు లేకుండా చేసే శాస్త్రవిహితమైన కర్మను సాత్త్విక కర్మ అంటారు.

**యత్తు కామేప్సునా కర్మ సాహంకారేణ వా పునః।**
**క్రియతే బహుళాయాసం తద్రాజస ముదాహృతమ్।।24**

ఫలాపేక్షతో, అహంకారంతో, చాలా శ్రమపడి చేసే కర్మ రాజసిక కర్మ.

**అనుబంధం క్షయం హింసాం అనవేక్ష్య చ పౌరుషమ్।**
**మోహాదారభ్యతే కర్మ యత్తత్తామస ముచ్యతే।। 25**

తాను చేసే కర్మకు రాబోయే మంచి, చెడు ఫలితాల గురించి ఆలోచించకుండా, తన శక్తిసామర్థ్యాలను చూసుకోకుండా, అవివేకంతో ప్రారంభించే కర్మను తామస కర్మ అంటారు.

**ముక్తసంగోఽనహంవాదీ ధృత్యుత్సాహ సమన్వితః।**
**సిద్ధ్యసిద్ధ్యో ర్నిర్వికారః కర్తా సాత్త్విక ఉచ్యతే।। 26**

ఆసక్తి లేనివాడు; అహంకారం లేనివాడు; పట్టుదల, ఉత్సాహం కలవాడు; కార్యం సిద్ధించినా, సిద్ధించకపోయినా చలించనివాడు అయిన కర్త సాత్త్వికకర్తగా చెప్పబడుతున్నాడు.

**రాగీ కర్మఫలప్రేప్సుః లుబ్ధో హింసాత్మకోఽశుచిః।**
**హర్షశోకాన్వితః కర్తా రాజసః పరికీర్తితః।। 27**

అనురాగం, దురాశ, లోభత్వము, హింసాప్రవృత్తి కలిగి, శుచిత్వం లేకుండా, సుఖదుఃఖాలకు లొంగిపోతూ కర్మలు ఆచరించేవాడు రాజసకర్త.

**అయుక్తః ప్రాకృతః స్తబ్ధః శఠో నైష్కృతికోఽలసః।**
**విషాదీ దీర్ఘసూత్రీ చ కర్తా తామస ఉచ్యతే॥ 28**

నిగ్రహం లేనివాడు, వివేకం లేనివాడు, వినయం లేనివాడు, మోసచింతన కలవాడు, దుష్టస్వభావుడు, సోమరి, ఎప్పుడూ నిరుత్సాహంగా వుండేవాడు, ప్రతిదానికి కాలయాపన చేసేవాడు అయిన కర్త తామసకర్త అని చెప్పబడుతున్నాడు.

**బుద్ధేర్భేదం ధృతేశ్చైవ గుణతస్త్రివిధం శృణు।**
**ప్రోచ్యమానమశేషేణ పృథక్త్వేన ధనంజయ!॥ 29**

అర్జునా! గుణభేదం వల్ల బుద్ధి, ధైర్యము అనేవి మూడేసి విధాలుగా విభజించబడి వున్నాయి. వాటిని వేర్వేరుగానూ, సంపూర్ణంగానూ చెపుతాను విను.

**ప్రవృత్తిం చ నివృత్తిం చ కార్యాకార్యే భయాభయే।**
**బంధం మోక్షం చ యావేత్తి బుద్ధి స్సా పార్థ! సాత్త్వికీ।।30**

పార్థా! ప్రవృత్తి అనబడే కర్మమార్గాన్నీ, నివృత్తి అనబడే సంన్యాసమార్గాన్నీ, శాస్త్రవిహితమైన కర్తవ్యాన్నీ, శాస్త్రనిషిద్ధమైన అకార్యాన్నీ, భయాభయాలను, బంధ మోక్షాలను ఏ బుద్ధి తెలుసుకోగలుగుతోందో, అది సాత్త్వికమైన బుద్ధి.

**యయాధర్మమధర్మం చ కార్యం చాకార్యమేవ చ।**
**అయథావత్ ప్రజానాతి బుద్ధి స్సా పార్థ! రాజసీ।।31**

ఏ బుద్ధి ధర్మాన్ని, అధర్మాన్ని, కార్యాన్ని, అకార్యాన్ని, వున్నది వున్నట్టుగా తెలుసుకోజాలదో, అది రాజసబుద్ధి.

**అధర్మం ధర్మమితి యా మన్యతే తమసావృతా।**
**సర్వార్థాన్ విపరీతాంశ్చ బుద్ధి స్సా పార్థ! తామసీ।।32**

తమోగుణంతో కప్పబడిన బుద్ధి అధర్మాన్ని ధర్మమని అనుకుంటుంది. అన్నిటినీ విపరీతార్థంతో గ్రహిస్తుంది. అది తామసీ బుద్ధి.

**ధృత్యా యయా ధారయతే మనఃప్రాణేంద్రియక్రియాః।**
**యోగేనావ్యభిచారిణ్యా ధృతిః సా పార్థ! సాత్త్వికీ।।33**

చలించని ఏ ధైర్యంతో - మనస్సు, ప్రాణము, ఇంద్రియాల వ్యాపారాలను యోగసాధనతో నిలబెడుతున్నాడో, ఆ ధైర్యం సాత్త్వికమైనది.

**యయా తు ధర్మకామార్థాన్ ధృత్యా ధారయతేఽర్జున!।**
**ప్రసంగేన ఫలాకాంక్షీ ధృతిః సా పార్థ! రాజసీ।। 34**

ఏ ధైర్యంతో మనిషి ఫలాపేక్షతో ధర్మార్థకామాలను అత్యంత ఆసక్తితో అనుష్ఠిస్తూ వుంటాడో అది రాజసిక ధైర్యం.

**యయా స్వప్నం భయం శోకం విషాదం మద మేవ చ।**
**న విముంచతి దుర్మేధా ధృతిః సా పార్థ! తామసీ।।35**

ఏ ధైర్యంతో మూర్ఖుడు నిద్రను, భయాన్ని, దుఃఖాన్ని, విషాదాన్ని, మదాన్ని వదలకుండా పట్టుకుంటాడో అది తామస ధైర్యం.

**సుఖం త్విదానీం త్రివిధం శృణు మే భరతర్షభ!।**
**అభ్యాసాద్రమతే యత్ర దుఃఖాంతం చ నిగచ్ఛతి।।36**

అర్జునా! దేని అభ్యాసంవల్ల మనిషి దుఃఖాన్ని దూరం చేసుకుని సుఖాన్ని పొందగలడో, ఆ మూడు విధాలైన సుఖాలను గురించి చెపుతాను, విను.

**యత్తదగ్రే విషమివ పరిణామేఽమృతోపమమ్।**
**తత్సుఖం సాత్త్వికం ప్రోక్తమ్ ఆత్మబుద్ధిప్రసాదజమ్।।37**

ఏది మొదట్లో విషం లాగానూ, పరిణామంలో అమృతం లాగానూ వుంటుందో, ఏది తన బుద్ధియొక్క స్వచ్ఛతవల్ల జన్మిస్తుందో, అలాంటి సుఖము సాత్త్విక సుఖము అనబడుతుంది.

**విషయేంద్రియ సంయోగాత్ యత్తదగ్రేఽమృతోపమమ్।**
**పరిణామే విషమివ తత్సుఖం రాజసం స్మృతమ్।।38**

విషయ, ఇంద్రియ సంయోగంవల్ల ఏ సుఖము మొదట్లో అమృతం లాగానూ, పరిణామదశలో విషం లాగానూ వుంటుందో, ఆ సుఖము రాజసము. అనగా రజోగుణ సంభవము.

**యదగ్రే చానుబంధే చ సుఖం మోహనమాత్మనః।**
**నిద్రాలస్యప్రమాదోత్థం తత్తామసముదాహృతమ్।।39**

ఏ సుఖము మొదట్లోనూ, పరిణామదశలోనూ కూడా మోహాన్ని కలిగిస్తుందో, ఏది నిద్రవల్ల, సోమరితనంవల్ల, ఏకాగ్రత లేకపోవటంవల్ల జన్మిస్తుందో, అది తామస సుఖము.

**న తదస్తి పృథివ్యాం వా దివి దేవేషు వా పునః।**
**సత్త్వం ప్రకృతిజైర్ముక్తం యదేభిః స్యాత్ త్రిభిర్గుణైః।।40**

ప్రకృతివల్ల కలిగిన ఈ మూడు గుణాలతో ముడిపడని వస్తువేదీ, ఈ భూమిపైన గానీ, స్వర్గంలో గానీ, దేవతలలో గానీ లేదు.

**బ్రాహ్మణక్షత్రియవిశాం శూద్రాణాం చ పరంతప!।**
**కర్మాణి ప్రవిభక్తాని స్వభావ ప్రభవైర్గుణైః।। 41**

బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులకు వారివారి స్వభావంవల్ల పుట్టిన గుణాలను బట్టి కర్మలు విభజించబడ్డాయి.

**శమో దమస్తపః శౌచం క్షాన్తిరార్జవమేవ చ।**
**జ్ఞానం విజ్ఞానమాస్తిక్యం బ్రహ్మకర్మస్వభావజమ్।।42**

మనోనిగ్రహము, బాహ్యేంద్రియ నిగ్రహము, తపస్సు, శౌచము, ఓర్పు, ఋజుప్రవర్తన, శాస్త్ర జ్ఞానము, అనుభవ జ్ఞానము, దైవం మీద నమ్మకము - ఇవి బ్రాహ్మణులకు స్వభావసిద్ధమైన కర్మలు.

**శౌర్యం తేజో ధృతిర్దాక్ష్యం యుద్ధే చాప్యపలాయనమ్।**
**దానమీశ్వరభావశ్చ క్షాత్రం కర్మ స్వభావజమ్॥43**

శౌర్యము, పౌరుషము, ధైర్యము, సమర్థత, యుద్ధంలో పారిపోకపోవడము, దానగుణం, పరిపాలనా సామర్థ్యం - ఇవి క్షత్రియులకు స్వభావసిద్ధమైన కర్మలు.

**కృషిగౌరక్ష్య వాణిజ్యం వైశ్యకర్మ స్వభావజమ్**
**పరిచర్యాత్మకం కర్మ శూద్రస్యాపి స్వభావజమ్॥44**

వ్యవసాయం, పశుపోషణ, వ్యాపారం అనేవి వైశ్యులకు; సేవారూపమైన కర్మ శూద్రులకు; స్వభావసిద్ధమైనవి.

**స్వే స్వే కర్మణ్యభిరతః సంసిద్ధిం లభతే నరః।**
**స్వకర్మనిరతః సిద్ధిం యథా విందతి తచ్ఛృణు॥45**

అర్జునా! తమ తమ స్వకర్మలలో శ్రద్ధవున్న మానవులు జ్ఞానయోగ్యతా రూపమైన సిద్ధిని పొందుతారు.

స్వభావసిద్ధమైన తన కర్మలలో ఆసక్తి వున్నవాడు సిద్ధిని ఎలా పొందుతాడో చెపుతాను విను.

**యతః ప్రవృత్తిర్భూతానాం యేన సర్వమిదం తతమ్।**
**స్వకర్మణా తమభ్యర్చ్య సిద్ధిం విందతి మానవః।।46**

ఎవడు సమస్త ప్రాణుల ఉత్పత్తికి కారణమో, ఎవడు ఈ విశ్వమంతా వ్యాపించివున్నాడో ఆ పరమాత్మను, తనకు విధించబడిన కర్మలను ఆచరించడం ద్వారా ఆరాధించి, మానవుడు పరమగతిని పొందుతాడు.

**శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మాత్ స్వనుష్ఠితాత్।**
**స్వభావనియతం కర్మ కుర్వన్నాప్నోతి కిల్బిషమ్।।47**

పరుల ధర్మాన్ని పరిపూర్ణంగా ఆచరించే కంటే, లోటుపాట్లతో అయినా సరే, తన స్వధర్మాన్ని ఆచరించటమే ఎంతో మేలు. ఎందుకంటే ఎవడు స్వభావసిద్ధంగా ఏ ధర్మంలో జన్మించాడో, ఆ ధర్మానుగుణమైన కర్మను చేస్తూ పోతే, వాడికి ఏ

పాపమూ అంటదు.

(విషంలో పుట్టిన విషజంతువుకు ఆ విషం హానికరం కాదు. అలాగే ఆయా ధర్మాలలో పుట్టినవారికి, ఆయా ధర్మాలు క్రూరమైనవి అయినా సరే హానికరాలు కావు.) ఇక్కడ ధర్మమంటే జన్మసిద్ధమైన జీవస్వభావం. అంతేకానీ మతం అని అర్థం కాదు.

**సహజం కర్మ కౌంతేయ! సదోషమపి న త్యజేత్।**
**సర్వారంభా హి దోషేణ ధూమేనాగ్నిరివావృతాః॥48**

ఓ అర్జునా! జన్మసిద్ధమైన కర్మలో కొన్ని దోషాలు వున్నా, దానిని వదిలిపెట్టరాదు. నిప్పును పొగ కమ్ముకొన్నట్లుగా, ప్రతి పనినీ దోషాలు కమ్ముకొనే వుంటాయి. (స్వకర్మ చేస్తూ వుంటే దోషాలు పోతాయి.)

**అసక్తబుద్ధిః సర్వత్ర జితాత్మా విగతస్పృహః।**

**నైష్కర్మ్యసిద్ధిం పరమాం సన్న్యాసేనాధిగచ్ఛతి।।49**

సమస్త విషయాలయందు ఆసక్తిని వదిలి, ఆత్మనిగ్రహంతో, ఆశలు లేకుండా, ఫలత్యాగ బుద్ధితో కర్మలు ఆచరించేవాడు ఉత్తమోత్తమమైన కర్మాతీతస్థితిని పొందుతాడు.

**సిద్ధిం ప్రాప్తో యథా బ్రహ్మ తథాఽఽప్నోతి నిబోధ మే।**

**సమాసేనైవ కౌంతేయ! నిష్ఠా జ్ఞానస్య యా పరా।।50**

నిష్కామకర్మసిద్ధిని పొందినవాడు పరమాత్మను ఏవిధంగా పొందుతాడో,జ్ఞాననిష్ఠ అంటే ఏమిటో సంగ్రహంగా చెపుతాను విను.

**బుద్ధ్యా విశుద్ధయా యుక్తో ధృత్యాఽఽత్మానం నియమ్యచ।**

**శబ్దాదీన్ విషయాన్ త్యక్త్వా రాగద్వేషౌ వ్యుదస్య చ।।51**

పరిశుద్ధమైన బుద్ధి కలిగి, పట్టుదలతో మనస్సును వశం చేసుకుని, శబ్దాది విషయాలనూ రాగద్వేషాలనూ వదిలి-

**వివిక్తసేవీ లఘ్వాశీ యతవాక్కాయ మానసః।**
**ధ్యానయోగ పరో నిత్యం వైరాగ్యం సముపాశ్రితః।।52**

ఏకాంత ప్రదేశంలో నివసిస్తూ, మితాహారాన్ని స్వీకరిస్తూ, మనోవాక్కాయాలను అదుపులో ఉంచుకొని, నిరంతరం ధ్యానయోగంలో వుంటూ, వైరాగ్యంలో నిలిచి-

**అహంకారం బలం దర్పం కామం క్రోధం పరిగ్రహమ్।**
**విముచ్య నిర్మమః శాంతో బ్రహ్మభూయాయ కల్పతే।।53**

అహంకారం, బలం, గర్వం, కామక్రోధాలు, వస్తుసేకరణ బుద్ధి, మమకారాలను త్యజించి, శాంతుడైనవాడు బ్రహ్మస్వరూపాన్ని పొందటానికి అర్హుడు.

**బ్రహ్మభూతః ప్రసన్నాత్మా న శోచతి న కాంక్షతి।**
**సమః సర్వేషు భూతేషు మద్భక్తిం లభతే పరామ్।।54**

బ్రహ్మస్వరూపాన్ని పొంది ప్రశాంతచిత్తుడైనవాడు దేనికీ శోకించడు, దేనినీ ఆశించడు. సమస్త భూతాలయందు సమదృష్టి కలిగి, నాయందు పరమభక్తిని కలిగియుంటాడు.

**భక్త్యా మామభిజానాతి యవాన్యశ్చాస్మి తత్త్వతః।**
**తతో మాం తత్త్వతో జ్ఞాత్వా విశతే తదనంతరమ్।।55**

భక్తివల్ల నేనెవరినో, ఎలాంటివాడినో యథార్థమైన నా తత్త్వాన్ని గ్రహిస్తాడు. నా తత్త్వాన్ని గ్రహించినందువల్ల నాలోనే లీనమవుతాడు.

**సర్వకర్మాణ్యపి సదా కుర్వాణో మద్వ్యపాశ్రయః।**
**మత్ప్రసాదాదవాప్నోతి శాశ్వతం పదమవ్యయమ్।।56**

సమస్త కర్మలను సదా ఆచరిస్తున్నప్పటికీ నన్నాశ్రయించేవాడు నా అనుగ్రహంవల్ల శాశ్వతము, నాశరహితము అయిన మోక్షాన్ని పొందుతాడు.

**చేతసా సర్వకర్మాణి మయి సన్న్యస్య మత్పరః।**
**బుద్ధియోగముపాశ్రిత్య మచ్చిత్తః సతతం భవ॥ 57**

సర్వకర్మలను హృదయపూర్వకంగా నాకే అర్పించి, నన్నే పరమగతిగా భావించి, ధ్యానయోగాన్ని అవలంబించి, నిరంతరం నీ చిత్తాన్ని నాయందే నిలుపు.

**మచ్చిత్తః సర్వదుర్గాణి మత్ప్రసాదాత్ తరిష్యసి।**
**అథ చేత్ త్వమహంకారాత్ న శ్రోష్యసి వినంక్ష్యసి॥58**

నాయందు మనస్సు నిలిపితే నా అనుగ్రహంతో సమస్త సంకటాలను దాటగలవు. అలాకాక అహంకారంతో నా ఉపదేశాన్ని పెడచెవినపెడితే చెడిపోతావు.

దుర్గములు - సాంసారిక కష్టములు, దుర్గాణి - తరించటానికి వీలులేని బాధలు; జననమరణ ప్రవాహరూపమైన కష్టము.

**యదహంకార మాశ్రిత్య న యోత్స్య ఇతి మన్యసే।**
**మిథ్యైష వ్యవసాయస్తే ప్రకృతిస్త్వాం నియోక్ష్యతి।।59**

అహంకారంతో యుద్ధం చెయ్యనని నువ్వు నిర్ణయించినా నీ ప్రయత్నం ఫలించదు. ఎందుకంటే నీ స్వభావమే నీతో యుద్ధాన్ని చేయిస్తుంది.

**స్వభావజేన కౌంతేయ! నిబద్ధః స్వేన కర్మణా।**
**కర్తుం నేచ్ఛసి యన్మోహాత్ కరిష్యస్యవశోఽపి తత్।।60**

అవివేకం వల్ల నువ్వు చెయ్యడానికి ఇష్టపడకపోయినా, నీ స్వభావసిద్ధమైన కర్మలకి బద్ధుడవై, తప్పకుండా ఆ పని చేస్తావు.

ఈశ్వరః సర్వభూతానాం
  హృద్దేశేఽర్జున! తిష్ఠతి!।
భ్రామయన్ సర్వభూతాని
  యంత్రారూఢాని మాయయా।। 61

అర్జునా! ఆ పరమేశ్వరుడు ప్రాణులందరి హృదయాలలో వుంటూ, తన మాయతో సర్వభూతాలనూ కీలుబొమ్మల్లాగా ఆడిస్తున్నాడు.

తమేవ శరణం గచ్ఛ
  సర్వభావేన భారత!।
తత్ప్రసాదాత్ పరాం శాంతిం
  స్థానం ప్రాప్స్యసి శాశ్వతమ్।। 62

అన్నివిధాలా ఆయన్నే శరణు పొందు. ఆయన అనుగ్రహం వల్ల పరమశాంతినీ, శాశ్వతమైన మోక్షాన్నీ పొందుతావు.

**ఇతి తే జ్ఞానమఖ్యాతం గుహ్యాద్గుహ్యాతరం మయా।**
**విమృశ్యైతదశేషేణ యథేచ్ఛసి తథా కురు॥ 63**

అతి రహస్యమైన జ్ఞానాన్ని నీకు చెప్పాను. దీనిని బాగా విచారణ చేసి, నీకు ఏది తోస్తే అలా చెయ్యి.

**సర్వగుహ్యాతమం భూయః శృణు మే పరమం వచః।**
**ఇష్టోఽసి మే దృఢమితి తతో వక్ష్యామి తే హితమ్॥64**

రహస్యాలలోకెల్లా రహస్యము, శ్రేష్ఠము అయిన నా వాక్యాన్ని మళ్ళీ విను. నువ్వు నాకు అత్యంత ఇష్టుడివి కనుక నీ హితం కోరి మళ్ళీ చెపుతున్నాను.

**మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు।**
**మామేవైష్యసి సత్యం తే ప్రతిజానే ప్రియోఽసి మే॥65**

నాయందే మనస్సును వుంచు. నా భక్తుడివై వుండు. నన్ను గురించే హోమం చేయి, నాకు నమస్కరించు, నన్నే చేరగలవు. నీకు నేను మాట ఇస్తున్నాను.

నీవు నాకు ప్రియుడివి గనుక, నీకీ మాట ప్రతిజ్ఞచేసి చెపుతున్నాను.

**సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ।**
**అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మా శుచః॥66**

అర్జునా! అన్ని ధర్మాలను, అధర్మాలను కూడా వదిలివేసి, నన్నే శరణు పొందు. నేను నిన్ను అన్ని పాపాలనుండి విముక్తుడిని చేస్తాను. దుఃఖించకు.

**ఇదం తే నాతపస్కాయ**
**నాభక్తాయ కదాచన।**
**న చాశుశ్రూషవే వాచ్యం**
**న చ మాం యోఽభ్యసూయతి॥ 67**

ఈ గీతాశాస్త్రాన్ని తపస్సు చేయని వాడికి, భక్తుడు కాని వాడికి, వినడం యిష్టం లేనివాడికి, నన్ను దూషించేవాడికీ ఎప్పుడూ చెప్పకూడదు.

**య ఇమం పరమం గుహ్యం మద్భక్తేష్వభిధాస్యతి।**
**భక్తిం మయి పరాం కృత్వా మామేవైష్యత్యసంశయః॥68**

పరమరహస్యైన ఈ గీతాశాస్త్రాన్ని నా భక్తులకు బోధించేవాడు నాయందు పరమభక్తిని పొంది నన్నే చేరుతాడు. ఇందులో సందేహం లేదు.

**న చ తస్మాన్ మనుష్యేషు కశ్చిన్మే ప్రియకృత్తమః।**
**భవితా న చ మే తస్మాత్ అన్యః ప్రియతరో భువి॥69**

మనుష్యులలో అతడికన్నా నాకు ఎక్కువ ప్రీతి కలుగచేసేవాడు ఇంకొకడు లేడు. అతడికంటే నాకు ప్రియమైనవాడు ఈ భూలోకంలో ఇక ఉండబోడు.

**అధ్యేష్యతే చ య ఇమం ధర్మ్యం సంవాదమావయోః।**
**జ్ఞానయజ్ఞేన తేనాహమ్ ఇష్టః స్యామితి మేమతిః॥70**

ధర్మయుక్తమైన మన ఈ సంవాదాన్ని (గీతాశాస్త్రాన్ని) పఠించేవాడు జ్ఞానయజ్ఞం ద్వారా నన్ను ఆరాధిస్తున్నాడని నా అభిప్రాయము.

శ్రద్ధావాననసూయశ్చ
శృణుయాదపి యో నరః।
సోఽపి ముక్తః శుభాన్ లోకాన్
ప్రాప్నుయాత్ పుణ్యకర్మణామ్।। 71

ఈ గీతాశాస్త్రాన్ని అసూయ లేకుండా శ్రద్ధతో వినేవాడు, పాపవిముక్తుడై ,పుణ్యాత్ములు పొందే శుభలోకాలను పొందుతాడు.

కచ్చిదేతచ్ఛ్రుతం పార్థ! త్వయైకాగ్రేణ చేతసా।
కచ్చిదజ్ఞానసమ్మోహః ప్రణష్టస్తే ధనంజయ!।। 72

అర్జునా! ఈ గీతాశాస్త్రాన్ని నువ్వు ఏకాగ్రచిత్తంతో విన్నావా? అజ్ఞానంవల్ల కలిగిన నీ మోహం పూర్తిగా నశించినదా?

అర్జున ఉవాచ:

నష్టో మోహస్స్మృతిర్లబ్ధా త్వత్ప్రసాదాన్మయాఽచ్యుత!।
స్థితోఽస్మి గతసందేహః కరిష్యే వచనం తవ।। 73

**అర్జునుడు అన్నాడు:**

ఓ కృష్ణా! నా అజ్ఞానం నశించింది. నీ అనుగ్రహంవల్ల నాకు తత్త్వజ్ఞానం స్మరణకు వచ్చింది. నాకు అన్ని సందేహాలు పోయినాయి. నువ్వు చెప్పినట్టు నడుచుకుంటాను.

**సంజయ ఉవాచ:**

**ఇత్యహం వాసుదేవస్య పార్థస్య చ మహాత్మనః।**
**సంవాదమిమమశ్రౌషం అద్భుతం రోమహర్షణమ్।।74**

**సంజయుడు అన్నాడు :**

మహాత్ములైన వాసుదేవుడికి, అర్జునుడికీ మధ్య జరిగిన ఈ సంవాదాన్ని ఇలా వినేసరికి, నాకు ఆశ్చర్యంతో ఒళ్లంతా గగుర్పొడిచింది.

**వ్యాసప్రసాదాచ్ఛ్రుతవాన్**

**ఏతద్గుహ్యమహం పరమ్।**

**యోగం యోగేశ్వరాత్ కృష్ణా-**

**త్సాక్షాత్ కథయతః స్వయమ్।। 75**

యోగేశ్వరుడైన శ్రీకృష్ణ భగవానుడు స్వయంగా అర్జునుడికి, పరమరహస్యమైన ఈ యోగాన్ని చెబుతుండగా, వేదవ్యాస మహర్షి అనుగ్రహంవల్ల నేను విన్నాను.

**రాజన్! సంస్మృత్య సంస్మృత్య**

**సంవాదమిదమద్భుతమ్।**

**కేశవార్జునయోః పుణ్యం**

**హృష్యామి చ ముహుర్ముహుః।। 76**

ధృతరాష్ట్ర మహారాజా! అత్యద్భుతమైనది, పరమ పవిత్రమైనది, పుణ్యప్రదమైనది అయిన కృష్ణార్జునుల

సంవాదాన్ని మాటిమాటికీ స్మరించి ఆనందాన్ని పొందుతున్నాను.

**తచ్చ సంస్మృత్య సంస్మృత్య**
**రూపమత్యద్భుతం హరేః।**
**విస్మయో మే మహాన్ రాజన్!**
**హృష్యామి చ పునఃపునః॥ 77**

రాజా! అత్యద్భుతమైన శ్రీహరి విశ్వరూపాన్ని పదే పదే తలచుకొని అమితమైన ఆశ్చర్యం కలుగుతోంది. మళ్ళీ మళ్ళీ ఆనందం కలుగుతోంది.

**యత్ర యోగేశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః।**
**తత్ర శ్రీర్విజయో భూతిః ధ్రువా నీతిర్మతిర్మమ॥78**

ఏ పక్షంలో యోగవిద్యకు ఈశ్వరుడైన శ్రీకృష్ణుడు, ధనుర్ధారి అయిన అర్జునుడు వుంటారో, ఆ పక్షంలో సంపద, విజయము, అధిక ఐశ్వర్యము, నిశ్చలమైన నీతి, వుంటాయని నా అభిప్రాయము.

ఓం తత్సదితి శ్రీమన్మహాభారతే శతసాహస్రికాయాం
సంహితాయాం వైయాసిక్యాం శ్రీమద్భీష్మపర్వణి
శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
మోక్షసన్న్యాసయోగోనామ అష్టాదశోఽధ్యాయః
శ్రీకృష్ణార్పణమస్తు.
శ్రీగురుచరణార విందార్పణమస్తు
ఓమ్ తత్ సత్ ।

✡ ✡ ✡